# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

GST No.37ACDFM5465G1Z1

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 214 | గురువారం 31-7-2025 | పేజీలు : 12 | వెల-3






2లో

# ఎంపిక కష్టమే!

## ప్రహసనంగా మార్గదర్శుల గుర్తింపు
## బంగారు కుటుంబాల జాబితాలోనూ లోపాలు
## జిల్లాలో 60,067 ఉన్నట్లు ప్రకటన
## తలలు పట్టుకుంటున్న అధికారులు
## దత్తత బలవంతం కాదు: కలెక్టర్

పేదరికం లేని సమాజం కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'బంగారు కుటుంబాలు– మార్గదర్శులు' పథకంపై పెద్ద ఎత్తున కసరత్తు జరుగుతోంది. అయితే ఎంపికలో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. బంగారు కుటుంబాల జాబితాలోనూ లోపాలు ఉన్నాయి. ఆర్థికంగా ఉన్నత వర్గాల వారు నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకోవాలన్నది ఈ పథకం ఉద్దేశం. కొన్నిచోట్ల ఐదు ఎకరాల వరకూ భూములు ఉన్నవారిని, ఉపాధి అవకాశాలు బాగున్న వారిని సైతం గుర్తించినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో పథకం అమలులో కాస్త గందరగోళం నెలకొంది. జిల్లావ్యాప్తంగా సర్వే ద్వారా 67,067 బంగారు కుటుంబాలను ఎంపిక చేశారు. నియోజకవర్గాల వారీగా జాబితాలను రూపొందించారు కానీ ఆ స్థాయిలో మార్గదర్శులు ముందుకు రావడం లేదు. పేద కుటుంబాల రూపంలో బంగారు కుటుంబాలు ఉన్నా.. మార్గదర్శులుగా నిలిచే ఉన్నతవర్గాల వారి నుంచి సహకారం అంతగా లేదు. ఈ విధానాన్ని అనేక మంది వ్యతిరేకిస్తున్నారు. అయితే సీఎం చంద్రబాబు స్వచ్ఛందంగా ముందుకొచ్చిన వారినే పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. మరోవైపు మార్గదర్శులుగా మారాలని ఉద్యోగులను బలవంతం పెడుతున్నారంటూ



# అపార వనరులున్నాయ్.. పెట్టుబడులతో ఏపీకి రండి

## సింగపూర్ పర్యటన చివరి రోజు దిగ్గజ సంస్థలు, బ్యాంకర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ
## రాష్ట్రంలో ప్రాంతాలవారీగా పెట్టుబడుల అవకాశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్.. 4 రోజుల్లో 26 భేటీలు
## పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశాలు

రాష్ట్రంలో అపార వనరులున్నాయని, వ్యాపార అభివృద్ధికి పెద్దఎత్తున అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని సింగపూర్‌లోని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. సింగపూర్ పర్యటనలో చివరిరోజు బుధవారం పలు దిగ్గజ సంస్థలు, పారిశ్రామికవేత్తలు, బ్యాంకర్లతో చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ప్రాంతాల వారీగా వర్తక, వాణిజ్య, పరిశ్రమల ఏర్పాటు అవకాశాలు, అందుబాటులో ఉన్న వనరుల గురించి వివరించారు. ప్రాంతాల వారీగా పారిశ్రామిక, వాణిజ్య ప్రణాళికలను సిద్ధం చేశామన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్రంలో అభివృద్ధికి అనువైన వనరుల గురించి విరించారు. కీలక కంపెనీలైన క్యాపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మండాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హెూల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో సీఎం వేర్వేరుగా ముఖాముఖి చర్చలు జరిపారు. రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు , డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజిటల్ టౌన్‌షిప్స వంటి అంశాలపై క్యాపిటాల్యాండ్ ప్రతినిధులు



2లో

# 12 బాక్సుల్లో 11 కోట్లేనా

## మరో కోటి ఎవరు కొట్టేశారు: పేర్ని నాని

# రెండు రోజుల్లో.. సుఖీభవ

2లో



- 2న రైతుల ఖాతాలకు సొమ్ములు
- అన్నదాత సుఖీభవ రూ.5 వేలు
- పీఎం కిసాన్ రూ.2 వేలు
- ఒక్కో ఖాతాలో రూ.7 వేలు జమ
- పీఎం కిసాన్ లబ్ధిదారులే ఎక్కువ
- కౌలు రైతులకు రూ.20 వేలు
- వచ్చే విడత నుంచి అమలు

అన్నదాతలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు శుభవార్త చెప్పాయి. రైతులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద సహాయం చేయనున్నాయి.గత వైసీపీ ప్రభు త్వం ఉన్నప్పుడు రైతులకు ఏడాదికి కేవలం రూ. 13,500 మాత్రమే రైతు భరోసా కింద ఇచ్చేవారు. అందులో రాష్ట్రం వాటా రూ.7500, కేంద్రం వాటా రూ.6 వేలు ఉండాది. ఎన్నికల హామీలో భాగంగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏకంగా 6,500 పెంచి మొత్తం

# ఏపీలో చిప్ డిజైన్ సెంటర్ ఏర్పాటు చేయండి..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిప్ డిజైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ (%వీఱఅఱర్వతీ వాశీనివంష్త్ర%) కోరారు. గూగుల్ క్లౌడ్ డైరెక్టర్ డ్రూ బ్రైన్స్‌తో మంత్రి లోకేష్ ఇవాళ(బుధవారం) సింగపూర్‌లో భేటీ అయ్యారు. ఈ సదర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడారు. విశాఖపట్నంలో డేటా సిటీని ఏర్పాటు చేసేందుకు గూగుల్ సంస్థ గత ఏడాది డిసెంబర్ 11వ తేదీన ఏపీ ప్రభుత్వంతో గూగుల్ ఎంఓయూ చేసుకుందని గుర్తుచేశారు. ఏపీలోని యువతను ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) వినియోగాన్ని ప్రోత్సహించడానికి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడానికి గూగుల్‌తో మరో ఎంఓయూ చేసుకుందని చెప్పుకొచ్చారు మంత్రి నారా లోకేష్.విశాఖపట్నంలో డేటా సిటీకి అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ పూర్తిచేశామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సాధ్యమైనంత త్వరగా గూగుల్ డేటా సెంటర్ పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. గూగుల్ తన సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్నందున వైజాగ్‌లోని ప్రతిపాదిత డేటా సెంటర్ క్యాంపస్‌లో చిప్ డిజైనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. గూగుల్ క్లౌడ్ ప్రపంచంలోనే అతిపెద్ద డాటా సర్వర్ వినియోగదారుల్లో ప్రధానమైందని ఉద్ఘాటించారు మంత్రి నారా లోకేష్.






2లో


- కాంగ్రెస్‌లో పదవుల పండగ
- ఒకటి రెండు రోజుల్లో నామినేటెడ్ పదవులు
- డీసీసీ అధ్యక్షుడిని మార్చే విషయంలో తర్జనభర్జన

# డీసీసీ అధ్యక్షుడెవరు?

కాంగ్రెస్‌లో పదవుల పండగకు రంగం సిద్ధమైంది. దీంతో కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవి ఎవరికి దక్కనుందనే చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. వారం రోజుల్లోగా రాష్ట్రంలోని కార్పొరేషన్లకు చైర్మన్లు, డైరెక్టర్ పోస్టుల భర్తీతోపాటు ఇతర నామినేటెడ్ పోస్టుల భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించింది. దీనికోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు పేర్ల చొప్పున పార్టీ నాయకత్వం సేకరించి వారిని ఆయా పదవుల్లో భర్తీ చేయాలని నిర్ణయించారు. వారం రోజుల్లో పార్టీ గ్రామ, మండల, జిల్లాస్థాయి కమిటీలను ప్రకటించాలని నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో జిల్లా అధ్యక్షుడెవరవుతారన్నది చర్చనీయాంశంగా మారింది.

**స్థానిక ఎన్నికల ముందా.. తర్వాతా** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డీసీసీ అధ్యక్షులను ప్రస్తుతం మార్చాలా లేక స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసిన తర్వాత మార్చాలా అన్న విషయంలో నాయకత్వం ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని తెలుస్తున్నది. ప్రస్తుతం ఉన్న డీసీసీ అధ్యక్షుల్లో పలువురు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. వారు నియోజకవర్గాల్లో ఎక్కువ పర్యటిస్తూ ఎమ్మెల్యేగా తమ విధులు నిర్వహించే క్రమంలో పార్టీ పని ముందుకు సాగడం లేదనే అభిప్రాయంతో అధ్యక్షులను మార్చాలని నిర్ణయించుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు, ఆ తర్వాత మూడేళ్లలోగానే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో

# అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం.



**పట్టణానికి చేరుతున్న భారీ అడవి సంపద.**

**అడవి సంపదతో కోట్లకు పడగెత్తుతున్న వ్యాపారులు.**

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లాలో అటవీశాఖ అధికారులు నిర్లక్ష్యంతో అడవి సంపద పట్టణానికి భారీగా చేరుకుంటుంది. అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే అడవి సంపద అంతరించిపోతుందని ప్రజలు విమర్శించుకుంటున్నారు. నంద్యాల పట్టణములో నందమూరి నగర్ రోడ్ నందు నిర్వహిస్తున్న డిపో నందు అడవి సంపద భారీగా దిగుమతి చేసుకొని విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. అడవి సంపదతో విక్రయదారులు కోట్లకు పడగెత్తుతూ అటవీ అధికారులు తనిఖీలు నిర్వహించకుండా అటవీ అధికారులకు వ్యాపారులు లక్షలు గుమ్మరిస్తున్నట్టు విమర్శలు వస్తున్నాయి. నంద్యాలకు చేరుతున్న అడవి సంపద వ్యాపారులకు అధికారకముగా తరలిస్తున్నారా ? అనధికారకముగా తరలిస్తున్నారా ? అనే విషయం ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పట్టపగులే అడవి సంపద నంద్యాలకు చేరుతుంటే అడవి సంపదపై తనిఖీ చేసే అటవీశాఖ అధికారులు ఎక్కడ ? అంటూ ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. జిల్లాలో అటవీశాఖ అధికారులకు ప్రతినెల మామూలు చేరుతుండడంతో తరలిపోతున్న అడవి సంపదపై తనిఖీలు చేయవలసిన అధికారులు నిమ్మకు నీరెక్కినట్లు వ్యవహరిస్తూ తనకేమీ పట్టనట్లు తమ కుర్చీలకే పరిమితం అయ్యారని పలువురు వాపోతున్నారు. మొన్నటికి మొన్న పల్లె వెలుగు దినపత్రికలో అంతరించిపోతున్న అడవి సంపద అని కథనము వచ్చిన అధికారులకు చీమ చిటుకు అనే విధముగా కూడా లేదని, అటవీ శాఖ అధికారులు వివరిస్తున్నారని, అధికారుల పర్యవేక్షణ లోపంతోనే అడవి సంపదను దళారులు అడవి సంపదను కొల్లగొడుతున్నారని విమర్శలు వస్తున్నాయి. అడవి



సంపదపై అధికారులు ప్రత్యేక నిఘా ఉంచామన్న మాటలు కాగితాలకే పరిమితం అవుతున్నాయని పలువురు విమర్శించుకుంటున్నారు. జిల్లా అధికారులు స్పందించి పట్టపగలే నంద్యాలకు తరలివస్తున్న అడవి సంపద సంపదపై అటవీ అధికారులు ప్రత్యేక నిఘా ఉంచే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకుంటూ, ప్రభుత్వానికి లాభం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని, తరలిపోతున్న అడవీ సంపదపై తనిఖీ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# 12 బాక్సుల్లో 11 కోట్లేనా

'12 డబ్బాల్లో రూ. 12 కోట్లు ఉండాలి కదా! రూ. 11 కోట్లే ఉన్నాయని చెబుతున్నారేంటి.? మిగిలిన కోటి ఎవరు కొట్టేశారు' అని మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని ప్రశ్నించారు. మాజీ సీఎం జగన్‌పై నిందలు వేయడానికే కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. బుధవారం తాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, హైదరాబాద్‌లో రాజ్ కసిరెడ్డి రూ. 11 కోట్లు దాచుకున్నాడని, ఇప్పుడు ఆ నగదును స్వా?ధీనం చేసుకున్నామని చెబుతున్నారన్నారు. అతడిని ఓ లిక్కర్ డాన్‌గా పత్రికల్లో రాస్తున్నారని, అలాంటి వ్యక్తి రూ. 11 కోట్లను ఇంతకాలంగా హైదరాబాద్‌లోనే ఉంచుతాడా? అంటూ ప్రశ్నించారు. ఈస్కాంపై ఎలక్షన్ వచ్చేవరకు చార్జిషీట్ వేయరని చెప్పారు. ఈ కేసులో జగన్ పేరు చెప్పాలని వాసుదేవరెడ్డిని హింసిస్తే, ఆయన హైకోర్టులో కేసు వేశాడన్నారు. దీంతో ఆయనను విడిచిపెట్టారని చెప్పారు. విజయసాయిరెడ్డి అనుకూలంగా మారడంతో ఆయన్ను వదిలేశారన్నారు. చంద్రబాబు హయాంలో లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు.

# తండ్రి చితికి తలకొరివి పెట్టిన కుమార్తె



నందికొండ గ్రామంలో బుధవారం తం డ్రి చితికి కుమార్తె తలకొరివి పెట్టిన ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెం దిన కూన సింహాచలం (65) కొన్నేళ్లుగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. ఈయ నకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుమారుడు వైకుంఠరావు కూడా ఇటీవల ఇదే వ్యాధి బారినపడ్డాడు. ఈ క్రమంలో సింహాచలం బుధవారం మృతి చెందడంతో అంత్యక్రియలు చేసే స్థితిలో కుమారుడు లేకపోవడంతో చిన్న కుమార్తె అనురాధ (పురుషోత్తపురం) తండ్రి చితికి తలకొరివి పెట్టింది.

# ఎంపిక కష్టమే!

కొన్ని శాఖల్లో ప్రచారం జరుగుతోంది. ఇది అంతిమంగా ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**కొనసాగుతున్న సర్వే..** బంగారు కుటుంబాలపై జిల్లా వ్యాప్తంగా సర్వే జరుగుతోంది. ఈ నెల 18 నుంచి ఆగస్టు 5వరకూ గ్రామసభలు నిర్వహించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. ఈ గ్రామసభలు హడావుడిగా జరుగుతున్నాయన్న విమర్శలున్నాయి. విద్యుత్, వంట గ్యాస్ కనెక్షన్, బ్యాంకు ఖాతా లేనివారు, రక్షిత నీరు అందని వారిని మాత్రమే బంగారు కుటుంబాలుగా ఎంపిక చేయాలని ప్రభుత్వం ఆదేశించింది కానీ అదరాబాదరాగా గ్రామసభలు నిర్వహిస్తున్నారు. నచ్చిన కుటుంబాలను ఎంపిక చేస్తున్నారు. చివరకు జిల్లాలో 67,067 బంగారు కుటుంబాలు ఉన్నట్టు తేల్చారు. ఇంత మొత్తంలో కుటుంబాలు ఉండడంతో భారీగా మార్గదర్శుల అవసరం పడింది.

**మార్గదర్శులు అంతంతే..** జిల్లాలో మార్గదర్శులు కేవలం 2,479 మంది మాత్రమే నమోదయ్యారు. వాస్తవానికి ఇదో స్వచ్ఛంద ప్రక్రియ. సీఎం చంద్రబాబు కూడా స్వచ్ఛందంగా మాత్రమే మార్గదర్శులను ఎంపిక చేయాలని సూచించారు. దీనిపై యంత్రాంగంలో అవగాహన పెరిగితేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. లేకుంటే ఇబ్బందికరమే. వాస్తవానికి రూ.500 నుంచి రూ.5000ల వరకూ ఇవ్వొచ్చు. పేద పిల్లలకు ఉచిత విద్య, వైద్యం అందించవచ్చు. వారి చదువులకు సాయం చేయవచ్చు. బ్యాంకు రుణాలు ఇప్పించి వారి జీవనోపాధిని మెరుగుపరచవచ్చు. చిన్నచిన్న దుకాణాలు పెట్టేలా ఆర్థిక ప్రోత్సాహం అందించవచ్చు. ఇలా ఏ విధంగానైనా మార్గదర్శులుగా నిలవొచ్చు. అయితే మార్గదర్శులు అంటే లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టాలని.. ప్రభుత్వానికి భారీ విరాళాలు అందించాలన్న అపోహ ఉంది. ప్రభుత్వం మాత్రం చిన్నమొత్తంలో సైతం సాయం చేయవచ్చని చెబుతోంది. దీనిపై అవగాహన కల్పించడంలో యంత్రాంగం విఫలమవుతోంది. ఫలితంగా మార్గదర్శులు ముందుకురాని పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా జిల్లాలో ఎమ్మెల్యేలు సైతం బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడానికి ముందుకు రాకపోవడం గమనార్హం.

**ప్రభుత్వ ఆదేశాలు పాటించాలి** ఇదో స్వచ్ఛంద కార్యక్రమం. ఎవరిపై ఒత్తిడి లేదు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోవాలి. ఏ శాఖ అధికారులు, ఉద్యోగులపైనా బలవంతం లేదు. ప్రభుత్వ ఆశయాన్ని వివరించి ఒప్పించాలే తప్ప బలవంతం పెట్టకూడదు. తక్కువ మొత్తంలో కూడా మార్గదర్శులుగా మారవచ్చునన్న విషయాన్ని చెప్పాలి.

# డీసీసీ అధ్యక్షుడెవరు?

పటిష్టమైన కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని అధిష్ఠానం భావిస్తోంది. క్షేత్రస్థాయిలో కొత్త రక్తాన్ని నింపి పలు కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లాలని అనుకుంటోంది. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపించిన దశలో వారిని మార్చాలా వద్దా అని ఆలోచిస్తున్నట్లు సమాచారం.

**జిల్లాలకు కమిటీలు** జిల్లా అధ్యక్షులను అలాగే ఉంచి జిల్లా కమిటీలను మాత్రం కొత్తగా వేస్తారని తెలిసింది. వారం రోజుల్లో ఈ కమిటీల్లో ఒక్కో నియోజకవర్గం నుంచి ఇద్దరు చొప్పున ఉపాధ్యక్షులను, ఇద్దరు ప్రధాన కార్యదర్శులను, ముగ్గురు కార్యదర్శులను, ఒక అధికార ప్రతినిధిని నియమిస్తారని సమాచారం. జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాల నుంచి ఇంతే సంఖ్యలో సభ్యులు ఆ కమిటీలో ఉంటారని తెలిసింది. ఈ పదవుల్లో నియమించేందుకు ఎవరు అర్హులో, మొదటి నుంచి పార్టీలో ఎవరు పనిచేస్తున్నారో, ఎవరు చురుకుగా వ్యవహరిస్తున్నారో పరిశీలించి పేర్లను తీసుకున్నట్లు సమాచారం. కొత్త కమిటీలను వేసి పాత అధ్యక్షులను కొనసాగించే కంటే అధ్యక్షులను నియమిస్తే ఎలా ఉంటుందనే ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది.

**రేసులో పలువురు** డీసీసీ అధ్యక్షుడిగా పలువురు రేసులో ఉన్నారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడిగా పనిచేస్తూ ప్రస్తుతం సుడా చైర్మన్‌గా ఉన్న కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, పార్లమెంట్ స్థానానికి పోటీచేసిన వెలిచాల రాజేందర్‌రావు, టీపీసీసీ కార్యదర్శి కాశిపాక రాజేశ్, ప్రస్తుత వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కిసాన్ సెల్ నాయకుడు పత్తి కృష్ణారెడ్డి, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్‌కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న డీసీసీ అధ్యక్ష పదవిని ఆశిస్తున్నవారిలో ఉన్నారు. వీరిలో వెలిచాల రాజేందర్‌రావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులు ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నది. రాజేందర్‌రావుకు డీసీసీ అధ్యక్ష పదవిని ఇప్పించి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా కొనసాగించే ఆలోచనతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆయన అభ్యర్థిత్వంపై సుముఖంగా ఉన్నట్లు తెలిసింది. వైద్యుల అంజన్‌కుమార్ కూడా మంత్రి పొన్నంనే నమ్ముకుని ఉన్నారు. అంజన్‌కుమార్‌కు ఏదైనా రాష్ట్రస్థాయి కార్పొరేషన్ డైరెక్టర్ పదవి ఇచ్చే ఆలోచనతో ఉన్నట్లు సమాచారం. పత్తి కృష్ణారెడ్డికి డీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వని పక్షంలో కిసాన్ సెల్‌లో రాష్ట్రస్థాయిలో కీలక పదవి దక్కవచ్చని తెలిసింది. కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి సుడా చైర్మన్ పదవి ఉందనే కారణంతో డీసీసీ రేసు నుంచి పక్కనపెడతారని సమాచారం. రాజేందర్‌రావు పేరు చర్చల్లో ఉన్నా పీసీసీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న కాశిపాక రాజేశ్ రాష్ట్ర, జాతీయ స్థాయిలో తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఎన్ఎస్‌యూఐ నుంచి ఎదిగి టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న తనకు అవకాశం కల్పించాలని, అందరిని సమన్వయపర్చుకుని జిల్లాలో పార్టీని ముందుకు తీసుకువెళ్తామని ఆయన చెబుతున్నట్లు సమాచారం. రాహుల్‌గాంధీ కోర్ కమిటీలో, ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ టీంలో పని చేసిన వ్యక్తిగా రాజేశ్‌కు టీపీసీసీ, ఏఐసీసీ పెద్దలతో ఉన్న పరిచయాలు కలిసి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి తాను మొదటి నుంచి పార్టీలో ఉండడమే కాకుండా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సేవలందించానని, పూర్తికాలపు అధ్యక్షుడిగా తనను నియమించాలని కోరుతున్నారు.

**మంత్రుల మద్దతు ఎవరికో..** జిల్లా విషయంలో ప్రధానంగా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ మధ్య ఆధిపత్య పోరు నడుస్తున్నది. జిల్లా రాజకీయాల్లో కీలక వ్యక్తులుగా ఉండాలంటే కరీంనగర్ జిల్లా అధ్యక్ష పదవిని, ఇతర ముఖ్య పదవులను తమ అనుచరులకు ఇప్పించుకోవాలని వారు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటి వరకు ఏ నామినేటెడ్ పోస్టు భర్తీ కాలేదు. చివరికి ఇందిరమ్మ ఇళ్ల కమిటీని కూడా నియమించలేదు. డీసీసీ అధ్యక్ష పదవికి పోటీ పడుతన్నవారిలో ఏమంత్రి ఎవరికి మద్దతు ఇస్తారో, ఎవరు పైచేయిగా నిలిచి తమ వారికి పదవి ఇప్పించుకుంటారో తేలాల్సి ఉన్నది.

**ఒకటి రెండు రోజుల్లో నామినేటెడ్ పదవులు...** ఉమ్మడి జిల్లాలో నామినేటెడ్ పదవులు ఎవరికి ఇవ్వాలి అన్న విషయంలో ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌కు ఇప్పటికే ఎమ్మెల్యేల నుంచి జాబితాలు అందాయని తెలిసింది. ఒకటి రెండు రోజుల్లో అధికారికంగా జాబితా ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఈ విషయంలో ఇప్పటికే కాంగ్రెస్ జిల్లా ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఇన్‌చార్జి వైస్ ప్రెసిడెంట్ రాజేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బల్మూరి వెంకట్, డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, రాజ్‌ఠాకూర్ తదితరులు నామినేటెడ్ పదవుల విషయంలో చర్చించి జాబితాలను మీనాక్షి నాటరాజన్‌కు అందజేసినట్లు తెలిసింది. త్వరలోనే ఆమె ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడితో కలిసి నియామకాలను ఖరారు చేస్తారని సమాచారం.

# రుతుపవన విరామం

**దక్షిణాదిలో కొనసాగనున్న వర్షాభావం**

**ఖరీఫ్ పంటలపై తీవ్ర ప్రభావం**

**పెరగనున్న ఎండ తీవ్రత: స్కైమెట్**



దేశంలో రుతుపవనాల విరామం (బ్రేక్ మాన్‌సూన్) వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. రుతుపవన ద్రోణి తూర్పుభాగం ఉత్తరాది వైపునకు మళ్లనుంది. దీంతో బిహార్, పశ్చిమబెంగాల్, అసోం, ఈశాన్య రాష్ట్రాల్లో వర్షాలు పెరగనున్నాయి. ఇంకా తమిళనాడు, కోస్తాంధ్రలో కొన్ని ప్రాంతాలు తప్ప దక్షిణాదిలో వర్షాభావం కొనసాగనుంది. ఎండ తీవ్రత పెరిగి పొడి వాతావరణం నెలకొంటుందని, ప్రధానంగా పశ్చిమ తీరంలో పూర్తిగా వర్షాలు తగ్గుముఖం పడతాయని ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ పేర్కొంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్ పరిసరాల్లో అల్పపీడనం బలహీనపడింది. రానున్న రెండు రోజుల్లో రుతుపవనద్రోణి తూర్పుభాగం ఉత్తరాది వైపునకు వెళ్లనుందని స్కైమెట్ తెలిపింది. చైనా, వియత్నాం, ఇతర తూర్పు ఆసియా దేశాలను అతలాకుతలం చేసిన వైపా తుఫాన్ అవశేషం గతవారం బంగాళాఖాతంలో ప్రవేశించి అల్పపీడనంగా మారి బలపడి వాయుగుండమై తూర్పుభారతం మీదుగా మధ్య భారతం చివరి వరకు పయనించింది. దీనివల్ల దక్షిణాదిలో వర్షాలు తగ్గి, వేసవి తరహా ఎండలు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది రుతుపవనాలు దేశంలో అన్ని ప్రాంతాలకు విస్తరించిన తర్వాత ఏర్పడిన రుతుపవనద్రోణి చాలా రోజులు మధ్యభారతం, ఇంకా పైభాగంలోనే కొనసాగింది. బంగాళాఖాతంలో అల్పపీడనాలు వచ్చినప్పుడు మాత్రం వాయవ్య బంగాళాఖాతం మీదుగా పయనించి మళ్లీ ఉత్తరాది వైపే కొనసాగింది. రుతుపవనద్రోణి తూర్పుభాగం దక్షిణం వైపు పయనిస్తేనే ఏపీ, తెలంగాణ, దక్షిణ ఒడిశా, దక్షిణ ఛత్తీస్‌గఢ్ లలో విస్తారంగా వర్షాలు కురుస్తాయి. ఈ పరిస్థితి ఈ నైరుతి సీజన్‌లో లేకపోవడంతో తెలుగు రాష్ట్రాల్లో వర్షాభావం కొనసాగుతుంది.

**వచ్చే 5 రోజులు చెదురుమదురు వర్షాలు..** ఈ ఏడాది రుతుపవనాలు విస్తరించే సమయం, తర్వాత ఈ నెల మూడో వారంలో కొద్దిరోజులు తప్ప మిగిలిన రోజుల్లో వర్షాలు లేవు. ఎక్కువ రోజులు ఎండలు కాయడంతో పంటలపై తీవ్ర ప్రభావం పడింది. రుతుపవనద్రోణి తూర్పుభాగం దక్షిణాది వైపు వచ్చిన తర్వాతే మళ్లీ వర్షాలు పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, రుతుపవన విరామం సమయంలో దక్షిణాదిలో ఎండ ప్రభావంతో వాతావరణ అనిశ్చితి నెలకొని అక్కడక్కడ వర్షాలు కురుస్తాయన్నారు. వచ్చే నాలుగైదు రోజుల్లో కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ బుధవారం తెలిపింది.

# రెండు రోజుల్లో.. సుఖీభవ

రూ.20 వేలు వేస్తోంది. రాష్ట్రం వాటా రూ.14 వేలు, కేంద్రం వాటా రూ.6 వేలు. కానీ అప్పటి మాదిరిగానే మూడు విడతలుగా సొమ్ము రైతుల బ్యాంక్ ఖాతాలకు జమకానుంది. ఏప్రిల్ నుంచి జూలై వరకూ మొదటి విడత , ఆగస్టు నుంచి నవంబరు వరకూ రెండో విడత, డిసెంబర్ నుంచి మార్చి వరకూ మూడో విడతగా విభజించారు. అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత రూ.5 వేలు, రెండో విడత రూ.5 వేలు, మూడో విడత రూ.4 వేలు జమ చేస్తుంది. పీఎం కిసాన్ పథ కం కింద ఒక్కో విడతకు రూ.2వేలు వంతున మూడు విడతల్లో ఆరువేలు సరిపెడుతుంది. ఆగస్టు 2న జిల్లాలో ఒక్కో రైతుకు రూ.7 వేల వంతున జమకానుంది.ఈ సారి ప్రభుత్వం కౌలు రైతులకు ఈ పథకాన్ని వర్తింపజేస్తుంది. ఒక్కో రైతుకు రూ.20 వేల వంతున ఇస్తుంది. ఈ విడతలో ఇంకా అర్హులైన కౌలు రైతుల లెక్కతేలక వచ్చే విడత నుంచి జమచేస్తారు..

**జిల్లాకు రూ.54 కోట్లు** ఆగస్టు 2న జిల్లా రైతాంగానికి అన్నదాత సుఖీభవ కింద సు మారు రూ.54 కోట్లు జమ కానుంది. జిల్లాలో మొత్తం 1,16, 544 మంది రైతులు ఉండగా వారిలో ఈకేవైసీ పూర్తయిన వారు 1,13,539 మంది ఉన్నారు.2,992 మందిని వివిధ కార ణాలతో రిజక్ట్ చేశారు. 13 పెండింగ్ ఉన్నాయి. ఈ రెండు రోజుల్లో వారు ఆధారాలు చూపి సరిచేసుకుంటే డబ్బులు పడ తాయి.ఆధార్ నంబర్ సరిగ్గా లేకపోవడం, బ్యాంక్ ఖాతాలు పనిచేయకపోవడం వంటి కారణాలు ఉన్నాయి.

**పీఎం కిసాన్ రూ. 24 కోట్లు** పీఎం కిసాన్ కింద జిల్లాలో ఒక లక్షా 20 వేల మంది రైతులకు రూ.2 వేల వంతున రూ.24కోట్లు జమకా నుంది. జిల్లాలో అన్నదాత సుఖీభవ కంటే పీ ఎం కిసాన్ రైతులు ఎక్కువ మంది ఉన్నారు. దీనికి కారణం 2019 ఫిబ్రవరి 1వతేదీ లోపు భూమి రికార్డుల డేటా ఆధారంగా పీఎం కిసాన్ అమలవుతోంది. అప్పటి నుంచి డేటా మారలేదు. చనిపోయిన వారుంటే తీసేస్తున్నారు. కానీ అమ్మకాలు, కొనుగోళ్లు చేసిన రైతులకు మాత్రం ఈ పథకం వర్తిస్తుంది.

**ఎవరు అనర్హులంటే..** రాజ్యాంగం ప్రకారం జరిగిన ఎన్నికల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులందరూ ఈ పథకం కింద లబ్ధి పొందడానికి అనర్హులు.ఎంపీ, ఎమ్మె ల్యే, ఎమ్మెల్సీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, జడ్పీ చైర్మన్, సర్పంచ్, వార్డు సభ్యులు కూడా అనర్హులే.కౌన్సిలర్లు, మునిసిపల్ చైర్మన్లు అన ర్హులే. ఆదాయ పన్ను చెల్లింపుదారులు,

# జగన్ నెల్లూరు పర్యటనకి పోలీసుల ఆంక్షలు



వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నెల్లూరు జిల్లాలో ఈ నెల(జులై 31 గురువారం) పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జగన్ పర్యటనపై నెల్లూరు జిల్లా పోలీసులు ఆంక్షలు విధించారు. ఈ సందర్భంగా జగన్ పర్యటనపై నెల్లూరు ఇన్‌చార్జి ఎస్పీ దామోదర్ (%జూా ఋఎశీఋతీ%) ఇవాళ(మంగళవారం జులై 29) మాట్లాడారు. జగన్ పర్యటన కోసం జన సమీకరణ చేయలేదని వైసీపీ నేతలు చెప్పారని.. హెలిప్యాడ్ వద్ద పది మందికే అనుమతి ఇచ్చామని.. జైలు వద్ద ముగ్గురికి మాత్రమే అనుమతి ఉందని స్పష్టం చేశారు. జైలు వద్ద పబ్లిక్‌కి అనుమతి లేదని.. నిబంధనలు బ్రేక్ చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు ఇన్‌చార్జి ఎస్పీ దామోదర్. జగన్ పర్యటనకు ఫుల్ సెక్యూరిటీ ఇస్తున్నామని.. రోడ్ షోలకు అనుమతి లేదని.. లా అండ్ ఆర్డర్ బ్రేక్ చేస్తే చర్యలు తప్పవని ఇన్‌చార్జి ఎస్పీ దామోదర్ వార్నింగ్ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటి వద్దకు 100 మందికి మాత్రమే అనుమతి ఉందని క్లారిటీ ఇచ్చారు. బైక్ ర్యాలీకి అనుమతి లేదని.. ఫ్లకార్డ్స్, బ్యానర్స్ ప్రదర్శిస్తే కేసులు తప్పవని.. 30 యాక్ట్ అమల్లో ఉందని హెచ్చరించారు. గతంలో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకే ఆంక్షలు విధిస్తామని తెలిపారు. లైవ్ డ్రోన్స్ ఏర్పాటు చేస్తున్నామని.. ప్రతి యాక్టివిటీ కంట్రోల్ రూమ్‌లో రికార్డు చేస్తామని వెల్లడించారు. జడ్ ప్లస్ సెక్యూరిటీ ఉంది కాబట్టి అందుకు తగ్గట్లుగానే జగన్‌కి బందోబస్త్ ఉంటుందని ఇన్‌చార్జి ఎస్పీ దామోదర్ పేర్కొన్నారు.

# కుందూ నదిని పరిశీలించిన చీఫ్ ఇంజనీర్

### పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన టీజీపీ, కేసీ అధికారులు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 30:** కర్నూలు కడప కాలువ చీఫ్ ఇంజనీర్ కబీర్ భాష కుందూ నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించారు. శ్రీశైలం ప్రాజెక్టు నుండి వచ్చే వరద నీటిని ముందున్నది దిగువ ప్రాంతాల్లో ఉన్న చెరువులు ప్రాజెక్టులను నింపుకోవాలన్న ఉద్దేశంతో కుందూ నదిని పరిశీలించారు. చీఫ్ ఇంజనీర్ కబీర్ భాషతో పాటు తెలుగు గంగ ప్రాజెక్టు ( ఎఫ్ ఏ సి )ఎస్ ఇ ప్రతాప్, తెలుగు గంగ ప్రాజెక్టు ఇంజనీర్ శివశంకర్ రెడ్డి కేసి డి ఇ డి రవికుమార్ ఏఈ మునాఫ్ తదితరులు వెలుగోడు నుండి నంద్యాల వరకు ఉన్న పొందు పరివాహక ప్రాంతాన్ని పరిశీలించారు. అంతకుముందు సంత జూటూరు పికప్ ఆనకట్ట కు చేరుకుని కుందునదికి కర్నూలు కడప కాల్వకు నీరు విడుదల అవుతున్న తీరుతెనులను పరిశీలించారు. సంత జూటూరు పికప్ ఆనకట్ట నుండి కుందూనదికి 17వేల క్యూసెక్కు ల నీటిని విడుదల చేస్తూ ఉన్నారు. ఈ సామర్థ్యాన్ని మరో మూడు వేల క్యూసెక్కుల వరకు పెంచి కుందు ద్వారా నీటిని విడుదల చేసి దిగువ ప్రాంతాల్లో ఉన్న ప్రాజెక్టులను నింపాలని అధికార యంత్రాంగం నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. అయితే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి మనకు చర్ల క్రాస్ రెగ్యులేటర్ కు 10,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం 22 రోజుల క్రితమే మొదలుపెట్టి నేడు 31 వేల క్యూసెక్కుల స్థాయికి పెంచారని రైతులు పేర్కొంటున్నారు. కానీ ఈరోజు వరకు గండికోట మైలవరం బ్రహ్మ సాగర్ రిజర్వాయర్లకు చుక్క నీరు కూడా చేరడం లేదని అంటున్నారు. రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులకు చుక్కనీరు కూడా తరలించ లేకపోయారని రైతులు పేర్కొంటున్నారు. రాయలసీమ సాగునీటి వ్యవస్థ దుస్థితికి అద్దం పడుతుందని ఇది ప్రభుత్వం వైఫల్యం కాదా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ విడుదల చేసిన నీటిలో సుమారు 18,000కి చెక్కుల కృష్ణా జలాలు నిప్పుల వాగు గాలేరు నదుల ద్వారా ముందు నదికి వదలడం వల్ల ముందు పరివాహ ప్రాంతాలలో సాగు చేసిన పంటలు మునిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లడమే కాక నంద్యాల ప్రాంతం ముంపుకు గురి అవుతుందన్న అధికారుల ప్రకటనలతో ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా పాలకులు రాయలసీమ అభివృద్ధి పట్ల నిజాయితీతో వ్యవహరించాలని రాయలసీమ రైతు సంఘం ఆశిస్తూ ఉంది.



బోరుకల్లు రిజర్వాయర్ మరమ్మతులు చేపట్టడం నిర్మాణాన్ని పూర్తి చేయడం ద్వారా గోరుకలు గండికోట మహిళ వరం రిజర్వాయర్లతో పాటు వెలుగోడు రిజర్వాయర్ నుండి మద్రాసు కాల్వ సంవత్సరం పెంచడం ద్వారా శ్రీశైలం రిజర్వాయర్ వరద రోజులలో నీటిని నింపి రాయలసీమ అభివృద్ధికి దోహదపడాలని రాయలసీమ సాగునీటి సాధన సంఘం అధ్యక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డి తో పాటు రైతాంగం విజ్ఞప్తి చేస్తూ ఉంది.

# ఎమ్మెల్యే చొరవతో షట్టర్ కు మరమ్మతులు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 30 :** అసలే షట్టర్లకు మరమ్మత్తులు లేవు. ఎత్తితే దిగవు. దిగితే ఎక్కవు. ఇది తెలుగుగంగ కాలువ వెంట ఉన్న డిస్ట్రిబ్యూటర్ల షట్టర్ల పరిస్థితి. ఇదే రీతిలో ఓ షట్టర్ మురాయించడంతో ఆ ప్రాంత రైతులు శ్రీశైలం శాసనసభ్యులు రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న గాలి చెన్నై పాలెం గ్రామానికి సమీపంలో ఉన్న తెలుగు గంగ కాలువ ఐదవ బ్లాక్ షెటర్ పూర్తిగా కిందికి పడిపోయింది. దీనివల్ల లింగాపురం గాలి చెన్నయ్యపాలెం రామాపురం రైతుల కాలువలకు నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో రైతులు ఆందోళనలో పడిపోయారు. తెలుగుదేశం పార్టీకి చెందిన స్థానిక నాయకులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని పోయారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఈ విషయంపై వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి అప్రమత్తం చేసిన మేరకు తెలుగు గంగా అధికారులు ఐదో బ్లాకు షట్టర్ రేకుకు మరమ్మతులు చేశారు. తదనంతరం వెంటనే కాల్వకు నీళ్లు వదలడం జరిగింది. ఈ విషయంపై వెంటనే స్పందించి షట్టర్ కు మరమ్మత్తులు చేయించిన ఎమ్మెల్యేకు అధికారులకు మూడు గ్రామాల రైతులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.




# ప్లాస్టిక్ కవర్లు వద్దు... గుడ్డ సంచి ముద్దు ...

### జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు .డాక్టర్ వి బ్రహ్మా రెడ్డి ..



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఒక గుడ్డ సంచి 1000 ప్లాస్టిక్ కవర్లతో సమానం..ఒక ప్లాస్టిక్ కవర్ భూమిలో కరిగిపోవడానికి చాలా సంవత్సరాలు పడుతుంది అది ప్రకృతికి చాలా వినాశనం కాబట్టి . గుడ్డ సంచి అయితే అతి తక్కువ కాలంలో భూమిలో కరిగిపోతుంది అందువల్ల సమాజ హితం కోర ప్రతి ఒక్కరు పర్యావరణ ప్రేమికులు మన అవసరాల నిమిత్తం గుడ్డ సంచిని వాడటం వల్ల ఈ భూమిని పర్యావరణాన్ని మనం రక్షించిన వాళ్ళం అవుతాం కాబట్టి ప్రతి ఒక్కరూ గుడ్డ సంచిని వాడండి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ నిర్వాహకులు మహమ్మద్ మియా . ప్రతాపరెడ్డి. శేషాద్రి రెడ్డి. బి శ్రీరాములు .రమేష్ .ధనుంజయ్. రామ లక్ష్మణ్ .తదితరులు పాల్గొన్నారు

# తుంగభద్ర దిగువ కాలువ పై ఐరన్ ఫుట్ బ్రిడ్జి నిర్మాణం

### పత్రికల్లో వచ్చిన వార్తలపై వెంటనే స్పందించి మరమ్మతులు చేయించిన జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కౌతాళం మండలం ఉరుకుంద – ఓబుళాపురం మార్గంలో ఉన్న తుంగభద్ర దిగువ కాలువపై ఉన్నటువంటి ఐరన్ ఫుట్ బ్రిడ్జి కూలిపోయిందని పత్రికల్లో వచ్చిన వార్తలపై జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా వెంటనే స్పందించి మరమ్మతులు చేయించారు. బ్రిడ్జి సరిగా లేకపోవడం వల్ల పాదచారులు నడవడానికి ఇబ్బందిగా ఉందని, మూడు రోజుల క్రితం స్కూల్ నుంచి ఇంటికి వెళ్తున్న విద్యార్థుల్లో ఒకరు బ్రిడ్జికి పడిన రంధ్రం నుంచి నీటిలో పడిపోయారనే వార్తను చూసి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయించి ఐరన్ ఫుడ్ బ్రిడ్జి అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం అధికారులు ఒక్క రోజులో బ్రిడ్జి కి ఐరన్ షీట్ వేయడంతో పాటు ఒరిగిన రెయిలింగ్ ను పునరుద్ధరించారు. ఐరన్ ఫుట్ బ్రిడ్జి కి మరమ్మతులు చేయించి అందుబాటులోకి తెచ్చినందుకు ఆ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు..



# రసాయన రహిత వ్యవసాయమే జీవనాధారం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 30:** నాణ్యమైన దిగుబడుల కొరకు రసాయనిక ఎరువులు వాడకుండా జీవన ఎరువులు వాడాలని బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ రైతులకు సూచించారు. మండల పరిధిలో ఉన్న పెద్దదేవలాపురం భోజనం గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చేపట్టారు. చిన్న సన్న కారు రైతులు సమూహాలుగా సహకార బృందాలుగా గ్రామ గ్రామాన ఏర్పడి మోనోకల్చర్ వదిలి పంటల వ్యవసాయానికి నాంది పలికితేనే రైతులు ఆర్థికంగా లబ్ది పొందుతారని ఏవో పవన్ కుమార్ అన్నారు. అన్నదాత సుఖీభవ లబ్ది కొరకు ఆధార్ బ్యాంకు ఖాతాను అనుసంధానం చేసుకోవాలని పినాక్టివ్ ఉన్న అకౌంట్లను వెంటనే 100 రూపాయల బ్యాంకు ఖాతాలో చెల్లించి ఆక్టివ్ చేయించుకోవాలని ఏవో తెలిపారు. మండలంలో 102 ఖాతాలు ఇనాక్టీవ్ లో ఉన్నాయని అలాగే 40 మంది రైతులు బ్యాంకు ఖాతాలకు ఆధార్ లింకు కాలేదని వారి జాబితాను ఐదు సేవా కేంద్రాల్లో ప్రదర్శన చేశామని వెంటనే వారు సరి చేసుకోవాలని ఏవో రైతులను కోరారు. పశువైద్యాధికారి అనూష మాట్లాడుతూ రైతులు బ్లాంకెట్ సర్వేలో పాల్గొని రైతులకు పశు వర్ధక శాఖ ద్వారా ఎలాంటి పథకాలు కావాలో సర్వేలో తెలపాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది రామకృష్ణ,అప్సర్, గ్రామ సర్పంచ్ పెద్దన్న తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు




# ఆగస్టు 2 వ తేదీన అన్నదాత సుఖీభవ పియం కిసాన్ నిధులు జమ






### జిల్లాలో అర్హులైన రైతులందరికీ చేసేందుకు నిధులు జమ చేసేలా చర్యలు చేపట్టాలి

### పెండింగ్ లో ఉన్న ఈ-కెవైసి రేపు సాయంత్రం లోపు పూర్తి చేయాలి

### ఈ-కెవైసి, ఎన్సిపిఐ మ్యాపింగ్ కాని రైతులు ఈ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆగస్టు 2 వ తేదీన అన్నదాత సుఖీభవ-పియం కిసాన్ నిధులు జమ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, జిల్లాలో అర్హులైన రైతులందరికీ నిధులు జమ చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. బుధవారం ఉదయం అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ పథకం నిధులు జమ చేసే అంశం పై వ్యవసాయ శాఖ అధికారులతో, తహసీల్దార్ లతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా మొత్తం మీద 2 లక్షల 75 వేల 749 మంది రైతులకు గాను 2 వేల 107 మంది రైతులకు ఈ-కెవైసి పెండింగ్ ఉందని, వీరికి వెంటనే ఈ-కెవైసి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.... కౌతాళం 258, హాలహర్వి 195, చిప్పగిరి 182, పత్తికొండ 180, ఆలూరు 172 పెండింగ్ లో ఉన్నాయని, ఎందుకు పెండింగ్ ఉందని కలెక్టర్ సంబంధిత వ్యవసాయ అధికారులను ఆరా తీశారు... వ్యవసాయ అధికారులు స్పందిస్తూ అందులో కొంత మంది ఇతర నగరాల్లో, పట్టణాల్లో ఉన్నారని, కొంత మంది మరణించిన వారు ఉన్నారని వివరించారు.. గైడ్లెన్స్ ప్రకారం చర్యలు తీసుకుని పెండింగ్ లేకుండా చూడాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు... ఎన్పిసిఐ మ్యాపింగ్ కాని రైతులు 8 వేల 755 మంది ఉన్నారని, ఇందులో ఆదోని, దేవనకొండ, కృష్ణగిరి, కౌతాళం మండలాల్లో ఎన్పిసిఐ మ్యాప్ కానివి చాలా ఎక్కువ సంఖ్యలో పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే మ్యాపింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లు ఈ అంశం పై ప్రత్యేక దృష్టి సారించి వీటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..ఎన్పీసీఐ మ్యాపింగ్ కాని రైతుల అకౌంట్లను ఆధార్ మ్యాపింగ్ చేసే విధంగా బ్యాంకు అధికారులకు తగిన సూచనలు ఇవ్వాలని కలెక్టర్ లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు.

**రైతులకు విజ్ఞప్తి**

ఈ కేవైసీ, ఎన్పిసిఐ మ్యాపింగ్ కాని రైతులు రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించి ఈ-కెవైసి, మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలని చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు.. మీ సేవా కేంద్రాలు లేదా సెక్రటేరియట్లకు వెళ్లి ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు.. అలాగే ఎన్పీసీఐ మ్యాపింగ్ కాని వారు బ్యాంకుకు వెళ్లి వాళ్ళ అకౌంట్ తో ఆధార్ మ్యాపింగ్ చేయించుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు. టెలికాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఎల్డీఎం రామచంద్ర రావు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# నూతన అన్నా క్యాంటీన్ భూమి పూజ చేసిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కల్లూరు అర్బన్ 19వ వార్డు పరిధిలోని నంద్యాల చెక్ పోస్ట్ సర్కిల్ నందు నూతన అన్నా క్యాంటీన్ నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేదల కడుపు నింపాలనే ఆలోచనతో టీడీపీ ప్రభుత్వం ఈ అన్న క్యాంటీన్లకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. పాణ్యం ప్రజలందరూ అన్న క్యాంటీను అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ నియోజకవర్గం పరిశీలకులు ఆదెన్న,కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్,నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కే పార్వతమ్మ,వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి,మహిళా నాయకురాలు శైలజ యాదవ్, రాములమ్మ,సంబంధిత వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,అర్బన్ వార్డ్ ల ముఖ్య నాయకులు మరియు వార్డ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అన్న క్యాంటీన్లలో ఆహార పదార్థాలు శుభ్రంగా, వేడిగా, రుచిగా ఉండాలి





## పాత బస్ స్టాండ్ లో ఉన్న అన్న క్యాంటీన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో అన్న క్యాంటీన్లలో ఆహార పదార్థాలు శుభ్రంగా, వేడిగా, రుచిగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్న క్యాంటీన్ సిబ్బందిని ఆదేశించారు.. బుధవారం స్థానిక పాత బస్ స్టాండ్ లో ఉన్న అన్న క్యాంటీన్‌ను నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి కలెక్టర్, ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అన్న క్యాంటీన్ లో భోజనం చేస్తున్న వారితో మాట్లాడారు..ప్రతి రోజు భోజనం ఇక్కడే చేస్తారా?? భోజనం ఏ విధంగా ఉంది?? అని ఆరా తీశారు.. వారు స్పందిస్తూ ప్రతి రోజు ఇక్కడే భోజనం చేస్తామని, భోజనం నాణ్యతగా, రుచిగా ఉంటుందని కలెక్టర్ కి తెలిపారు.. అన్న క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి సమయంలో ఎంతమంది భోజనం చేస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు..అన్న క్యాంటీన్ లో మంచి భోజనం అందించడం తో పాటు శుభ్రత పాటించాలని, సకాలంలో భోజనం అందించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు..బయట కింద కూర్చొని భోజనం చేస్తున్న వారి కొరకు టేబుల్ లను ఏర్పాటు చేయించాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా అన్న క్యాంటీన్ పరిసరాలలో పూలు అమ్ముకునే వారితో కూడా మాట్లాడారు.. పూలు ఎక్కడి నుంచి తీసుకొచ్చి అమ్ముతారు?? ప్రతిరోజు అన్న క్యాంటీన్లో భోజనం చేస్తారా?? భోజనం రుచి ఏ విధంగా ఉంది ?? ఏమైనా పెన్షన్ వస్తుందా ?? అని కలెక్టర్ వారిని ఆరా తీశారు.. వారు స్పందిస్తూ పూలు బెంగళూరు నుండి తీసుకొచ్చి అమ్ముతామని, ప్రతిరోజు అన్న క్యాంటీన్లో భోజనం చేస్తామని, భోజనం చాలా రుచిగా ఉంటుందని కలెక్టర్ కి తెలిపారు.. అర్హత ఉండి పెన్షన్ ఎవరికైనా రాకపోతే వెంటనే దరఖాస్తు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. కలెక్టర్ పూల మార్కెట్ ను పరిశీలిస్తూ ఇక్కడ మొత్తం ఎన్ని షాప్ లు ఉన్నాయి?? మున్సిపాలిటీ వారు పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలు ఏ విధంగా చేస్తున్నారు?? అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

# క్రిష్ణాపురం గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో కొడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



కోడుమూరు పల్లె వెలుగు జూలై 30 ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు కరపత్రాలు అందజేసి, వివరించడం జరిగింది.అనంతరం ప్రభుత్వం అమలు సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని ప్రజల నుంచి సమస్యలను స్వీకరించడం జరిగింది.సూపర్ సిక్స్ పథకాలతో సహా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి, రాష్ట్రాన్ని మళ్లీ సంక్షేమ,అభివృద్ధిపథంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ గ్రామంలో తల్లికి వందనం ద్వారా 645x13,000=8,385,000. రావడం మరియు ఎస్సీ వాళ్ళు అందరూ 200 యూనిట్స్ ఉచిత కరెంటు ఈ గ్రామంలో అందరూ పొందడం వల్ల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి మంత్రివర్యులు నారాలోకేష్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సూపర్ -6 పథకాలు అన్ని అమలు చేస్తామని అభివృద్ధి నీ సంక్షేమాన్ని అమలుచేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్,టీడీపీ నాయకులు, కూటమి నాయకులు మరియు గ్రామ ప్రజలు ,బూత్ ఇన్చార్జి లు ,యూనిట్ ఇన్చార్జి లు ,సచివాలయం సిబ్బంది మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహిళల రక్షణకు పార్లమెంట్ కఠిన చట్టం చేయాలి.

## మహిళలను అవమానించిన, అసభ్య, అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి .




పల్లె వెలుగు నంద్యాల. మహిళలను అవమానించిన, అసభ్య, అనుచిత వ్యాఖ్యలు చేసిన, దౌర్జన్యం చేసిన మహిళలకు రక్షణ కల్పించేందుకు పార్లమెంట్ ప్రత్యేకమైన, కఠిన చట్టం తీసుకువచ్చి శిక్షించాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో కోరారు. టిడిపి శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై వైసీపీ మాజీ ఎమ్మెల్యే చేసిన దుర్భాషల వ్యాఖ్యల గురించి, ఆంధ్రప్రదేశ్ లో అధికారపార్టీ మహిళా ప్రజా ప్రతినిధులపై వై ఎస్ ఆర్ సి పి నాయకులు చేస్తున్న అసభ్య, అనుచిత పదజాలం పై బుధవారం లోక్ సభ జీరో అవర్లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడారు. స్త్రీలపై దౌర్జన్యం ఇక సహించేది లేదని, న్యాయం తక్షణమే జరగాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లారు. లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు మహిళలను గౌరవిస్తూ అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కల్పించి ప్రోత్సహిస్తున్నారని, 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ చట్ట సభల్లో మహిళలను భాగస్వామ్యం చేస్తున్నారని, అయితే మహిళలకు రక్షణగా పార్లమెంట్ ద్వారా కఠిన చట్టం తెచ్చి మహిళలను కించపరిచినా, దౌర్జన్యం చేసినా, అసభ్య, అనుచిత వ్యాఖ్యలు చేసిన వారికి వెంటనే కఠిన శిక్ష పడేలా చూడాలని ఆమె కోరారు. మొదటగా జన్మనిచ్చింది కూడా మహిళా అని మరువరాదాని పురుషులను కోరారు. ఏ రంగంలో మహిళలు తక్కువ కాదని, మానసికంగా మహిళలు బలవంతులని, దేశ ప్రగతిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదన్నారు. న్యాయస్థానాల్లో, కార్యనిర్వాహక వర్గంలో, రాజ్యాంగ నిర్మాణంలో, అన్ని చట్ట సభల్లో, దేశ ప్రగతిలో మహిళలు తమ ప్రతిభను, శక్తి సామర్థ్యాలను చూపిస్తున్నారని, ప్రజాస్వామ్యం శక్తి వంతం చేయడంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పార్లమెంట్ దృష్టికి తీసుకొచ్చారు. పురుషుల కంటే అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని అనేక సందర్భాల్లో నిరూపణ అయిందన్నారు. ఒక మహిళా ప్రజా ప్రతినిధిగా, ఒక భార్యగా, ఒక తల్లిగా మహిళలపై జరుగుతున్న భౌతికంగా, మానసిక దాడులను, అనుచిత, అసభ్య వ్యాఖ్యలను నిశ్శబ్దంగా భరించకూడదని, ప్రత్యేకించి ప్రజా జీవితంలో ఉన్న మహిళలపై అసభ్య పదజాలం వాడకుండా కట్టడి చేయాలని తాను పార్లమెంట్ దృష్టికి అనుమతితో తీసుకొని వచ్చానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

# ఆగస్టు 2న నగరపాలక సర్వసభ్య సమావేశం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఆగస్టు 2న నగరపాలక సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎస్పీజి ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందని, మేయర్ బి.వై. రామయ్య, మంత్రి టీజీ భరత్, ఎంపీలు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గౌరు చరితరెడ్డి, బొగ్గుల దస్తగిరి, డిప్యూటీ మేయర్లు, స్టాండింగ్ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. సమావేశంలో 19 అంశాల అజెండాపై చర్చించి నిర్ణయం తీసుకుంటారని కమిషనర్ వెల్లడించారు.




# నంద్యాల జిల్లాలో రైల్వే సమస్యలు పరిష్కరించండి.

## కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లాలో రైల్వే సమస్యలు పరిష్కరించాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. బుధవారం ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి మంత్రి అశ్వనీ వైష్ణవ్ ను ఆయన కార్యాలయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కలిసి నంద్యాల జిల్లా రైల్వే సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న రైల్వే సంబంధిత ప్రధాన సమస్యలు కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లానని, రైల్వే ప్రయాణికుల సౌకర్యం, మెరుగైన కనెక్టివిటీ, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలు రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్ళానని, కేంద్ర రైల్వే శాఖ మంత్రి మా అభ్యర్థనలను పరిగణించి, తగిన పరిష్కారాలను త్వరితగతిన తీసుకుంటామని హామీ ఇచ్చారని, రైల్వే మౌలిక వసతుల అభివృద్ధికి అందిస్తున్న మద్దతుకు రైల్వే శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

# కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో పూర్తిగా విఫలం



## ప్రజల భవిష్యత్తుతో ఆడుకున్న చంద్రబాబు పాలనను ఎండగట్టాలి

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 30 వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీ కామర్తి నాగేశప్ప, 24వ వార్డు కౌన్సిలర్ రామాంజినమ్మ,ఇంచార్జ్ రుద్రాక్షల బజారి,25వ వార్డు ఇంచార్జ్ శ్రీ జి. శ్రీనివాస్ రెడ్డి. ఎమ్మిగనూరులో "బాబు ష్యూరిటీ %-% మోసం గ్యారెంటీ" ప్రచారానికి ప్రజా విశేష స్పందన. ఎమ్మిగనూరు, జూలై 30: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక ఆదేశాల మేరకు పట్టణ పార్టీ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప అధ్యక్షతన , 24వ వార్డు కౌన్సిలర్ రామాంజినమ్మ, ఇంచార్జ్ రుద్రాక్షల బజారి, 25వ వార్డు ఇంచార్జ్ శ్రీ జి. శ్రీనివాస్ రెడ్డి గార్ల నేతృత్వంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బుధవారం 24వ, 25వ వార్డుల్లో ఈ ప్రచార కార్యక్రమం జరగడం ద్వారా ప్రజల్లో ఉన్న అసంతృప్తిని ప్రత్యక్షంగా చూడగలిగాం. తెలుగు దేశం పార్టీ నేత చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కదాన్ని కూడా అమలు చేయకుండా ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని విమర్శించారు. ఎన్నికల హామీల తీరును ఎండగట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న "బాబు ష్యూరిటీ %-% మోసం గ్యారెంటీ" ప్రచారం కింద ఎమ్మిగనూరులో నిర్వహించిన కార్యక్రమానికి ప్రజలు విపరీతంగా స్పందించారు. చంద్రబాబు చేసిన హామీలన్నీ కేవలం ఓట్లు పొందేందుకే అన్నారు, అమలు చేయాలనే యత్నం కూడా చేయలేదని తెలిపారు. ఇంటికో ఉద్యోగం, 50 ఏళ్లకే పింఛన్, నిరుద్యోగ భృతి, ఆడబిడ్డలకు ఆర్థిక సాయం, ఉచిత బస్సు పాస్, అన్నదాత సుఖీభవ, జూనియర్ న్యాయవాదులకు స్టైపెండ్ వంటి హామీలు అన్నీ గాలిలో కలిసిపోయాయని, ప్రజలను మోసం చేసిన వ్యక్తిగా చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారని వ్యాఖ్యానించారు. ప్రజల నమ్మకాన్ని డబ్బుతో కొనాలని ప్రయత్నించిన చంద్రబాబు, నిన్నటి హామీలను మర్చిపోయి నేడు మళ్లీ ఆర్థిక ప్రయోజనాల మాటలు చెబుతుండడం ప్రజలను మోసం చేయడమేనని నాయకులు ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు చేసిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు కొత్త హామీలు చెప్పడమేనా బాధ్యతాయుతమైన పాలన అని నిలదీశారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నాడు-నేడు, అమ్మఒడి, రైతు భరోసా, వసతి దీవెన, జగనన్న విదేశీ విద్యా సహాయం, ఆరోగ్యశ్రీ వంటి అనేక సంక్షేమ పథకాలు పటిష్ఠంగా అమలయ్యాయని గుర్తుచేశారు. ఒక్కో హామీని ప్రజల మనోభావాలను నమ్ముకుని, నిబద్ధతతో అమలు చేయడంలో జగన్ రాజీ పడలేదని తెలిపారు. ఎలాంటి మాయ మాటలు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేయడం ద్వారా పాలనలో పారదర్శకత నెలకొల్పారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అమ్మఒడి పథకం నుండి లక్షలాది తల్లులను తొలగించడం దుర్మార్గమైన చర్య అని నాయకులు విమర్శించారు. విద్యను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వ విధానం కష్టపడే తల్లులపై గిలెటిన్ తూట్లుగా మారిందని పేర్కొన్నారు. "ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ వర్తింపజేస్తామన్నారు, కానీ అధికారంలోకి రాగానే కోతలు విధించడం ఏ నైతికతకు తీరుతుంది?" అంటూ ప్రశ్నించారు. రైతులకు ఏడాదికి రూ.20 వేలు అందిస్తామని చెప్పిన చంద్రబాబు గారు ఇప్పటి వరకు పైసా కూడా ఇవ్వకపోవడం దారుణమని, రైతన్నలను గౌరవించే మన సంస్కృతి మీద తూట్లు పేల్చిన చరిత్ర చంద్రబాబుదేనని అన్నారు. ఇదే విధంగా, నిరుద్యోగులకు హామీ ఇచ్చిన భృతి, ఉచిత బస్సుపాస్, జూనియర్ లాయర్లకు మాసపు స్టైపెండ్, వృద్ధులకు 50 ఏళ్లకే పింఛన్ వంటి ప్రతి హామీ శూన్యంగా మిగిలిందని వారు ధ్వజమెత్తారు. ఈ మోసపు పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తదే అని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి, ప్రతి కుటుంబానికీ ఈ మోసపు మాటల వెనక దాగిన కుట్రను తెలియజేయాలని పిలుపునిచ్చారు. "ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసిన చంద్రబాబు కి మళ్లీ అవకాశం కల్పించకూడదు. ప్రజలు మరోసారి మోసపోవద్దు" అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ %c% నియోజకవర్గ యువజన అధ్యక్షుడు డి. నజీర్ అహమ్మద్,జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె.శివ, పట్టణ ఉపాధ్యక్షులు బి. బజారి రెడ్డి, ప్రతి పట్టణ ప్రధాన కార్యదర్శి గద్దం అంజి, పట్టణ కార్యదర్శులు అల్తాఫ్,మద్దిలేటి, గుర్వ మాభాషా, జెరుబండి రఘువీర, చాకలి నరేష్, పట్టణ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కపట్రాల సలీమ్, కార్యవర్గ సభ్యులు మంజునాథ్, 2వ వార్డు ఇంచార్జ్ గడిగె చంద్ర,15వ వార్డు ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్,18వ వార్డు ఇంచార్జ్ బోయ సోమేశ్,జాతీయ కుర్ని యువసేన జిల్లా అధ్యక్షులు మాచాని రఘు,24,25వ వార్డుల నాయకులు రవిచంద్ర, నారాయణ స్వామి, బొబ్బిలి నాగరాజు, రామచంద్ర రెడ్డి, గురు ప్రసాద్, రమేష్, ఖాజా, వెంకటేష్, చాంద్ భాష, టీ. వేణు, చంద్ర మోహన్ రెడ్డి, ఓబులేశు, నాగరాజు కె. మోహన్, షరీఫ్, రవి కుమార్, గౌస్, సోషల్ మీడియా సభ్యులు కదిరికోట రాజు, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.





# అన్న క్యాంటీన్లలో ఆహార పదార్థాలు శుభ్రంగా, వేడిగా, రుచిగా ఉండాలి





## పాత బస్ స్టాండ్ లో ఉన్న అన్న క్యాంటీన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** అన్న క్యాంటీన్లలో ఆహార పదార్థాలు శుభ్రంగా, వేడిగా, రుచిగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్న క్యాంటీన్ సిబ్బందిని ఆదేశించారు.. బుధవారం స్థానిక పాత బస్ స్టాండ్ లో ఉన్న అన్న క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా కలెక్టర్ అన్న క్యాంటీన్ లో భోజనం చేస్తున్న వారితో మాట్లాడారు..ప్రతి రోజు భోజనం ఇక్కడే చేస్తారా?? భోజనం ఏ విధంగా ఉంది?? అని ఆరా తీశారు.. వారు స్పందిస్తూ ప్రతి రోజు ఇక్కడే భోజనం చేస్తామని, భోజనం నాణ్యతగా, రుచిగా ఉంటుందని కలెక్టర్ కి తెలిపారు.. అన్న క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి సమయంలో ఎంతమంది భోజనం చేస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు..అన్న క్యాంటీన్ లో మంచి భోజనం అందించడం తో పాటు శుభ్రత పాటించాలని, సకాలంలో భోజనం అందించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు..బయట కింద కూర్చొని భోజనం చేస్తున్న వారి కొరకు టేబుల్ లను ఏర్పాటు చేయించాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా అన్న క్యాంటీన్ పరిసరాలలో పూలు అమ్ముకునే వారితో కూడా మాట్లాడారు.. పూలు ఎక్కడి నుంచి తీసుకొచ్చి అమ్ముతారు?? ప్రతిరోజు అన్న క్యాంటీన్లో భోజనం చేస్తారా?? భోజనం రుచి ఏ విధంగా ఉంది ?? ఏమైనా పెన్షన్ వస్తుందా ?? అని కలెక్టర్ వారిని ఆరా తీశారు.. వారు స్పందిస్తూ పూలు బెంగళూరు నుండి తీసుకొచ్చి అమ్ముతామని, ప్రతిరోజు అన్న క్యాంటీన్లో భోజనం చేస్తామని, భోజనం చాలా రుచిగా ఉంటుందని కలెక్టర్ కి తెలిపారు.. అర్హత ఉండి పెన్షన్ ఎవరికైనా రాకపోతే వెంటనే దరఖాస్తు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. కలెక్టర్ పూల మార్కెట్ ను పరిశీలిస్తూ ఇక్కడ మొత్తం ఎన్ని షాప్ లు ఉన్నాయి?? మున్సిపాలిటీ వారు పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలు ఏ విధంగా చేస్తున్నారు?? అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.. జిల్లా కలెక్టర్ వెంట కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# ప్రభుత్వ పథకాల పేరిట సైబర్ నేరగాళ్ల మోసాలు

## సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి. పథకాల పేరుతో వచ్చే తెలియని లింకులను క్లిక్ చేయవద్దు. బ్యాంకు ఖాతాల ఓటిపిలు చెబితే మోసపోతారు... జాగ్రత్త! జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రభుత్వ పథకాలైన పీఎం కిసాన్, ముద్ర లోన్స్, సూర్యఘర్, అమ్మవడి వంటి పథకాల పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని , ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ బుధవారం తెలిపారు.

'ఇది ప్రభుత్వం ప్రారంభించిన కొత్త పథకం. ఇప్పుడే దరఖాస్తు చేసుకోండి. మీకు రూ.50 వేల రాయితీ' అంటూ ఆకర్షించి ఖాతాలను కొల్లగొడుతున్నారు.ఆయా పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారిని ఎంచుకొని మోసాలకు పాల్పడుతున్నారని, ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆయా పథకాల పేరుతో మొబైల్ కు వచ్చే తెలియని లింకులను క్లిక్ చేయవద్దన్నారు. ఓటీపీలు చెబితే మోసపోయే అవకాశం ఉందని హెచ్చరించారు.

**జిల్లా ఎస్పీ సూచనలు...** – అపరిచిత లింకులను – నమ్మవద్దు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన దరఖాస్తుల కోసం అధికారిక వెబ్‌సైట్‌లను మాత్రమే ఉపయోగించాలి. – వ్యక్తిగత సమాచారం షేర్ చేయవద్దు. బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ, పాస్‌వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోవద్దు. – అపరిచిత కాల్స్ వస్తే 1930 నంబరుకు కాల్ చేయాలి. అదేవిధంగా ఫిర్యాదు చేయాలి. – ఇలాంటి మోసాల గురించి కుటుంబసభ్యులు, స్నేహితులకు తెలియజేసి సైబర్ మోసాల బారిన పడకుండా అవగాహన పెంచాలి. – ప్రభుత్వ పథకాల సమాచారం కోసం %ఒఒఒ.న్రశీజ.ఱఅ, లాంటి అధికారిక డొమైన్‌లను మాత్రమే ఉపయోగించాలి.



## వినూత్న అగ్రిటెక్ వారి న్యూట్రిషన్ వాడండి రైతులు అధిక దిగుబడి పొందండి




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జులై 30** పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, యెమ్మిగనూరు మండలంలోని సిరాలదొడ్డి,కడిమెట్ల,గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీూ%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%గ33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీూ%–22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన జిఎం శశిధర్ జిఎం శ్రీనివాస రెడ్డి,మరియు %ూూవీ% లింగన్న, %ూూ% సోమన్న %ఖ% కిరణ్ కుమార్ గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గంగుల

**సిరివెళ్ల పల్లె వెలుగు** సిరివెళ్ల మండల పరిధిలోని నల్లమల్ల అడవిలో గల సర్వ నరసింహ స్వామి ఆలయ పరిసరాలలో బుధవారం జరిగిన వివాహానికి మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర రెడ్డి,మహదేవపురం గ్రామపంచాయతీ సర్పంచ్ పెద్ది రమణయ్య ,ఎంపిటిసి నరహరి, ఇతర ప్రముఖులు వైసిపి నేతలు హాజరయ్యారు. మహదేవపురం గ్రామానికి చెందిన పుట్టే బాలుడు గారి కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజీ ఎమ్మెల్యే గంగుల వెంట మాజీ ఆలయ చైర్మన్ కొట్టే జయలక్ష్మి, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నూతన జంటను ఆశీర్వదించారు. వివాహానికి హాజరైన గంగుల బిజేంద్ర రెడ్డి గారికి పలువురు వైసీపీ నేతలు గ్రామస్తులు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు.

## పొగ తాగడానికి ప్రత్యేకంగా ప్రదేశం ఏర్పాటు చేయాలి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు నూర్ అహ్మద్.



**ఆదోని పల్లె వెలుగు జూలై 30** ఆదోనిలో బహిరంగంగా పొగ త్రాగడాన్ని అరికడుతున్న ప్రభుత్వ అధికారులకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు. ఇలా అరికట్టడం వల్ల పొగ త్రాగని వారికి కలిగే ఇబ్బందులు తప్పుతున్నాయి. ఇది హర్షించదగ్గ విషయం. కానీ పొగత్రాగడమనేది ఒక్కసారిగా మానడం కష్టం. కాబట్టి ప్రభుత్వము పొగ త్రాగడానికి కొన్ని ప్రత్యేక ప్రదేశాలు ఆదోనిలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఎందుకంటే బయట పొగ త్రాగని వారు ఇంట్లోనే పొగ తాగవలసి వస్తుంది .దానివల్ల ఇంట్లో ఉండే మహిళలు, పిల్లలకు రకరకాల రోగాలు వచ్చేటువంటి అవకాశం ఉంది. కాబట్టి ఖచ్చితంగా ఆదోనిలో అదేవిధంగా వీలైతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వము ఒకవేళ నా విజ్ఞప్తిని మన్నించినట్లయితే ఖచ్చితంగా స్మోకింగ్ జోన్లను ఏర్పాటు చేయాలని అక్కడ మాత్రమే పొగ త్రాగే అవకాశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి కేసు నమోదు



**దొర్నిపాడు జూలై 30 పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడుమండలంలోని భాగ్యనగర్ గ్రామానికి చెందిన ఓరుగంటి రామాంజనేయులు అలియాస్ గణేష్ వయస్సు 40సంవత్సరాలు అనే వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందినట్లు రామాంజనేయులు తమ్ముడు నాగ ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఏ,,స్,ఐ రంగయ్య తెలిపారు ఆర్లగడ్డ సీఐ మురళీధర్ రెడ్డి సంఘటనా స్థలానికిచేరుకొని విచారం చేపట్టినట్లు ఏ,ఎస్,ఐ,తెలిపారు ,వివరాల్లోకి వెళ్తే ఓరుగంటి రామాంజనేయులు కుప్రభావతితో 16 సంవత్సరాల క్రితం వివాహమైంది వీరికి ఇద్దరు కుమారులు భార్య ప్రభావతితో తరచూ గొడవపడేవాడని అందులో భాగంగా మంగళవారం రాత్రి భార్యాభర్తలు గొడవపడి భార్య ప్రభావతి తన ఇద్దరు కొడుకుల నువెంటబెట్టుకొని రాత్రి వేరే వారి ఇంటిలో పనుకొని ఉండగా రామాంజనేయులు ఇంటి వద్దనే పడుకుని ఉదయం తమ్ముడు నాగ ఆంజనేయులు వచ్చి చూసేసరికి ఒంటిపై గాయాలతో మృతి చెందినట్లు తమ్ముని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి నట్లు ఆయన తెలిపారు



## సబ్ కలెక్టర్ మౌర్య మౌర్యభ ద్వారాజ్ నీ కలిసిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు



**నందవరం పల్లె వెలుగు జూలై 30** నందవరానికి వచ్చిన సబ్ కలెక్టర్ కి స్వాగతం పలికిన నందవరం టిడిపి నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు ముగితి ఈరన్న గౌడు రైస్ మిల్ నారాయణరెడ్డి ఎమ్మార్వో కె శ్రీనివాసులు ఆర్ ఐ రవీందర్ రెడ్డి డిప్యూటీ తాసిల్దార్ డీటీ మహేష్ వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు

## పౌర సరఫరాల గోదాం పాయింట్ ను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**ఆదోని పల్లె వెలుగు జూలై 30** ఎమ్మిగనూరు పట్టణంలోని పౌర సరఫరాల గోదామును బుధవారం ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా గోదాములో ఉన్న రేషన్ నిల్వలు, పంపిణీ విధానం, భద్రతా ఏర్పాట్లు, లెక్కలు మరియు రికార్డుల నిర్వహణపై సబ్ కలెక్టర్ సవివరంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద అర్హులైన కుటుంబాలకు పంపిణీ చేయబడుతున్న రేషన్ మరియు ఇతర అవసర వస్తువులు లబ్ధిదారులకు సమయానికి, ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేరేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. రేషన్ పంపిణీ ప్రక్రియలో ఏ విధమైన అవకతవకలు చోటు చేసుకోకూడదని, నిల్వల లెక్కలు సరైన విధంగా నిర్వహించడంతో పాటు పౌర సరఫరాల విభాగం అధికారుల నుండి క్రమం తప్పకుండా పర్యవేక్షణ జరగాలని సూచించారు. అనంతరం బియ్యం, జొన్న బస్తాల యెక్క బరువును తనిఖీ చేసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేష ఫణి, ఉప తహశీల్దారు వీరేంద్ర గౌడ్ పౌరసరఫరాల ఉప తాసిల్దార్ చంద్ర కళ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో నగరపాలక మరో పెట్రోల్ పంప్ ప్రారంభం




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** 19వ వార్డు జొహరపురం రోడ్డున నగరపాలక సంస్థ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంక్ పనులు దాదాపు పూర్తి అయ్యాయని, వచ్చే వారంలో పంప్‌ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. బుధవారం ఆయన పెట్రోల్ పంప్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే బుధవారపేటలో వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. బుధవారపేట శ్రీ దామోదరం సంజీవయ్య పార్కులో సౌకర్యాలపై స్థానికులను ఆరా తీశారు. నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, డిఈఈ నరేష్, ఏఈ జనార్ధన్, పారిశుద్ధ్య తనిఖీదారులు రమేష్, హుస్సేన్, మునిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఇస్కాన్ టెంపుల్ నిర్మాణానికి అంకురార్పణ 58 సెంట్లు స్థలాన్ని విరాళంగా ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి.





**ఆదోని పల్లె వెలుగు జూలై 30** ఆదోని పట్టణంలో ఇస్కాన్ టెంపుల్ నిర్మాణానికి అంకురార్పణ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఆదోని నియోజకవర్గం లో కపటి గ్రామం నందు మోహన్ రెడ్డి ట్రేడర్స్ ఫామ్ హౌస్ ఎదురుగా ఇస్కాన్ టెంపుల్ నిర్మించడానికి మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి 58 సెంట్లు స్థలాన్ని విరాళంగా ఇవ్వడం జరిగింది. అలాగే మోహన్ రెడ్డి ఇతరులు స్థల దాతలు కలిసి 120 సెంట్లు ఇవ్వగా మొత్తం 1.78 సెంట్లలో దేవాలయాన్ని నిర్మించుటకు ఇస్కాన్ దేవాలయం పెద్దలకి ఈ స్థలాన్ని అప్పగించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే కోరగా దేవాలయాన్ని త్వరగా పూర్తి చేయాలని కోరడమైనది. దేవాలయ నిర్మాణంలో పట్టణంలోని ప్రముఖులు వ్యాపారవేత్తలు అందరూ భాగ్యస్యములై నిర్మించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మధుసూదన్, ఇస్కాన్ కిరణ్, చంద్రశేఖర్, సురేష్, విశ్వహిందూ పరిషత్ నాయకులు బసవన్న గౌడ్, ప్రతాప్ స్వామి, విరుపాక్షి స్వామి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చంద్రకాంత్ రెడ్డి,అశోక్ నంద రెడ్డి, సుబ్బారెడ్డి, గురెడ్డి, నారాయణ, భాస్కర్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు

# ఏపీ హజ్ యాత్రికుల కోసం విజయవాడలో ఎంబార్కేషన్ కేంద్రం ఏర్పాటు

**-కూటమి ప్రభుత్వం ప్రత్యేక వినతితో కేంద్రం నిర్ణయం**
**-విజయవాడ నుంచి వెళ్లే హజ్ యాత్రికులకు రూ. లక్ష రాష్ట్ర ప్రభుత్వ సహకారం**
**-హజ్- 2026 కు పకడ్బందీగా ప్రభుత్వం ఏర్పాట్లు**
**-రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి**

అమరావతి . జూలై 30 . పల్లె వెలుగు ):ఆంధ్రప్రదేశ్ నుండి హజ్ యాత్ర -2026 వెళ్లే యాత్రికుల కోసం విజయవాడలో ఎంబార్కేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు.ఈ మేరకు బుధవారం అమరావతి లో మంత్రి ఓ ప్రకటన విడుదల చేశారు.సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, మైనారిటీ సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా కేంద్ర మైనారిటీ మంత్రిత్వ శాఖ మంత్రి కిరణ్ రిజిజు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు ల దృష్టికి ఏపీ హజ్ యాత్రికుల సౌకర్యార్థం విజయవాడలో ఎంబార్కేషన్ సెంటర్ ఏర్పాటు అవసరం,ఆవశ్యకతను తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వినతిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతున్నామని మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా హజ్ యాత్రికుల కోసం 17 ఎంబార్కేషన్ కేంద్రాలు ఉన్నాయని, అదనంగా విజయవాడలో కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏపీకి చెందిన హజ్ యాత్రికులు హైదరాబాద్, బెంగళూరు తదితర ఎంబార్కేషన్ కేంద్రాల నుండి హజ్ కు వెళ్లడం జరుగుతోందని, ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా అక్కడికి వెళ్లి, ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సహకారం, సమన్వయంతో ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదని వెల్లడించారు. మన రాష్ట్ర యాత్రికులు విజయవాడను ఎన్నుకుంటే మన ప్రభుత్వం వసతులు, సేవల ఏర్పాట్లు మరింత చక్కగా చేయడానికి వీలవుతుందని తెలిపారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి వెళ్లే ప్రయాణికులకు విమాన చార్జీల అదనపు భారం రూ.68,000 దాకా పడుతుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని



విజయవాడ కేంద్రం నుంచి వెళ్లే యాత్రికులకు కూటమి ప్రభుత్వం రూ. లక్ష మొత్తాన్ని రాయితీగా అందిస్తుందని తెలిపారు. హజ్ -2026 కు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని, రాష్ట్రం నుంచి వెళ్లే యాత్రికులందరూ విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి వెళ్లేందుకు మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని, చక్కని వసతులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ. లక్ష రాయితీ మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు.

# గుంతలు మయమైన ప్రధాన రహదారి

**తిమ్మారెడ్డి బస్టాండ్ నుండి సిరుగుప్ప చెక్ పోస్ట్ వరకు గుంతలపడ్డ ఆర్ అండ్ బి రోడ్డును బాగు చేయాలి.**
**ఇప్పటికైనా ప్రభుత్వం గుంతలమైన రోడ్లను బాగు చేయాలి.**
**రోడ్లదిగ్బంధన కార్యక్రమాన్ని నిర్వహిస్తాం సిపిఎం పార్టీ.**



ఆదోని పల్లె వెలుగు జూలై 30 తిమ్మారెడ్డి బస్టాండ్ నుండి సిరుగుప్ప చెక్పోస్ట్ వరకు ఆదోని మాధవరం రోడ్డు పూర్తిగా గుంతలమయం అయిందని, వర్షం వస్తే గుంతల్లో నీళ్లు నిలిచిపోయి వాహనాలు తిరగలేని పరిస్థితి ఉన్నప్పటికీ రోడ్డును బాగు చేయడం లేదని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఐ కే ఫ్యాక్టరీ ఎదురుగా రోడ్డుపై ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశులుమాట్లాడుతూ కుటమి ప్రభుత్వం సంక్రాంతి లోగా రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు ఉండాలని చెప్పారని, ప్రస్తుతం శ్రావణమాసం మరియు దసరా రాబోతున్నా రోడ్లు మాత్రం బాగు చేయడం లేదని, కూటమి నాయకులు మరియు ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదని వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఎమ్మెల్యే మరియు కుటమి నాయకులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.ఇప్పటికైనా ప్రభుత్వం గుంతలమైన రోడ్లను బాగు చేయాలని లేని పక్షంలో రోడ్డు దిగ్బంధన కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ, మండల కార్యదర్శులు లక్ష్మన్న, లింగన్న, పట్టణ,మండల కార్యదర్శి వర్గ సభ్యులుపి ఎస్ గోపాల్, తిప్పన్న,వీరారెడ్డి పట్టణ నాయకులు నాగరాజు, వెంకటేష్, మండల నాయకులు, వెంకటేష్, వీరేష్, రమేష్, మల్లయ్య, వీరన్న, మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు నూతన డిఎస్పీగా ఎంఎన్ భార్గవి

**రాత్రి సమయంలో పొలాల్లో రోడ్ల పైన మద్యం సేవించి వారి పైన నిఘ ఉంచండి**
**గ్రామీణ ప్రాంతాల్లో ఆటో డ్రైవర్ల లోపల మాత్రమే ప్రయాణికులు సీట్లో కూర్చోబెట్టాలి**
**ప్రైవేటు స్కూల్ బస్సు డ్రైవర్ల పైన విద్యార్థులకు ఏమైనా జరిగితే స్కూల్ యజమాని పైన చర్యలు తీసుకుంటా**
**పిల్లలకు బైకులు పట్టిస్తే తల్లిదండ్రుల పైన కేసు నమోదు చేస్తా,**



**డి.ఎస్.పి భార్గవి**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ): జూలై 30 ఎమ్మిగనూరు నందవరం ఎస్సైలకు సీఐలకు ఎక్కడైనా అరాచకాలు జరిగితే వారి పైన ప్రత్యేక నిఘ ఉంచండి అని వారు పోలీస్ లకు తెలిపారు మహిళ పైన ఎవరైనా అరాచకాలు పాల్పడితే వారి పైన ప్రత్యేక దృష్టి పెడతా స్కూల్ కాలేజీల పైన ప్రత్యేక దృష్టి పెట్టండని ఎస్ఐలకు తెలిపారు మహిళా విద్యార్థుల హాస్టల్ వార్డెన్ లు రాత్రి సమయంలో విద్యార్థులకు ఏమైనా జరిగితే వాళ్లదే బాధ్యత వహించాలి మహిళ వార్డెన్ పైన చర్య తీసుకుంటా, స్కూల్ సమయములో విద్యార్థులకు ఏమైనా జరిగితే ట్రాఫిక్ పోలీసులే కంట్రోల్ చేయాలి ఎమ్మిగనూరు ట్రాఫిక్ నియంత్రాలు గాని మద్యపానానికి దూరం ఉండాలని మద్యం సేవించి వాహనం నడిపితే వాళ్లపైన కేసులు పెట్టండి అరాచకాలు రౌడీ ఇజం పైన ఎవరైనా చేస్తారో వాళ్లపైన నిగా ఉంచండి నందవరం ఎమ్మిగనూరు మండలంలో గ్రామీణ ప్రాంతాల పైన చర్చిల దగ్గర మసీదుల దగ్గర గుడి దగ్గర గుంపులు గుంపులు ఉంటే కేసులు నమోదు చేయండి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సి ఐ లు కు చెప్పారు చట్టం తాను పని తాను చేసుకుంటూ పోతుందని వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు

# సోలార్ రూఫ్ నిర్మించుకోండి విద్యుత్ బిల్లు తగ్గించుకోండి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 30: ప్రధానమంత్రి సూర్య గారు యోజన పథకం కింద రాయితీతో సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోవాలని దీని ద్వారా విద్యుత్ బిల్లులు తగ్గించుకోవచ్చునని అధికార యంత్రాంగం పేర్కొంది. బండి ఆత్మకూరు మండలంలో ని ఏ కోడూరు వెంగళ్రెడ్డిపేట గ్రామాలలో అధికారులు సూర్య ఘర్ యోజన పథకం పై అవగాహన సదస్సులను నిర్వహించారు. ప్రధానమంత్రి సూర్యకార్ యోజన పథకం గృహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుందని అన్నారు. ఈ పథకం వలన గృహ వినియోగదారులకు అతి తక్కువలో విద్యుత్ బిల్లులు వస్తాయని తెలిపారు. ఒక కిలోవాటుకు 120 యూనిట్లు మేరకు విద్యుత్ వినియోగిస్తే 1000 రూపాయలు బిల్లు వస్తుందని, అదే సోలార్ ఏర్పాటు చేసుకుంటే 338 రూపాయలు బిల్లు వస్తుందని ఏడాదికి 6000 ఆదా అవుతుందని దీని ద్వారా 30 వేల రూపాయల రాయితీ లభిస్తుందని అన్నారు. ఒక కిలోవాటుకు సోలార్ ఏర్పాటు చేసుకుంటే 70000 ఖర్చు అవుతుందని ఇందులో 30000 సబ్సిడీ పోను 40 వేల రూపాయలు వినియోగదారుడు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. రెండు కిలో వాట్ల కైతే లక్ష 40 వేల గాను 60 వేల సబ్సిడీ పోతుందని అధికారులు ప్రజలకు వివరించారు. ప్రధానమంత్రి సూర్యధర్ యోజన పథకాన్ని వినియోగదారులందరూ వినియోగించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు మండల స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్, తహసిల్దార్ పద్మావతమ్మ, ట్రాన్స్కో అసిస్టెంట్ ఇంజనీర్ కంబగిరి, ఇన్చార్జి ఎంపీడీవో రామకృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పార్టీ ప్రజలను మోసం చేయడానికి మరో కొత్త మోసానికి రూపకల్పన చేసింది

## మండల అధ్యక్షులు కాసిం వలి



నందవరం పల్లె వెలుగు జూలై 30 మా ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు గతంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లడం జరిగింది . దానినే వైసీపీ పార్టీ బాబు షూరిటీ మోసం గ్యారంటీ అని ప్రజలలోకి పోవాలని చూస్తుంది కానీ ఏ పార్టీ మోసం చేసిందో ఒకసారి ఆలోచిస్తే వైసీపీ పార్టీ ప్రతిపక్షంలో ఉండగా మా పార్టీ అధికారంలోకి వచ్చిన వారం లోపల సిపిఎస్ రద్దు చేస్తామన్నాడు ఆ హామీని తుంగలో తొక్కిన పార్టీ వైసీపీ పార్టీ అదేవిధంగా కాంట్రాక్టు అధ్యాపకులను పర్మినెంట్ అన్నాడు ఎక్కడ చేశాడు రాష్ట్రంలో ప్రతి ఒక్క నియోజకవర్గానికి ఒక ఎయిర్పోర్ట్ ఏర్పాటు అన్నాడు అతి గతి లేదు గత వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో స్థానిక సంస్థలైనటువంటి సర్పంచులకు కానీ ఎంపీపీలకు కానీ జిల్లా పరిషత్ యొక్క కానీ నిధులు ఇవ్వకుండా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసినటువంటి పార్టీ వైసీపీ పార్టీ గత ఐదు సంవత్సరాలలో వైసీపీ పార్టీ ఎక్కడ కూడా పిడికెడు మట్టి గాని సీసీ రోడ్డు గాని వేసింది లేదు మెడికల్ కాలేజీలు అన్నాడు అతి గతి లేదు అదేవిధంగా రాష్ట్రంలో ఎస్సీలకు ఉన్నటువంటి 29 పథకాలను రద్దుచేసిన దళిత ద్రోహి ఎవరంటే రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి గారు అని తెలియజేస్తున్నాం వైసిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే మద్యపాన నిషేధం అన్నాడు ఎక్కడ చేశాడు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కార్పొరేషన్ లోన్లు ఒకరికి కూడా ఇవ్వకుండా రద్దు చేశాడు రాష్ట్ర మొత్తం ఎంపీలను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని చెప్పి కేంద్రం దగ్గర రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన పార్టీ వైసిపి పార్టీ ప్రజల్లోకి వెళితే మీ పార్టీకి ఎలా బుద్ధి చెప్పాలో ప్రజలే నిర్ణయిస్తారని తెలియజేస్తున్నాం అంతేకాకుండా గతంలో అమ్మబడే అని చెప్పి ఇంట్లో ఎంత మంది చదువుకుంటే అంత మందికి ఇస్తామని చెప్పిన మీరు ఒక బిడ్డకే అమ్మబడి ఇస్తూ మా టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత తల్లికి వందనము పేరున ఇంటిలో ఎంత మంది బిడ్డలు ఉన్నా అంతమంది బిడ్డలకు తల్లికి వందనం పథకాన్ని ప్రవేశపెట్టి దాదాపు పదివేల కోట్లను వెచ్చించడం జరిగింది అదేవిధంగా ప్రతి ఇంటికి ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వడం జరిగింది . రేపు ఆగస్టు నెలలో అన్నదాత సుఖీభవ అదేవిధంగా ఆడ బిడ్డని తిని కూడా తొందరలో ఇవ్వడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది నందవరం మండలం లో గత వైసిపి ప్రభుత్వం లో గురు రాఘవేంద్రప్రాజెక్టును నిర్వీర్యం చేసి డీపులలో ఉన్న కాపర్ వైర్లు దొంగలించబడితే అతిగతి లేకుండా చేసిన పార్టీ వైసీపీ పార్టీ. 2014లో మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు గారు మా ఎమ్మెల్యే డాక్టర్ బి వి జగనేశ్వర్ రెడ్డి చెప్పిన వెంటనే ఆర్డీఎస్ కుడి కాలవను దాదాపు 1900 కోట్లతో టెండర్ వేయించి ముందుకు కొనసాగించడం జరిగినది వైసీపీ ప్రభుత్వం వచ్చిన పిమ్మట ఈ ప్రాజెక్టును రి టెండర్ పేరుట క్యాన్సల్ చేసి రాయలసీమ ద్రోహిగా మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి గారు నిలిచినారు మండలంలో దాదాపు మూడు కోట్లు వెచ్చించి మా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనేశ్వర్ రెడ్డి గ్రామాలలో సిసి రోడ్లను వేయించడం జరిగింది రాయలసీమ ముద్దుబిడ్డ అయినటువంటి మా ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబునాయుడు మా ఎమ్మెల్యే బీవీ జగనేశ్వర్ రెడ్డి అడిగిన పిమ్మట మొన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో ఆర్డీఎస్ కుడికాలువ ప్రాజెక్టును కంటిన్యూ చేయమని క్యాబినెట్లో ఆమోదం చేయించడం జరిగింది మీ వైసిపి వారు గతంలో సంవత్సరానికి ?250 ప్రకారం పింఛను పెంచుతూ పోయినారు అదే మా తెలుగుదేశ ప్రభుత్వం ఏర్పడిన పిమ్మట ఒకటేసారి పింఛన్లను 4000 6000 15000 పెంచిన మొనగాడు మా ముఖ్యమంత్రి గారు కావున మీరు ఎన్ని కల్లుబొల్లి మాటలు చెప్పిన ప్రజలు వినే స్థితిలో లేరని తెలుపుకొనుచున్నాము. ఎస్. కాసిం వలి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నందవరం మండలం. ఈరన్న గౌడ్ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి ఎల్ ఎల్ సి డైరెక్టర్ భార్గవ్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జబ్బర్ మండల పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఈరన్న మాజీ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు సుధీర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కిషోర్ రవి గౌస్ శాంతి ఉరుకుంద మునాఫ్ తిమ్మప్ప నరసప్ప టౌన్ బ్యాంక్ ఉపాధ్యక్షులు సామేలు వెంకట్రాంరెడ్డి రంగయ్య శెట్టి ఏడాది కాలంలో సుపరిపాలన గురించి ప్రతి ఇంటికి పోయి మూగతి నాగులదిన్నె గ్రామాలలో పర్యటించి సుపరిపాలన పథకాల గురించి ప్రజలకు తెలిపారు

# బీసీలకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి.

## బీ.సీ.ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు.

ఆదోని పల్లె వెలుగు జూలై 30 ఆదోని డివిజన్ బీ.సీ. ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయం నందు రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడమైనది.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు మరియు బీ.సీ. నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం దాదాపుగా 18 నెలలు కావస్తున్న ఇంతవరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ మేరకు బీ.సీ.లకు రక్షణ చట్టం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు.కావున బీ.సీ.లకు వెంటనే రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో బీ.సీ.లకు పొరుగు రాష్ట్రమైన తెలంగాణ యందు బీసీలకు 42% రిజర్వేషన్లు ఏర్పాటు చేయడమైనది. కావున ఆంధ్రప్రదేశ్ నందు అధిక శాతం ఉన్నటువంటి బీ.సీ.లకు, స్థానిక సంస్థలలో 50% రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలి, అలాగే బీ.సీ. హాస్టల్స్ కు నూతన భవనాలు ఏర్పాటు చేయాలి. మరియు ఉన్న వాటికి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. మరియు బీ.సీ. విద్యార్థులకు, ప్రతి విద్యార్థికి కూడా హాస్టల్ సీటు కల్పించే విధంగా ఏర్పాటు చేయాలి.అలాగే కేంద్రంలో ప్రధాన మంత్రి వర్యులు నరేంద్ర మోడీ ఓ.బీ.సీ.లకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి,అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలి. అని డిమాండ్ చేయడమైనది.ఈ సమావేశంలో డివిజన్ ఉపాధ్యక్షులు, ధనాపురం శేషన్న, రిటైర్డ్ ఎమ్మార్వో పి.షేక్ శావలి,డివిజన్ గౌరవ సలహాదారులు బండారి రాజేశ్వరరావు, ఆదోని పట్టణ అధ్యక్షులు డాక్టర్ వీరేష్, తాలూకా గౌరవ సలహాదారులు, కపటి వీరభద్ర, బి రాముడు, జాయింట్ సెక్రెటరీ, బి వెంకటేష్, పట్టణ గౌరవ సలహాదారులు, రిటైర్డ్ టీచర్ రామలింగప్ప, నల్లారెడ్డి,బెస్త ప్రకాష్ , పట్టణ జాయింట్ సెక్రెటరీ, బి.చిన్న ఈరప్ప, దీపక్ కుమార్, పగడాల కిరణ్ కుమార్,కత్తి ప్రసాద్, ఈ.సీ. మెంబర్ తరుణ్ కుమార్,కౌతాళం మండల అధ్యక్షులు వీరేష్,తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయాలకు అతీతంగా సేవలు.





## మంచినిప్రోత్సహించాలేకాని అడ్డుకోవడం సరికాదు. మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. శిల్పా సేవాసమితి ద్వార దశాబ్దానికి పైగా రాజకీయాలకు అతీతంగా సేవాకార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, మంచిని ప్రోత్సహించాల్సింది పోయి అడ్డుకుంటున్నారని ఇది సరికాదని, దీనివల్ల ఎవరికి నష్టం వస్తుందో ప్రజలు గ్రహించాలని మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్రెడ్డి పేర్కొన్నారు. శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ఆద్వర్యంలో 133 ముంది మహిళలకు 21 లక్ష6వేల రూపాయల విలువగల చెక్కులను మాజీ ఎమ్మెల్యే శిల్పారవి చంద్రకిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు. కార్యక్రమానికి బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ అధ్యక్షత వహించగా, బ్యాంక్ మేనేజర్ హరిలీల, సేవాసమితి మేనేజర్ లక్ష్మీనారాయణ, వైసిపి నాయకులు పి పి మధుసూదన్ రెడ్డి, శివ నాగిరెడ్డి, దామోదర్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దకాలంపైగా నంద్యాల ప్రజలకు ఎటువంటి లాభాపేక్షలేకుండా శిల్పా సేవాసమితి ఆద్వర్యంలో శిల్పాసహకార్, రైతుసహకార్, మహిళా సహకార్, ఉచిత మినరల్ వాటర్, వైఎస్సార్ కళ్యాణ మండవం వంటి అనేక కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ సేవాకార్యక్రమాలను కొందరు పనిగట్టుకొని అడ్డుకుంటున్నారని అందువల్ల ఎవరికి నష్టం వస్తుందో ప్రజలు గ్రహించాలన్నారు. తాము చేస్తున్న సేవాకార్యక్రమాలకు అడ్డుకునేవారు అంతకంటే ధీటుగా పోటీపడి ప్రజలకు వారు సేవలను అందించాలని హితవుపలికారు. తాము అధికారంలో ఉన్నా, లేకున్నా నంద్యాల ప్రజలను శిల్పాకుటుంబంగా భావిస్తూ సేవాకార్యక్రమాలను అందజేస్తున్నామని తెలిపారు. ప్రజల మంచిని కోరేవారు ఎవరైనా శిల్పా సేవాకార్యక్రమాలను అడ్డుకోరన్నారు. శిల్పా సేవాసమితి ఒక వ్యాపార సంస్థకాదని రాజకీయాలకు తావులేకుండా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. శిల్పా మహిళా సహకార్ ద్వార రుణాలను పొందిన మహిళలకు సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు.

# మున్సిపల్ కార్పొరేషన్ ప్రైమరీ పాఠశాలను సందర్శించిన ఆం.ప్ర. రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూల్, జూలై 30: కర్నూల్ నగరంలోని 48వ వార్డులోని కారల్ మార్క్స్ నగర్ లో ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ ప్రైమరీ స్కూల్ ను రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ గారు సందర్శించి అక్కడి విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసి, విద్యార్థులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. భోజనం రుచి, శుభ్రత, డైలీ మెనూ పై ఆరా తీశారు. విద్యార్థులకు పెట్టే భోజనంలో రాజీ పడకుండా నాణ్యత పాటించాలని ప్రభుత్వం ఇచ్చిన మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని సిబ్బందికి సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, జిల్లా మంత్రి టీజీ భరత్.. విద్య పట్ల, పాఠశాలలో అందుతున్న వస్తువుల పట్ల, మధ్యాహ్న భోజనము పాఠశాలలలో ఆహార ఏర్పాట్లు పట్ల శ్రద్ధ వహిస్తున్నారని ఆయన వివరించారు

# న్యాయవాది హత్య కేసులో ఇద్దరికీ జైలు శిక్ష.



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలోని గోపవరం వద్ద జరిగిన న్యాయవాది బసవరాజు హత్య కేసులో ఇద్దరు నిందితులకు జైలు శిక్ష పడినట్లు మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల మేరకు.. 2015 ఆగస్టు 4వ తేదీన నంద్యాల- గిద్దలూరు రహదారి గోపవరం సమీపంలోని మానసిక వికలాంగుల స్కూలు వద్ద సుబ్బయ్య కుంటలో గుర్తుతెలియని 40 సంవత్సరాలు గల వ్యక్తిని హత్య చేసినట్లు అప్పట్లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. విచారణ చేయగా మృతుడు గౌడికే బసవరాజు కొలిమిగుండ్ల గ్రామం చెందినవాడిగా గుర్తించారని, బనగానపల్లెలో న్యాయవాదిగా వృత్తి చేసుకునేవాడని తెలిపారు. ఆ కేసుకు సంబంధించి నలుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మూడవ అదనపు జిల్లా జడ్జి అమ్మన రాజు ఇచ్చిన తీర్పు మేరకు ఏ వన్ ముద్దాయి అయినా బలిజ బొడ్డు సుజాత పక్షవాత రోగి కావడంతో తీర్పును పెండింగ్లో ఉంచారన్నారు. ఏటూ ముద్దాయి అయినా అవుకు గ్రామానికి చెందిన బలిజ సాయన్న గారి నాగరాజుకు యావజ్జీవ కారాగార శిక్ష, రూ.1000 జరిమానా విధించారన్నారు. ఏత్రీ ముద్దాయి అయినా బండి ఆత్మకూరు మండలం బి. కోడూరు గ్రామానికి చెందిన వెంకటాపురం నాగరాజు కు ఏడు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష రూ.500 జరిమానా విధించడం జరిగిందన్నారు. ఏ ఫోర్ ముద్దాయి ఇల్లూరి వెంకటరెడ్డి ఇప్పటికే మృతి చెందారన్నారు. ఈ కేసులో పురోగతి సాధించిన సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా, ఏఎస్పి మంద జావలి ఆల్ఫోన్స్ అభినందించారు.

# మా భూములు వదులుకునే ప్రసక్తే లేదు.

## పైబోగుల సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం వద్ద ఎల్కే తండా గిరిజన రైతుల ఆందోళన . జాతీయ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేయడంతో పొలంలోకి వచ్చి విచారణ చేసి సర్వే చేపట్టిన రెవెన్యూ అధికారులు . బాధిత గిరిజన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి. గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ డిమాండ్.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. గడివేముల మండలంలో సోలార్ ప్రాజెక్టుకు భూములు కోల్పోయిన బాధిత గిరిజన రైతులకు సోలార్ యాజమాన్యం నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం గడివేముల మండలం లో భూములు కోల్పోయిన రైతులతో జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ పైపోగుల గ్రామంలో నిర్మిస్తున్న సోలార్ పవర్ ప్రాజెక్ట్ వద్ద ఆందోళన చేపట్టారు. నష్టపరిహారం చెల్లించాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ ఎస్టి కమిషన్ కు రైతులు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ విచారణకు తాసిల్దార్ వెంకటరమణకు ఆదేశించారు. బుధవారం మండల తాసిల్దార్, రెవెన్యూ సిబ్బంది భూములు వద్దకు వచ్చి సర్వే చేసి విచారణ చేపట్టారు.



అనంతరం రైతులతో భూములు వివరాలను అడిగి తెలుసుకున్నారు. 8 మంది రైతులు తమ పొలాన్ని నాలుగు దిక్కుల హద్దులను బౌండరీలు తాసిల్దార్ కు చూపించారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా గడివేముల మండలం ఎల్కే తండా గ్రామంలో 1972 లో గిరిజన రైతులకు మజర గ్రామమైన చనకపల్లె పొలిమేర సర్వే నంబర్ 795 , 797, 802 సర్వేలో ప్రభుత్వం పట్టా మంజూరు చేశారు. వన్ బి అడంగల్ పట్టా పాస్ పుస్తకాలు అన్ని రైతుల పేరు మీదే ఉన్నాయి అప్పటి నుండి గిరిజనుల తాత ముత్తాతల కాలం నుండి భూములను వ్యవసాయం చేసుకుంటూ సాగు చేసుకుంటు ఆ భూమి మీదే ఆధారపడి బ్రతుకుతున్నారు. 2023 సంవత్సరంలో గ్రీన్ కో ప్రాజెక్ట్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి సంస్థకి అప్పటి తాసిల్దార్ గిరిజన రైతుల పొలాలను సోలార్ కంపెనీ వాళ్లకు అప్పగించడం జరిగింది. 2023 నుండి ఇప్పటిదాకా రైతులకు ఎలాంటి పరిహారం ఇవ్వకపోగా వారి పైన దౌర్జన్యాలు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రైతుల అనుమతి లేకుండా వారి పేర్ల మీద ఉన్న 25 ఎకరాల భూమిని గ్రీన్ కో కంపెనీ వాళ్ళ పేరుమీద మార్చుకున్నారు. 8 మంది రైతులు 25 ఎకరాల భూములకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించ లేదన్నారు. గిరిజన రైతులకు న్యాయం జరగకపోతే సోలార్ ప్రాజెక్టు వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రైతులు బద్దు నాయక్, సామే నాయక్, జీవుల నాయక్, హిమీ బాయి, వెంకట రాముడు, స్వామి నాయక్ సీతమ్మ బాయి, బాబు నాయక్, తదితరులు ఉన్నారు.

# రోడ్డుపై ఆవులు.. వాహన చోదకుల అవస్థలు.



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని నంద్యాల-గిద్దలూరు జాతీయ రహదారిపై రాత్రి వేళల్లో ఆవులు గుంపులు గుంపులుగా సేదతీరుతూ వాహనదారులకు తీవ్ర ఇబ్బందులను గురిచేస్తున్నాయి. రోడ్డు మధ్యలో ఆవులు తిష్ట వేసి వచ్చి పోయే వాహనాలకు స్పీడు బ్రేకర్లుగా మారుతున్నాయి. వీటిని తప్పించుకోవాలంటే ప్రజలకు గగనం అవుతుంది.అసలు ఈ పశువులకు యజమానులు ఎవరో తెలియడం లేదని స్థానికులు అంటున్నారు.ఏమ్రాతం వాహనాలు అదుపు తప్పినా ప్రమాదం సంభవించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.తమ యజమానులు స్పందించి,ఇప్పటికైనా వాటిని తీసుకుని వెళ్లే విధంగా, అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# గుర్తింపు లేకుండా నడుస్తున్న ఐడియల్ ఇస్లామిక్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

## గుర్తింపు రాకుండానే క్లాసులు నిర్వహిస్తున్న ఐడియల్ ఇస్లామిక్ స్కూల్ యాజమాన్యం... మండల విద్యాశాఖ అధికారి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న వైనం... రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్...

కడప ఇన్చార్జి జూలై 30 పల్లె వెలుగు స్థానిక కడప నగరంలోని కడప జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఏడి రామకృష్ణ గారికి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జగన్, లింగమయ్య మాట్లాడుతూ కమలాపురం పట్టణంలోని ఐడియల్ గ్లోబల్ ఇస్లామిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రభుత్వ అనుమతులు రాకుండానే క్లాసులు నిర్వహిస్తూ అది కూడా కమర్షియల్ బిల్డింగ్ లో ముందు పక్క షాపులు నిర్వహణ షాపుల బ్యాక్ సైడ్ ఒక ఇంట్లో తరగతులు నిర్వహిస్తూ వాటి పక్కలోనే చిన్నచిన్న గదులతో రేకుల షెడ్డు ఏర్పాటు చేసుకొని ఎటువంటి దూరం పాటించకుండా క్లాసులు నిర్వహణ పక్కలోనే మరుగుదొడ్లు ఏర్పాటు చేసుకుని పర్మిషన్ రాకుండానే పెద్ద పెద్ద ఫ్లెక్సీలతో స్కూల్ బోర్డ్ ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తుందని వారు విమర్శించారు, కమలాపురం మండల విద్యాశాఖ అధికారి




చూసి చూడనట్లు వ్యవహరించడం విద్యాశాఖకే సిగ్గుచేటు అని వారు విమర్శించారు, తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు ఎం ఈ ఓ పై క్రమశిక్షణ చర్యలు తీసుకొని ఐడియల్ ఇస్లామిక్ స్కూల్ యజమాన్యంపై చర్యలు తీసుకొని స్కూల్ ను మూసివేయాలని లేనిపక్షంలో ఆర్ఎస్ఓ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం...

# ప్రొద్దుతిరుగుడు పంటలో రైతులకు పొలం బడి శిక్షణా కార్యక్రమం

## ప్రొద్దుతిరుగుడు పంటలో బెట్ట సంరక్షణ పద్దతులను పాటించాలి.

ముద్దనూరు జూలై 30 పల్లె వెలుగు ముద్దనూరు మండలంలోని రాజుగురువాయపల్లె గ్రామంలో పొలం బడి గ్రామ సభ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలం బడి లో ఎంపిక చేసిన రైతులతో కలసి పొలం బడి సమావేశం నిర్వహించడం జరిగింది.తదుపరి పొలం లో పర్యావరణ పరిసరాల విశ్లేషణ చేయడం జరిగింది. మిత్ర పురుగులు మరియు శత్రు పురుగుల ఉనికిని గమనించడం జరిగింది. పంటకు నీటి ఎద్దడి సంభవించి బెట్ట కు గురి అయినట్లు గమనించడం జరిగింది. యూరియా ద్రావణాన్ని 10 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి అని సూచించారు. లేదా మల్టీ కె అనే ఎరువును 5 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి అన్నారు.పూత దశకు వచ్చిన పొలంలో పంట పైన బోరాక్స్ 02 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి ద్రావణాన్ని పిచికారి చేయాలి అన్నారు.బెట్ట నుండి పంటను కాపాడుకుంటే కొంత వరకు పంటను కాపాడుకోవచ్చును అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు ,రైతు సేవా కేంద్ర సిబ్బంది సందీప్ పాల్గొన్నారు.



# బిజడ్పిటిసి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి

## తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి

పులివెందుల: జులై 30 పల్లె వెలుగు కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం పులివెందుల జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బుధవారం కడపలోని జిల్లా పరిషత్ ఆఫీసు నందు నామినేషన్ వేసిన తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి ఆదేశానుసారం కడప జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఎస్ డి విజయ జ్యోతి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి సూచనల మేరకు పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల కరతాల ధ్వనుల మధ్య హట్టహాసంగా నామినేషన్ వేసిన తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఇంచార్జి సింగం.శివమోహన్ రెడ్డి, లింగాల మండలాధ్యక్షులు శంకర్ రెడ్డి, ఓబులేష్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు



## గుండెకు శస్త్ర చికిత్స చేయించుకున్న పెద్దాయనను పరామర్శించిన బిటెక్ రవి



ప్రొద్దుటూరు జూలై 30 పల్లె వెలుగు ప్రొద్దుటూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఇటీవల గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని స్వగ్రామం అయినా కామనూరులో విశ్రాంతి తీసుకుంటున్న ప్రొద్దుటూరు శాసనసభ్యులు శ్రీ నంద్యాల వరద రాజుల రెడ్డి ని పరామర్శించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి)

# ఎమ్మిగనూరుకు రైలు మార్గం

### కేంద్రమంత్రికి వినతి పత్రం అందించిన ఎంపీ బస్తి పార్థీ నాగరాజు, ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి.



ఆదోని పల్లె వెలుగు జూలై 30 ఢిల్లీలో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మరియు కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు మీదుగా కర్నూలు నుంచి హొస్పెట్ వరకు ప్రతిపాదిత కొత్త రైలు మార్గానికి గల సాధ్యాసాధ్యాలపై అధ్యయనం కోసం వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఇదే అంశంపై సీఎం చంద్రబాబు నాయుడు రాసిన లేఖను మంత్రి అశ్విని వైష్ణవ్ కి అందజేశారు.మంత్రాలయం స్టేషన్ రోడ్డు లైనును అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక పర్యాటక ప్రదేశాలను ప్రోత్సాహమిచ్చినట్లు అవుతుందని తెలిపారు. ఈ రైల్వే లైను వల్ల పరిశ్రమల విస్తరణ మరియు కొత్త పెట్టుబడుల ఆకర్షణ, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఊతం లభిస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధి, ప్రాంతీయ నిరుద్యోగిత తగ్గించడంతో పాటు స్థానికుల జీవనప్రమాణాలు మెరుగుపడతాయని ఆ లేఖలో వివరించారు.అదే విధంగా ఎమ్మిగనూరు, ఆదోని చుట్టూ పరిసర ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య, విద్య, రవాణ మరియు అత్యవసర సేవలు విరివిగా అందుబాటులోకి వస్తాయని కోరారు.

## పరిశోధనల్లో వేగం పెంచి నాణ్యమైన మొక్కలు అందజేయాలి



మహానంది, పల్లె వెలుగు ఉద్యాన పంటల్లో రైతుల పురోగాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, పరిశోధనల్లో వేగం పెంచి నాణ్యమైన మొక్కలను అందజేయడానికి కృషి చేయాలని తిరుపతి ఏడిఆర్ డాక్టర్ .సిహెచ్ బెనర్జీ పేర్కొన్నారు. బుధవారం మహానంది ఫారంలోని డాక్టర్ వైయస్సార్ ఉద్యాన పరిశోధన కేంద్రంలో చీని, దానిమ్మ, పసుపు పంటలను పరిశీలించి, ప్రయోగాత్మక క్షేత్రాలు, సాంకేతిక పరిశోధన అంశాలపై తనిఖీలు నిర్వహించారు. అలాగే రీసెర్చ్ అసోసియేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఠాగూర్ నాయక్ , డాక్టర్ దీప్తి, డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ శారద పాల్గొన్నారు.

## ఓరియంటేషన్ కోర్స్ సర్టిఫికెట్ అందుకున్న నంద్యాల వాసి పొన్నపాటి అశ్విని

కొలిమిగుండ్ల:: ప్రతినిధి జులై 30 (పల్లె వెలుగు) నంద్యాల జిల్లాలోని కొలిమిగుండ్ల ఎర్రగుడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సహాయక హిందీ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న పొన్నపాటి అశ్విని ఓరియంటేషన్ కోర్స్ ఇన్ లైన్ విత్ 2020 ఆర్గనైజ్డ్ అట్ సిసిఆర్టి రీజినల్ సెంటర్ హైదరాబాద్ జులై 9 నుండి 29వ తారీకు 2025 నందు డైరెక్టర్ రాజీవ్ కుమార్ చేతుల మీదుగా శిక్షణ సర్టిఫికెట్లు అందుకున్నారు ఇందులో భాగంగా వై చంద్రశేఖర్ ఎం సౌందర్య కౌశిక్ మంచి శిక్షణను ఇప్పించి కొత్త విషయాలు నేర్చుకునేలా కృషి చేశారని తెలిపారు.ఈ సందర్భంగా రాజీవ్ కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న సర్వీసులో ఉన్నత ఉపాధ్యాయులు ఉపాధ్యాయ విద్యావేత్తలు, విద్యా నిర్వహకులు మరియు విద్యార్థులకు వివిధ రకాల శిక్షణ కార్యక్రమాలను రూపొందించడం సిసిఆర్టి యొక్క ప్రధాన లక్ష్యం అన్నారు ఇది శారీరకంగా మరియు మానసికంగా వికలాంగులైన పిల్లలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తుందన్నారు ఈ శిక్షణ కార్యక్రమాలు భారతీయ కళా మరియు సంస్కృతిలో అంతర్లీనంగా ఉన్న తత్వశాస్త్రం సౌందర్యం మరియు అందం యొక్క అవగాహన మరియు ప్రశంసలను అందిస్తాయన్నారు మరియు పాఠ్యాంశాల బోధనలో సాంస్కృతిక భాగాన్ని చేర్చడానికి పద్ధతులను రూపొందించడంపై దృష్టి పెడతాయి అన్నారు సైన్స్ మరియు టెక్నాలజీ హౌసింగ్ వ్యవసాయం క్రీడలు అంటే అభివృద్ధి మరియు వృద్ధి యొక్క అన్ని అంశాలలో సంస్కృతి పాత్రను నొక్కి చెబుతాయన్నారు.




## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మొక్కలు పంపిణీ .... ఏపీవో గౌరీ బాయ్ .



రుద్రవరం.పల్లె వెలుగు : మండల కేంద్రంలోని కొండమాయపల్లె రస్తా పెట్రోలు బంకు వద్ద బుధవారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద రైతులకు మొక్కలు పంపిణీ చేసినట్లు ఏపీవో గౌరీ భాయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుద్రవరం మండలం సంబంధించి 16 గ్రామాలకు 2300 టెంకాయ ముక్కలు రైతులకు పంపిణీ చేశామని తెలిపారు. ఇంకా ఆసక్తి కలిగిన రైతులు ఉపాధి హామీ కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇచ్చినట్లయితే వారికి జాస్మిన్, గులాబీ, మునగ, డ్రాగన్ ఫ్రూట్స్ ఇవే కాక 16 రకాల పండ్ల మొక్కలను రైతులకు పంపిణీ చేస్తామని ఏపీవో గౌరీ బాయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసీ సుబ్బన్న, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన మొక్కలు ఇవ్వండి.



రుద్రవరం. పల్లె వెలుగు : రైతులకు నాణ్యమైన మొక్కలు ఇవ్వాలని ఆళ్లగడ్డ నియోజకవర్గం ఉద్యానవన శాఖ అధికారి దస్తగిరి తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని పెద్ద కంబలూరు మెట్ట దగ్గర ఏర్పాటు చేసిన 3%ఖీ%ఆయిల్ ఫామ్ నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ మోహన్ రెడ్డి ఏరియా మేనేజర్ నాగరాజు మరియు నర్సరీ ఇంచార్జ్ అనిరుద్ రైతు సేవా కేంద్రం సిబ్బంది రుద్రవరం మండలం పెద్దకంబలూరు గ్రామములో ఉన్నటువంటి ఆయిల్ ఫామ్ నర్సరీని పరిశీలించడం జరిగినది. రైతులకు నాణ్యమైన మొక్కలను పెంచి ఇవ్వాల్సిందిగా కోరడమైనది అదేవిధంగా ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ ఫామ్ పెంపకానికి హెక్టార్కు 29 వేల రూపాయలు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. ఆసక్తి గల రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రం సంప్రదించవలసిందిగా ఉద్యానాధికారి దస్తగిరి కోరారు.

## పెద్దకంబలూరులో పారిశుద్ధ్య పనులు.



రుద్రవరం. పల్లె వెలుగు : మండలంలోని పెద్ద కంబలూరు గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టినట్టు సర్పంచ్ పగిడి ప్రభావతి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వీధుల్లో ప్రస్తుతము కురుస్తున్న వర్షాలకు నీరు నిలువ చేరడం వల్ల దోమలు చేరకుండా ముందస్తుగా వాటి నివారణకు వేస్ట్ ఆయిల్, బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామంలో ఉన్న మురికి కాలువలను ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్మికుల చేత శుభ్రం చేయిస్తున్నామన్నారు. రక్షిత మంచినీటి సరఫరా లో ఎక్కడ నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వీధి దీపాలు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారాన్ని పడవేయకుండా చెత్త సేకరణ బుట్టలలో వేయాలన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకరించాలన్నారు.

# తప్పుడు నివేదిక ఇచ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



జమ్మలమడుగు జులై 30 పల్లె వెలుగు జమ్మలమడుగు పట్టణ%శీ%లో ని గడ్డ వీధి కి చెందిన గడ్డ మస్జిద్ కు దాదాపు 150 కోట్లు విలువ గల ఆస్తులు ఉన్నాయి. ప్రస్తుతం ఈ మస్జిద్ వక్ఫ్ బోర్డు డైరెక్ట్ మానేజ్మెంట్ లో ఉంది.ఈ మస్జిద్ కు చెందిన కమిటీ 2017 లో నే పీరియడ్ ముగిసింది, దాని తర్వాత మస్జిద్ కమిటీ పెద్దల కు గడ్డ వీధి, బేపారి వీధి కి చెందిన ముస్లిం సోదరులకు మరియు జమాత్ వారి మధ్య ఏకాభిప్రాయం కుదరక రెన్యూవల్ కాలేదు, దీని ఆసరాగా చేసుకున్న సయ్యద్ తహి ర్ పీరా ఖాద్రి %ం/శీ% సయ్యద్ గౌస్ పీరా షా ఖాద్రి కుమారుడు గత 2 సంవత్సరల క్రిందట మస్జిద్ కు నమాజ్ వచ్చే ఇద్దరు, ముగ్గురు నమాజి లను తమ వైపు తిప్పుకొని గడ్డ వీధి, బేపారి వీధి జమాత్ సభ్యులు, పెద్దలు ప్రమేయం లేకుండా గడ్డ మస్జిద్ కమిటీ వేయడం కొరకు ప్రయత్నం చేసి విఫలం అయ్యాడు. గత నెలలో నెల్లూరు లో జరిగిన వక్ఫ్ బోర్డు మీటింగ్ లో అజండా ఐటమ్ %చీశీ%., 44 లో ఈ గడ్డ మస్జిద్ కు సంబందించిన ముతవల్లి కోసం బోర్డు లో కూడా చర్చ కు వచ్చింది, కొన్ని అబ్జెంక్షన్ ల వల్ల ఆ ప్రతిపాధన నిలిపివేయడం జరిగింది. 1964 గేజిటెడ్ ఆధారంగా చేసుకొని అందులో ముతవల్లి గా 3 వ స్థానం లో ఉన్న గౌస్ సాహెబ్ పేరు ను తన ముత్తత గా పేరుకొ %శీ%టూ తప్పుడు సమాచారం వక్ఫ్ బోర్డు వారికి ఇచ్చి తను గౌస్ సాహెబ్ వారస్తుడని పేర్కొంటూ తనని ముతవల్లి గా నియమించలని కోరగా వారు అజే%శీ%డా లో పొందుపరిచారు.

గడ్డ మస్జిద్, బేపారి వీధి పెద్దలు, యువకులు, జమాత్ సభ్యులు. ఏకాభిప్రాయ%శీ% తో ఇతడు గౌస్ సాహెబ్ వంశస్తుడు కాదని అడ్డుకోవడం జరిగింది ఇది ఇంతటితో ఆగిందని అనుకునే లోపే, నేను కొన్ని సంవత్సరాల నుండి మస్జిద్ కు సేవ చేస్తున్నాను నేనే ఈ మస్జిద్ గత ముతవల్లి గౌస్ సాహెబ్ కి వారసుడని అని సుమారు 30 మంది సభ్యులు సంతకాలు స్వయంగా తనే రాసుకొని వారి పేర్లు ప్రక్కన కొన్ని పొంతన లేని ఫోన్ నెంబర్లు వేసి వీరందరు జమాత్ సభ్యులు నాకు సపోర్ట్ గా ఉన్నారని వక్ఫ్ బోర్డు కు పంపగా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ %ూఖ%. గౌస్ బాషా ఇదంతా నిజమే అని రాష్ట్ర వక్ఫ్ బోర్డు కు తప్పు డు నివేదిక ఇవ్వడం జరిగిందని తీవ్రంగా మండి పడ్డ మాజీ హజ్ కమిటీ చైర్మన్ %దీ. ూ%.గౌసూల్ ఆజాం. ఈ రోజు గడ్డ మస్జిద్, బేపారి వీధి పెద్దలు,జమాత్ సభ్యులు వందలాదిగా వచ్చి అందరు కలసి చర్చించగా అందులో 30 మంది పేర్లలో కొన్ని మాత్రమే మావని అందులోని కొన్ని సంతకాలు మేము చేయలేదని అవి మావికావని తెలుపగ, జమాత్ సభ్యులు కొందరు తమ సంతకాలు ఫోర్జరి చేసినవని గమనించి స్థానిక పోలీస్ అధికారులకు సయ్యద్ తాహిర్ పీరా ఖాద్రి పై మరియు తప్పుడు నివేదిక ఇచ్చిన %ూఖ%. గౌస్ బాషా వక్ఫ్ ఇన్స్పెక్టర్ పై చట్ట పరమయిన చర్యలు తీసుకోవాలని వందలాది గా స్టేషన్ కు చేరుకొని కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.

## లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ గా నిజాముద్దీన్

**నంద్యాల, సేవా ప్రగతి, బేతంచెర్ల, ఆదోని క్లబ్బులతో కూడిన జోన్ కు చైర్మన్ గా నిజాముద్దీన్.లి**

**గత సంవత్సరం నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా చేసిన విశిష్ట సేవలను గుర్తించి జోనల్ చైర్మన్ గా నియమించిన లయన్స్ జిల్లా గవర్నర్ గోపాలకృష్ణలి**

**అభినందించిన ఆంధ్రప్రదేశ్ లయన్స్ క్లబ్ ల సమాఖ్య మాజీ చైర్మన్ ఏ.వి.ఆర్. ప్రసాద్, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ.**

**లయన్స్ క్లబ్ ల ద్వారా సేవల పరిధి విస్తృతం చేస్తాం: నిజాముద్దీన్**



నంద్యాల ప్రతినిధి:: జులై 30 (పల్లె వెలుగు) రాయలసీమ,నెల్లూరు జిల్లాలలో ఉన్న లయన్స్ క్లబ్ ల తో ఏర్పడిన 316 జె. జిల్లా గవర్నర్ ఇల్లూరి గోపాలకృష్ణ నంద్యాల లయన్స్ క్లబ్ కు చెందిన నిజాముద్దీన్ ను జోనల్ చైర్మన్ గా నియమించారు. గత సంవత్సరం నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా చేసిన విస్తృత సేవలు గుర్తించి నంద్యాల, నంద్యాల సేవా ప్రగతి, బేతంచర్ల, ఆదోని లయన్స్ క్లబ్బులతో కూడిన జోన్ కు నిజాముద్దీన్ ను చైర్మన్ గా ఎంపిక చేశారు. జోన్ లో ఉన్న క్లబ్బులలో సేవలను నిజాముద్దీన్ పర్యవేక్షించడం జరుగుతుంది. ఈ సందర్భంగా నిజాముద్దీన్ మాట్లాడుతూ జోన్ చైర్మన్ గా అవకాశం కల్పించిన లయన్స్ జిల్లా గవర్నర్ గోపాలకృష్ణ, నంద్యాల లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు ఏవిఆర్ ప్రసాద్, డాక్టర్ రవి కృష్ణ,డాక్టర్ సహదేవుడు లకు ధన్యవాదాలు తెలిపారు. జోన్ లో ఉన్న క్లబ్బులలో సేవలను విస్తృతం చేయడానికి కృషి చేస్తామన్నారు.

## ఓటరు జాబితాలో తప్పులను సరిదిద్దుకోవాలి. తాహసిల్దార్ విజయ శ్రీ.



శిరివెళ్ళ :- పల్లె వెలుగు మండల పరిధిలోని గ్రామాల లో ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు, తప్పులుంటే సవరించుకోవాలని మండల తహసిల్దార్ విజయశ్రీ పేర్కొ న్నారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ గ్రామ సచివాలయాల పరిధిలోని ఆయా గ్రామాల్లో సచివాలయాలలో ఓట్లలో జాబితాను ఇప్పటికే బిఎల్ఓ లకు అందించామన్నారు.

## రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వాహనాలపై చర్య తీసుకోవాలి

## బొలేరో బైక్ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందిన ఇద్దరు యువకులు



గూడూరు పల్లె వెలుగు జూలై 30 కర్నూలు జిల్లా గూడూరు మండలం వద్ద రోడ్ ప్రమాదం జరిగింది బొలెరో బైక్ ఢీకొని ఇద్దరు స్పాట్ లో మృతి చెందారు చనుగుండ్ల గ్రామానికి చెందిన శాంతి శివగా గుర్తింపు. ఇద్దరు కర్నూలు నుంచి చనుగుండ్ల గ్రామానికి వెళుతుండగా నరవాడ దగ్గర బొలెరో బైక్ ఢీ కొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి.

## విగ్రహ ప్రతిష్టాపనకు లక్ష రూపాయలు విరాళం

### టిడిపి సీనియర్ నాయకులు కొంకా ఉమాపతి నాయుడు.



ఆదోని పల్లె వెలుగు జూలై 30 ఆదోని మండలం కొత్తూరు గ్రామంలో శివాలయం లో గుంటి రంగస్వామి విగ్రహ ప్రతిష్ట చేయడం జరిగింది, ఆ విగ్రహ ప్రతిష్టకు మీనాక్షినాయుడు సోదరుడు కొంకా ఉమాపతి నాయుడు లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈరోజు గ్రామస్తులు ఆహ్వానం మేరకు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు విగ్రహ ప్రతిష్ట పూజలో పాల్గొని దర్శించుకోవడం జరిగింది.



# యూరియా కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు :జిల్లా కలెక్టర్

### చిట్యాల మండలంలో విస్తృత పర్యటన

**భూపాలపల్లి జూలై 30 పల్లె వెలుగు ప్రతినిధి:** యూరియా కొరత సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం చిట్యాల మండలంలో విస్తృతంగా పర్యటించి సహకార సంఘ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ఎరువుల దుకాణాలు, పశువుల ఆసుపత్రి, వడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్యాల మండలంలో సహకార సంఘాలు ద్వారా రైతులకు ఎరువులు విక్రయాలు చేయడానికి అవకాశం లేనందున ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయడానికి వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలు అందచేయాలని ఆదేశించారు. రైతుల అవసరాలకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.చిట్యాల మండలంలో యూరియా కొరత ఉందని మంగళవారం జరిగిన సమావేశంలో ఎందుకు చెప్పలేక పోయారని ఏఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కావాలంటే ఆర్గానిక్ ఎరువులు కొనాలని ఆంక్షలు పెడితే సహించొద్దని పోలీసు కేసులు నమోదు చేయాలని, ఇలాంటి చర్యలపై అధికారులు చర్యలు తీసుకోకపోతే అధికారులను సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు.

**ఎరువుల దుకాణాలు తనిఖీ** ఓడిసిఎంఎస్, ఆగ్రోస్, గ్రోమోర్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువుల దుకాణదారులు నిబంధనలు పాటించాలని అన్నారు. స్టాకు రిజిస్టర్లు, కొనుగోలు చేసిన రైతులకు ఇస్తున్న రసీదులు పరిశీలించారు. ఎరువుల స్టాకు వివరాల బోర్డులు, ధరలు పట్టికను పరిశీలించారు. పట్టా లేని రైతులకు ఆధార్ ఆధారంగా అవసరం మేరకు యూరియా ఇవ్వాలని సూచించారు. ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులను దారి మళ్లించినా, బ్లాక్ చేసినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుకు అవసరం మేర ఎంత ఎరువులు ఇస్తున్నారనే వివరాలు తప్పక నమోదు చేయాలని అన్నారు. రైతు సమస్యను ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ డిస్ ప్లే చేయాలని ఆదేశించారు. టాస్క్ ఫోర్స్ అధికారులు నిరంతరం ఎరువులు విత్తన దుకాణాలను తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఎరువుల ఎంత మేర పంటలకు వినియోగించాలో వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చిట్యాల తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు** ఈ సందర్భంగా భూ భారతి దరఖాస్తుల ప్రగతిని సమీక్షించి, విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. అనంతరం రికార్డు గదిని పరిశీలించిన కలెక్టర్, భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. కార్యాలయంలో సీజ్ చేసిన ఇసుక నిల్వలను పరిశీలించిన ఆయన, వాటిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలం ద్వారా విక్రయించాలని తహసీల్దార్ ను ఆదేశించారు. అధికారులు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే విధంగా కృషి చేయాలన్నారు.

**పశువుల ఆసుపత్రి తనిఖీ** జిల్లాలో పశుసంపద ఆరోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం చిట్యాల పశువుల ఆసుపత్రిని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల స్టాక్, వాక్సిన్ నిల్వలు, తదితర అంశాలను ఆయన పరిశీలించారు. పశువులకు అందించాల్సిన



టీకాలు (వాక్సిన్లు) సమయానికి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.

కలెక్టర్ మాట్లాడుతూ, పశువుల ఆరోగ్య పరిరక్షణతో పాటు రైతుల ఆర్థికాభివృద్ధి కూడా కొనసాగుతుందని పేర్కొన్నారు. అలాగే, అవసరమైన మందులు, టీకాలు అందుబాటులో ఉండేలా ముందస్తుగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను సూచించారు.

**ఒడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**

మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఒడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. స్టోర్, రక్త పరీక్ష గది, ఓపి రిజిస్టర్. పరిశీలించారు. జ్వరాలు ప్రబలిన ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాల నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి రోజు ఇంతమంది వైద్య సేవలకు వస్తున్నారని వైద్యుల ను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాలలో సహకార అధికారి వాలియా నాయక్, పశు సంవర్ధక శాఖ డిడి డా కుమార స్వామి, ఆర్డిఓ రవి, వ్యవసాయ శాఖ ఎడిఏ రమేష్, ఏవో శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి, పీఏసీఎస్ ఛైర్మన్ క్రాంతి కుమార్, తహసీల్దార్ ఇమామ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామదేవతలకు పూజలు



**భూపాలపల్లి జూలై 30 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శ్రావణమాసం బుధవారం పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా గ్రామ దేవతలకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం నైవేద్యాలు సమర్పించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, ఆలయ నిర్వాహకులు నాగపురి శ్రీనివాస్ గౌడ్,సభ్యులు రౌతు కిషోర్, రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ డబ్బులు కాజేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

### తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి డబ్బులు రికవరీ చెయ్యాలి

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్




**భూపాలపల్లి జూలై 30 పల్లె వెలుగు ప్రతినిధి**: చిట్యాల మండలం గుంటూరుపల్లి గ్రామ పంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులలో 40 లక్షల రూపాయల వరకు అవినీతి జరిగిందని సోషల్ ఆడిట్లో తేల్చడం జరిగింది.దీనికి సంబంధించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ మండల అధికారి స్థానిక పంచాయతీ కార్యదర్శి పూర్తి బాధ్యత వహిస్తూ ఎవరైతే అవినీతికి పాలు పడ్డారో వారి నుండి డబ్బులు రికవరీ చేసి వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.గత ఐదు సంవత్సరాల కాలంలో ఉపాధి హామీ పనులు ఆ గ్రామంలో ఎక్కడెక్కడ జరిగినవో సమగ్రమైన విచారణ చేసి జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని పూర్తిస్థాయిలో విచారణ చేసి అక్రమానికి పాల్పడిన ఎవరైనా వారి మీద తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని నిరుపేద ప్రజలకు అండగా నిలబడి వారు కష్టపడి పని చేసిన వారికి వారి అకౌంట్లో డబ్బులు జమ చేయాలి అని అన్నారు సమగ్ర విచారణ జరగకపోతే చర్యలుతీసుకోకపోతే ఆ గ్రామ ప్రజలను సమీకరించి ఆందోళనకు సిద్ధం చేస్తామని తెలిపారు. ఐసా జిల్లా కార్యదర్శి శిలపాక నరేష్,రాజు పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకె దక్కుతుంది



**భూపాలపల్లి జూలై 30 పల్లె వెలుగు ప్రతినిధి:** భూపాలపల్లి మాజీ శాసనసభ్యుడు గండ్ర వెంకటరమణారెడ్డి- జ్యోతి మంగళవారం గణపురం మండల కేంద్రంలోని పాఠశాలలో విస్తృత పర్యటనలు చేసి ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేయడం విడ్డూరంగా ఉంది అన్నారు.గడిచిన 10 సంవత్సరాలు బి ఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది కదా అప్పుడు గుర్తుకు రాలేదా పాఠశాలల మీద వీరి ప్రేమ.గడిచిన 10 సంవత్సరాలలో మండల కేంద్రంలో ఒక ఎంఈఓ ను కూడా నియమించలేదు.పిల్లలకు ఎటువంటి కాస్మోటిక్ చార్జీలు, మెస్ చార్జీలు ఇవ్వలేదు.పాఠ్య పుస్తకలు మరియు ఏక రూప దుస్తువులను ఇవ్వలేదు.వారు తినే భోజనాన్ని ఒక్కరోజు ఎలా ఉంది అని అడిగిన పాపాన పోయిన నాధుడే లేడు. ఇప్పుడు మా నాయకుడు భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు అభివృద్ధిని చూసి ఓర్వలేక. ఏ అంశాల మీద మాట్లాడాలో తెలవక పాఠశాలల చుట్టూ తిరుగుతూ మొసలి కన్నీరు కారుస్తున్నారు.మీరు శాసనసభ్యులుగా ఉన్నప్పుడు నిర్మించిన పాఠశాలను ఏ రోజైన తనిఖీ చేశారా. మీ నాయకులైన తనిఖీ చేశారా. కనీసం పాఠశాలలో ఖాళీలు ఉన్నటువంటి పోస్టులను ఏ రోజైన భర్తీ చేశారా.హాస్టల్లో స్కావేందర్స్ పోస్ట్ లను నియమించాలని జ్ఞానం కూడా లేకుండా మీరు మీ నాయకులు మాట్లాడుతున్నారా అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థను ప్రతిష్ట చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కంకణం కట్టుకొని విద్య వ్యవస్థలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ విద్యార్థులను ఉన్నత స్థాయిలకు ఎదిగేలా చేయాలని దృఢ సంకల్పంతో, మా నాయకుడు కృషి చేస్తున్నాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్. కో ఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరు శ్రీనివాస్. మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ. వైస్ ఎంపీపీ విడుదలైన అశోక్. మాజీ సర్పంచ్ నారగని దేవేందర్ గౌడ్. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ. మండల అధికార ప్రతినిధి మామిళ్ల మల్లికార్జున గౌడ్.వార్డ్ మెంబర్ గంధం ఓధాకర్. సీనియర్ నాయకులు బాల్య కుమార్. పూదరి రవి. ఎస్కే జానీ. దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్ల కు బైపాస్ మంజూరు చేయండి

### ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికీ కలిసిన ఎంపీ డీకే. అరుణ



**పల్లె వెలుగు న్యూస్** జడ్చర్ల కొత్తగా బైపాస్ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి వినతులు

కేంద్ర మంత్రిని కలిసిన వారిలో %వీూ% అరుణమ్మతో పాటు ఎమ్మెల్యేలు యెన్నం, అనిరుద్ రెడ్డి మహబూబ్ నగర్ గుండా వెళ్లే జాతీయ రహదారి 167 నుంచి జాతీయ రహదారి 44 ని కలుపుతూ.. తిరిగి 167 కు అనుసంధానం అయ్యేలా జడ్చర్ల చుట్టూ బై పాస్ రోడ్డు నిర్మించాలని వినతులు వాహనాల రద్దీ నేపథ్యంలో జడ్చర్ల, పట్టణ ప్రజల ఇబ్బందులను కేంద్ర మంత్రికి వివరించిన ఎంపీ డీకే. అరుణ బైపాస్ ఏర్పాటుచేయాల్సిన అవసరం ఆవశ్యకతను కేంద్ర మంత్రి గడ్కరి గారికి వివరించిన ఎంపీ డీకే. అరుణ, ఎమ్మెల్యే లు. అలాగే మహబూబ్ నగర్ బై పాస్ రోడ్డు నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఎంపీ అరుణమ్మ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన కేంద్ర రోడ్డు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరి

## మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి పాపిశెట్టి శ్వేత రాము



**ఆమనగల్ జులై 30 (పల్లె వెలుగు దినపత్రిక)** మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి శ్వేత రాము అన్నారు. బుధవారం పట్టణ కేంద్రానికి చెందిన పద్మ భాస్కర్ దంపతుల నూతన కంప్యూటరైజ్డ్ ఎంబ్రాయిడరీ మరియు మగ్గం వర్క్స్ నూతన షాపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాపిశెట్టి శ్వేత రాము మాట్లాడుతూ మహిళలు స్వయం కృషితో తమ కాళ్లపై తాము నిలబడి ఆర్థికంగా ఎదిగి ఇతరులకు ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయాలన్నారు. మహిళలు ఉన్నతమైన లక్ష్యం వైపు దృష్టి సారించాలన్నారు. నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా వ్యాపార, ఉద్యోగాల్లో సత్తా చాటుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బైకని యాదమ్మ శ్రీశైలం యాదవ్, పూల శ్రీను, పూసల భాస్కర్, శ్రీను నాయక్, తారా సింగ్ నాయక్, భూపతి రెడ్డి, మీసాల రమేష్, ఆనంద్, మీసాల గోపి తదితరులు పాల్గొన్నారు.

## బూత్ కమిటీ సమీక్ష సమావేశం



**అచ్చంపేట జులై 30 (పల్లె వెలుగు దినపత్రిక)** అచ్చంపేట మండలంలోని బొమ్మన్ పల్లి గ్రామంలో నిన్న సాయంత్రం ఎంపిటిసి జడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బిజెపి పోలింగ్ బూత్ కార్యకర్తలతో బూత్ కమిటీ సమీక్ష నిర్వహించడం జరిగింది అలాగే మండలంలో %ఎజ్ూఎ% స్థానాలు అన్ని చోట్ల పోటీ చేస్థామని అన్నారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షురాలు జ్యోతి గారు బిజెపి మాజీ మండల అధ్యక్షుడు వరికుప్పల ఆంజనేయులు గారు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పొలం అంజనేయులు గారు, శక్తి కేంద్ర ఇన్చార్జి వడ్లకొండ గణేష్ గారు, సలేశ్వరం గారు కనకటి నాగయ్య గారు పంగ బాలస్వామి గారు మరియు పొలింగ్ బూత్ అధ్యక్షులు పోలింగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ పాఠశాలలో 31న ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషన్లు

**వెల్దండ జూలై 30 (పల్లవి దినపత్రిక)** వెల్దండ మండల కేంద్రంలో రెసిడెన్షియల్ పాఠశాలలో ఇంటర్మీడియట్లో ఎంపీసీ బైపీసీ గ్రూపులలో మిగిలిపోయిన సీట్ల గాను ఈనెల 31న స్పాట్ అడ్మిషన్లు రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ స్వర్ణ రత్నం పేర్కొన్నారు మండల కేంద్రంలోని రెసిడెన్షియల్ పాఠశాల లో ఆమె ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి ఒంటిగంట వరకు గురుకుల పాఠశాల వద్ద విద్యార్థుల పేర్లను నమోదు చేయించుకోవాలని స్పాట్ అడ్మిషన్ల కోసం విద్యార్థులకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో రావాలని తెలిపారు



## యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు

### - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**భూపాలపల్లి జూలై 30 పల్లె వెలుగు ప్రతినిధి:** యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఉపాధి కల్పన మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ ప్రాంత నియోజకవర్గ కేంద్రాల్లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను(ఏటీసీ) ఏర్పాటు చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలను స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి సందర్శించారు.ఎమ్మెల్యేకు కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పూల బొకే ఇచ్చి శాలువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం రూ.42.64 కోట్లతో కొత్తగా ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ)ఏర్పాట్లను పరిశీలించారు. ఈ ఏటీసీలో రెండేళ్ల కాల పరిమితి కలిగిన ఆరు అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు ఉన్నట్లు తెలిపారు. పదో తరగతి పాస్ అయిన భూపాలపల్లి నియోజకవర్గ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియాగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో కోర్సుల వివరాలని ఎమ్మెల్యే తెలిపారు. ఏడాది కోర్సులు మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, పార్టిషన్ యూజింగ్ అడ్వాన్స్డ టూల్స్ ఉన్నాయని తెలిపారు.అదేవిధంగా, రెండేళ్ల కాలపరిమితితో ఉన్న కోర్సులు బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్, అడ్వాన్సుడ్ సిఎంసి మిషన్ టెక్నీషియన్ మరియు మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ పురుషులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. మొత్తం 102 సీట్లు ఉన్నాయని, నియోజకవర్గం విద్యార్థులు ఇటి అవకాశాన్ని సద్వినియాగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అంతకుముందు ఉదయం మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో కోర్సుల వివరాలను తెలిపే గోడపత్రికని ఆవిష్కరించారు.



# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం...



ములుగు జిల్లా ప్రతినిధి జులై 30 (పల్లె వెలుగు న్యూస్) మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి.. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %ఛ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవ పెద్దలు పైడకుల అశోకన్న గారి ఆదేశాల మేరకు... బుధవారం రోజున మంగపేట మండలం లోని చింతకుంట గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు మద్దెల ప్రవీణ్ గారి అమ్మగారు లక్ష్మి గారు ఇటీవల తీవ్ర జ్వరం తో హన్మకొండ లోని ప్రవేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతూ స్వర్గస్థులు అవ్వగా వారి నివాస%శీ% వద్ద కు వెళ్లి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %ఛ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ శ్రీ కుంజా సూర్యన్న గారి చొరవ తో రేపు జరగనున్న దశదిన కర్మలకు గాను 30,000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని వేళలా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని భరోసా నిచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమం లో.... మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలన్న, మాజీ ఎంపీటీసీ కొమరం సారయ్య,మండల యువజన కాంగ్రెస్ నాయకులు.. ఎడ్ల నరేష్, కబ్బాక లక్ష్మన్, మూగల చంటి,%శ్రీజూ% కిరణ్, మురళి, మనోజ్, జిల్లా, మండల, గ్రామ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు....

## మున్సిపల్ కార్మికుల యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



28.పల్లె వెలుగు దినపత్రిక దమ్మాయిగూడ: దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బుధవారం మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ సీఐటీయు జిల్లా కమిటీ నాయకుడు బంగారు నర్సింగరావు ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం జరిపి మొదటి మహాసభను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రజాతంత్ర ఉద్యమ నాయకురాలు కామ్రేడ్ వినోద హాజరయ్యారు. ఈ సందర్బంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బంగారు నర్సింగరావు, ఉపాధ్యక్షులుగా డప్పు కృష్ణ, చెన్నూరు కృష్ణ, ముక్కెర కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గడ్డం వెంకటేష్, సహాయకార్యదర్శులుగా కే. అశ్విని, కే.లావణ్య, ఎం.రాజేశ్వరి, సంయుక్త కార్యదర్శులుగా ఎడ్ల రాములు, బి.వెంకటేష్, ఎం. యాదమ్మ, డి.మాతమ్మ, జి. లక్ష్మి, వీరేష్, కోశాధికారిగా మోత్కుపల్లి రాములమ్మ, కమిటీ సభ్యులుగా ఎన్.సుధాకర్, ఎం.యాదగిరి, కే.రాజు, బి.సుధాకర్, జి.నర్సింగరావు, ప్రకాష్, దేవేందర్, మల్లేష్, రాణి, ప్రభాకర్, నాగరాజు, పరశురాం, శశిరేఖ, భారతి, శ్యామల ఎన్నికయ్యారు. అనంతరం కామ్రేడ్ వినోద మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి సీఐటీయు నిరంతరం ఆందోళన పోరాటాలను నిర్వహిస్తుందన్నారు. సిఐటియును బలోపేతం చేయాలన్నారు. అనంతరం సీఐటీయు కీసర మండల నాయకులు చింతకింది అశోక్ మాట్లాడుతూ.. కేంద్రం ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలనీ, కార్మిక హక్కులను కాపాడి, చట్టాలను సక్రమంగా అమలు చేయాలన్నారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలు, డిమాండ్ల పరిష్కారం కోసం సీఐటీయూ కృషి చేస్తుందనన్నారు. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సీఐటీయు) నిర్వహించి ఆందోళన పోరాటంలో కార్మికులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

### మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ముదిరాజ్



జూలై 30. పల్లె వెలుగు. , దమ్మాయిగూడ: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేత రాజు ముదిరాజ్ అన్నారు. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో వంశరాజ్ మల్లేష్ ఆధ్వర్యంలో ఎల్లమ్మ ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో పూజించారు. వార్షికోత్సవ వేడుకల్లో ఈగ శ్వేత రాజు ముదిరాజ్ హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. భక్తుల పాలిట కొంగుబంగారంగా ఎల్లమ్మ తల్లి నిలిచిందన్నారు. అనంతరం వారిని ఆలయ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్జికె డెవలప్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ మంగళంపురి వెంకటేష్, ఆర్జీకే కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, ఆర్జికె డెవలప్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఈగ రాజు ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గంగయ్య, ఆర్గనైజర్ సెక్రెటరీ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో తప్పులను సరిదిద్దుకోవాలి.

సిరివెళ్ల పల్లె వెలుగు. సిరివెళ్లమండల పరిధిలోని గ్రామాల లో ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు, తప్పులుంటే సవరించుకోవాలని మండల తహసిల్దార్ విజయశ్రీ పేర్కొ న్నారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ గ్రామ సచివాలయాల పరిధిలోని ఆయా గ్రామాల్లో సచివాలయాలలో ఓట్లలో జాబితాను ఇప్పటికే బిఎల్ఓ లకు అందించామన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తాం

### ప్రజా పాలనలో ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు



మాడుగుల జులై 30 పల్లె వెలుగు దినపత్రిక మాడ్గుల మండలం రైతువేదిక లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఆహార భద్రత కార్డులు ఎం ఆర్ ఓ, ఎంపీడీవో, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి గారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 18 నెలలలోనే అమలు చేస్తున్నమని,మిగతా పథకాలను కూడా అమలు చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించి ప్రజలకు రేషన్ కార్డులు,ఇండ్లు ఇవ్వకుండా మోసం చేసిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమం,అభివృద్ధి పేరుతో పేదలకు పథకాలు అందచేస్తున్నామని అన్నారు. మాడ్గుల మండలానికి 670 నూతన రేషన్ కార్డులు 2300 పునరుద్ధరణ రేషన్ కార్డులు 10 మందికి కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్ లు మంజూరు అయింది అన్నారు. ప్రజా ప్రభుత్వం పేదల కోసం రేషన్ కార్డులు పంపిణీతో పాటు వారికి సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం చేబడుతున్నాం. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 9 రోజులలోనే 9000 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేశాం. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మాజీ ఎంపీపీ,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,యూత్ కాంగ్రెస్ నాయకులు, %చీూఖ×% నాయకులు, మహిళలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి వరుస ఫుడ్ పాయిజన్ లకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి - బిఎస్పీ



నాగర్ కర్నూల్ పల్లె వెలుగు దినపత్రిక బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో ఉయ్యాలవాడలో గల మహాత్మా జ్యోతిభాపూలే బాలికల గురుకుల పాఠశాల సందర్శనకు వెళ్ళడం జరిగింది. ఐతే ప్రిన్సిపాల్ పాఠశాల సందర్శనకు అనుమతి లేదని గేట్ తాళం వేయించారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పృధ్వీరాజ్, జిల్లా ఇంచార్జ్ బీసమోళ్ళ యోసేఫ్, జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్, నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ లు మాట్లాడుతూ రాష్ట్రములోనీ సంక్షేమ గురుకులాల్లో జరుగుతున్న వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలకు సీఎం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు. విద్యాశాఖకు మంత్రి లేకుండా పాలన కొనసాగిస్తున్న రాష్ట్రం తెలంగాణనే అనీ ఎద్దేవా చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాల్లో కొన్ని రోజుల వ్యవధిలోనే పెద్దకొత్తపల్లి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో, నేడు మహాత్మా జ్యోతిభాపూలే పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరగడాన్ని బిఎస్పీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందనీ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మరియు 4 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు సంక్షేమ గురుకులాల జిల్లా అధికారులతో, ప్రిన్సిపాల్స్ తో మీటింగ్ చేసి ఫుడ్ పాయిజన్ లు జరగకుండా కఠినమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అట్లాగే ప్రభుత్వ వైఖరి కూడా బిఎస్పీ పార్టీ పట్ల సరిగ్గా లేదని విమర్శించారు. నిన్న అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీజేపీ, బిఆర్ఎస్ పార్టీ వాళ్ళు పాఠశాలను సందర్శిస్తే లేని రూల్స్ - బిఎస్పీ పార్టీకి ఎందుకూ అనీ ప్రశ్నించారు. బిఎస్పీ పార్టీ బహుజనుల సంక్షేమం కోసం, బహుజన విద్యార్థుల సంక్షేమం కోసం గల్లి నుండి ఢిల్లీ దాకా పోరాడుతుందని అన్నారు. అలాంటి బిఎస్పీ పార్టీకి గురుకుల పాఠశాల సందర్శన లేకపోవడం శోచనీయం అన్నారు. కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు ఆధిపత్య కులాల వారివనీ, వారి పిల్లలు యి పాఠశాలల్లో చదవడం లేదని ఆరోపించారు. బహుజనుల పిల్లలు ఉన్న పాఠశాలల్లోకి బహుజనుల పార్టీని అనుమతించక పోవడాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. బహుజన విద్యార్థులకు మెరుగైన విద్యా, వైద్యం అందే వరకూ బిఎస్పీ పార్టీ పోరాటాన్ని ఆపదని స్పష్టం చేశారు. అవసరం ఐతే 4 నియోజకవర్గాల ఎంఎల్ఏ క్యాంప్ ఆఫీస్ ల ముట్టడి కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఇ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ సి.కళ్యాణ్, జిల్లా కోశాధికారి దాస్, అచ్చంపేట అసెంబ్లీ ఇంచార్జ్ కృపానందం, అసెంబ్లీ కమిటీ ఉపాధ్యక్షులు పరుశరామ్, కోశాధికారి భాస్కర్, మండలాల అధ్యక్షులు బర్ల రాజు, రాంచందర్, నాయకులు శంకర్, శివకృష్ణ, శ్రీను, %దీఎఖీ% జిల్లా కన్వీనర్ వెంకటేష్, బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు సాయిబాబు, డివిజన్ అధ్యక్షులు రాంచందర్ లు పాల్గొన్నారు.

## శ్రీరాఘవేంద్రస్వామి మఠం నాడు.... నేడు.

### -అపురూప శిల్ప కళాసంపద

### శ్రీమఠం సొంతం. -ఊహకందని పరమపూజ్య

### పూర్వపీఠాధిపతుల విగ్రహాలు.

మంత్రాలయం జూలై30 పల్లె వెలుగు. యుగపుషుడు శ్రీరాఘవేంద్ర స్వామి మహిమలు వర్ణనాతీతం. గతంలో సాదారణంగా ఉన్న శ్రీవారి శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థుల నేతృత్వంలో అపురూప శిల్పకళావైభవంతో అలరారుతోంది. శ్రీమఠం ముందు కారిడార్ శ్రీమఠం పూర్వ పీఠాధిపతుల విగ్రహాలతో అలరారుతోంది వైకుంఠ ద్వారపాకుడైన శంకుకర్ణుడు బ్రహ్మదేవుని శాపవశాన కలియుగంలో మానవరూపంలో శ్రీరాఘవేంద్ర స్వామిగా అవతరించారని శ్రీమఠం చరిత్ర తెలుపుతోంది. స్వామి మహిమలకు ఆకర్శితులైన భక్తులు శ్రీరాఘవేంద్రస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకొంటున్నారు. స్వామి మహిమలకు అనుగుణంగా భక్తుల సంఖ్య తారాస్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థుల సారథ్యంలో శ్రీరాఘవేంద్ర స్వామి మఠం సరికొత్త హంగులతోనయనాందకరంగా రూపుదిద్దుకొని దేశవిదేశాల భక్తులను ఆకట్టుకుంటోంది. శ్రీమఠంలోపల బయట భక్తజనసందోహం ఊహాతీతం. శ్రీమఠం లోపలి, బయటి కారిడార్లు భక్తుల రాకతో ఇసుకేస్తే రాలనంత స్థాయికి శ్రీమఠం చేరింది. స్వామివారి బృందావన దర్శనానికి కనీసం గంటల సమయం పడుతుంది. శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్ర తీర్థుల నేతృత్వంలో శ్రీమఠం సరికొత్త హంగులతో అలరారుతోంది. శ్రీరాఘవేంద్రస్వామిబృందావన దర్శనానికి సుదూరప్రాంతాల నుండి, దేశ విదేశాల భక్తుల తాకిడి అనూహ్యంగా కొనసాగుతోంది. భక్తులకు శ్రీమఠం అన్నపూర్ణ భోజన శాలలో భక్తులకు ఉచిత భోజన వసతి కొనసాగుతోంది. శ్రీరాఘవేంద్రస్వామిని దర్శంచుకొనేందుకు వచ్చే భక్తుల తాకిడి అనూహ్యం.

# గత 15 సంవత్సరాల నుండి ప్రజల మధ్యలో ఉంటూ ప్రజాసేవకై పనిచేస్తున్న నడిగోటి రాము

### -నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవం



మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి జులై 30 జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండలానికి చెందిన నడిగోటి రాము అందరిలో ఒకడిగా తనకంటూ ఒక ప్రత్యేకతను రుపొందించుకున్న అందరివాడిలా ప్రజలకు సేవ చేస్తున్నాడు. ఈ క్రమంలో పుట్టిన ఊరికి..కనిపెంచిన తల్లిదండ్రులకు..విద్య నేర్పిన గురువులకు..తోటి స్నేహితులకు సహాయం చేసే గుణంలో ఆయనకు ఆయనే సాటి..ఆయనకు రారు ఎవరు పోటీ అనే నానుడి మొగుళ్ళపల్లి మండలంలోని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. కాగా నడిగోటి రాము జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన నడిగోటి సుగుణ-రాజయ్య దంపతులకు జన్మించిన ఆయన విద్యాభ్యాసం డిగ్రీ వరకు పూర్తి చేశారు. చిన్నప్పటినుంచే జాతీయ భావాలతో విద్యార్థి దశలోనే అనేకమందికి సహాయ సహకారాలు అందించేవాడు. తాను పుట్టిన కులానికి సేవ చేయాలనే 2017 సంవత్సరంలో నాయి బ్రాహ్మణ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షుడిగా పోటీ చేయగా..ఆయనను నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ పదవిలో నడిగోటి రాము 9 సంవత్సరాలు కులానికి సేవ చేస్తూనే..ప్రజా జీవితానికి అంకితమయ్యాడు. ఈ క్రమంలో 2025 సంవత్సరంలో ఆయనను నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన నడిగో టి రాము మాట్లాడుతూ. తన నియామకానికి సహకరించిన అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా కులం బలోపేతానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తా నన్నారు , తన నియామకానికి సహకరించిన కుల పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. తన తండ్రి ఆశయ సాధన కోసం దృఢ సంకల్పంతో ఆయన చూపిన మార్గంలో కుల సంఘానికి విశేష కృషి చేస్తున్నారు. అనంతరం నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన నడిగోటి రామును భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి క్యాంప్ ఆఫీసులో తనను శాలువాతో ఘనంగా సత్కరించి..స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ జిల్లా నాయకులు కమిటీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం



వెల్దండ జులై 30 పల్లె వెలుగు దినపత్రిక భక్తిశ్రద్ధలతో, శాస్త్రోక్తంగా, విశేషంగా నిర్వహించనున్న ఈ మహెూత్సవం రేపు 31వ తారీఖు బుధవారం నాడు కుందారం తండాలో ఘనంగా జరుగనుంది. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకొని మండలంలోని గౌరవనీయ పత్రికా మిత్రులు, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, గ్రామ పెద్దలు మరియు భక్తజనులు అందరూ విచ్చేసి, శ్రీ వీర ఆంజనేయ స్వామి వారి కృపాశీర్వాదాలను పొందవలసిందిగా ఆత్మీయ ఆహ్వానం తెలియజేస్తున్నాము. మీ ఆశీస్సులు, ఉత్సాహపూరిత పాల్గొనటం ద్వారా ఈ మహెూత్సవం మరింత వైభవంగా నిర్వహించగలుగుతాం

## నేరేడ్మెట్ పోలీస్ ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్కి, సబ్ ఇన్స్పెక్టర్లకు అభినందనలు తెలిపిన. కాంగ్రెస్ నాయకులు.



మల్కాజ్ గిరి నంది పత్రిక 30: మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలో ఉన్న 136 137 డివిజనులకు గల యూత్ కాంగ్రెస్ నాయకులు నేడు నేరేడ్మెట్ ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్తో పాటు సబ్ ఇన్స్పెక్టర్లైన చంద్రశేఖర్, శ్రీనివాస్, అవినాష్, సైదులును ఘనంగా సన్మానించడం జరిగినది. వివరాల్లోకి వెళితే 136 డివిజన్ కాంగ్రెస్ నాయకుడు సాయి నరేష్ మరియు 137 డివిజన్ కాంగ్రెస్ నాయకుడు చేకొండ నరేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారంగా గత వారంలో 136 మరియు 137 డివిజన్లో పరిధిలో ఉన్న దేవాలయాలలో బోనాల పండుగ జరుపుకున్న డివిజన్ వాసులందరికీ ఎటువంటి ఆటంకాలు రాకుండా పోలీసు వారు గస్తి కాచరణి అదేవిధంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు కలిగించటం దొర్లకుండా గట్టి బందోబస్తుని పోలీస్ వాళ్లు ఏర్పాటు చేయటం హర్షనీయమని, అందుకుగాను నేడు ఇరు డివిజన్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు సంయుక్తంగా ఇన్స్పెక్టర్కి మరియు సబ్ ఇన్స్పెక్టర్లకు శాలువాలు కప్పి మిఠాయిలు పంచి పెట్టి ఆనందాన్ని పంచుకున్నారు. పాల్గొన్నవారు సాయి నరేష్, చేకొండ నరేష్ బాబు, పవన్, నితిన్, అరుణ్, సుధీర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## అహెూబిలం లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న: జైళ్ళ శాఖ డిజిపి అంజనీ కుమార్

ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 30 పల్లె వెలుగు. ప్రముఖ పుణ్య క్షేత్రమైన అహెూబిలంలో బుధవారం ఏపీ జైలు శాఖ డిజిపి అంజనీ కుమార్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు కిడాంబి వేణుగోపాలన్ స్వామి మరియు అర్చకులు, ఆళ్లగడ్డ రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి, ఎస్సై వరప్రసాద్,పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం జైలు శాఖ డిజిపి అంజనీ కుమార్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు కట్టించే బాధ్యత నాది

**- ఎమ్మెల్యే శ్రీ లినేనావత్ బాలు నాయక్**

డిండి జూలై 30 పల్లె వెలుగు దినపత్రిక మండల కేంద్రంలోని %వాా=% ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన రేషన్ కార్డులను అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు. డిండి రిజర్వాయర్ నుండి ఆయకట్టుకు సాగునీరు రైతులతో కలిసి విడుదల చేయడం జరిగింది. డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, మోడల్ స్కూల్ మరియు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.... 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు పంపిణీ చేసి, కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం భారతదేశ చరిత్రలోనే ఒక రికార్డు. ఒక దేవరకొండ నియోజకవర్గంలోనే కొత్తగా 11736 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషించదగిన అంశం. ప్రతి సెంటు గుంటకు సాగునీరు అందిస్తామని అన్నారు. చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గారు అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది డిండి రిజర్వాయర్ నుంచి ఆయకట్టుకు సకాలంలో సాగు నీటిని అందిస్తున్నామన్నారు. రైతులు సమన్వయంతో వ్యవహరిస్తూ సాగు నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, వ్యవసాయానికి అన్ని విధాలుగా అండగా ఉంటోందన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేద విద్యార్థి అంతర్జాతీయ ప్రమాణాలతో ఉత్తమ విద్య పొందాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా



ప్రారంభించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం కొనసాగుతుంది. విద్యార్థుల ఆశయాలు, యువత భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పలు విద్యా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంది. రెసిడెన్షియల్ స్కూల్‌లలో డైట్ ఛార్జీలను 40% పెంచి ఉత్తమ పోషణ మెనూను అమలు చేస్తున్నాం. భావ స్వేచ్ఛకు మా ప్రభుత్వం పూర్తి గౌరవం ఇస్తుంది. అభివృద్ధికి విద్యే మార్గం. అంతర్జాతీయ పోటీకి తగినట్లుగా ఇంగ్లీష్ మీడియం విద్యా అవకాశాలను విస్తరిస్తున్నాం. యూనివర్సిటీలలో అవసరమైన సదుపాయాల కోసం, ఓపెన్ ఆడిటోరియంలాంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తోంది. విద్యా రంగంలో సమూల మార్పు కోసం మా ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోంది. యువత భవిష్యత్తు వెలుగులు నింపే దిశగా ప్రతి అడుగూ ప్రగతికి చిహ్నంగా మారుతుంది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ,మండల పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు,%చీూఖ×% నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి నిసార్ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టిన జీఎస్ఎల్వీ - ఎఫ్ 16



ప్రయోగం విజయవంతమైన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (%×ూ=ూ%) శాస్త్రవేత్తలను అభినందించారు. ఈ విజయం భారత అంతరిక్ష పరిశోధన ప్రయాణంలో కీలకమైన మైలురాయిగా నిలిచిపోతుందని సీఎం గారు అన్నారు. అమెరికాకు చెందిన నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (%చీూూూ%) సహకారంతో చేపట్టిన ఈ మిషన్ విజయం అంతరిక్ష పరిశోధన చరిత్రలో మహత్తరమైన ఘట్టమని ముఖ్యమంత్రి గారు వ్యాఖ్యానించారు. "ఇస్రో, నాసా సంయుక్తంగా చేపట్టిన ఎర్త్ అబ్జర్వేషన్ మిషన్ %-% నాసా-ఇస్రో సింథటిక్ అపెర్చర్ రాడార్ (%చీ×ూూ=%) ఉపగ్రహాన్ని మోసుకెళ్ళిన %+ూూ-ఖీ%16 ప్రయోగం చరిత్రాత్మక పురోగతికి నిదర్శనం" అని పేర్కొన్నారు. నిసార్ ఎర్త్ అబ్జర్వేషన్ మిషన్ అంతర్జాతీయ శాస్త్రీయ సహకారంలో ముందడుగు అని, ఇందులో భారతీయ శాస్త్రవేత్తల పనితీరు గర్వకారణమని ముఖ్యమంత్రి గారు కొనియాడారు.

# ఆదర్శ ప్రొఫెసర్ చిలుకూరు శాంతమ్మ ఔన్నత్యం.

మంత్రాలయం జూలై30(పల్లె వెలుగు. ప్రతినిధి) ప్రొఫెసర్ శాంతమ్మ!93 ఏళ్ల వయసులోనూ మొక్కవోని దీక్షతో రోజూ రానూపోనూ 140 కిలోమీటర్లు ప్రయాణం చేస్తూ విద్యార్థులకు ఫిజిక్స్ పాఠాలు చెబుతున్నారు. కాలం ఎంతో విలువైనదని. దానిని ఎప్పుడూ, ఎవరూ వృథా చేయకూడదని చెబుతున్న ఆమె పేరు ప్రొఫెసర్ చిలుకూరి శాంతమ్మ. పంచే కొద్దీ జ్ఞానం పెరుగు తుందని నమ్మే శాంతమ్మ గురించి తెలుసు కోవాలని ప్రయత్నించగా విజయనగరం జిల్లా సెంచూరియన్ యూనివర్శిటీలో రెండు ఊత కర్రల సాయంతో నడుస్తూ, విద్యార్థులకు భౌతిక శాస్త్ర పాఠాలు బోధిస్తూ కనిపించారు ఆమె. వయసు మీదపడిందనే సంకోచం ఏమాత్రం ఆమెలో కనిపించలేదు. ఈవయస్సు లోనూ సంపూర్ణ ఆరోగ్యంతో అధ్యాపకురాలిగాసేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న శాంతమ్మ తన జీవన ప్రయాణం గురించి చెప్పిన వివరాలు ఆమెమాటల్లోనే మాస్వస్థలం కృష్ణాజిల్లా మచిలీపట్నం..1929 మార్చి 8న జన్మించాను. నాతండ్రి సీతారామయ్య, న్యాయ వ్యవస్థలో పనిచేసేవారు. నేను ఐదు నెలల పసికందుగా ఉన్నప్పుడే ఆయన మా నుంచి దూరమయ్యారు. మా అమ్మ వనజాక్షమ్మ మాత్రం 104 ఏళ్లు జీవించారు. రాజమండ్రి, మదనపల్లి ప్రాంతాల్లో నా పాఠశాల విద్యాభ్యాసం గడిచింది. విశాఖపట్నం మద్రాసు రాష్ట్రంలో ఉన్నప్పుడు ఏవీఎన్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివాను.అప్పుడే మహారాజా విక్రమ్ దేవ్ వర్మ నుండి భౌతిక శాస్త్రంలో బంగారు పతకాన్ని అందుకున్నాను. ఫిజిక్స్ అంటే అంత ఇష్టం. అందులోనే బీఎస్సీ ఆనర్స్ చేశాను. ఆంధ్రా యూనివర్సిటీ నుండి మైక్రోవేవ్, స్పెక్ట్రో స్కోపీలో పీహెచ్‌డీకి సమానమైన డీఎస్సీ పూర్తి చేసి, ఆ తర్వాత 1956లో ఆంధ్రా యూనివర్సిటీలోని కాలేజ్ ఆఫ్ సైన్స్‌లో ఫిజిక్స్ లెక్చరర్‌గా చేరాను. లెక్చరర్ నుండి ప్రొఫెసర్, ఇన్వెస్టిగేటర్, రీడర్ వరకూ అనేక బాధ్యతలు నిర్వర్తించాను. ఇవన్నీ చేసే సరికి తెలియ కుండానే 60 ఏళ్ల వచ్చేశాయి. 1989లో తప్పనిసరై పదవీ విరమణ చేశాను. పిల్లలకు ఇంకా పాఠాలు చెప్పాలని అనిపించింది. మళ్లీ ఆంధ్రా యూనివర్సిటీలో గౌరవ అధ్యాపకురాలిగా చేరాను. అక్కడే ఆరేళ్లు గడిచిపోయింది. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి వివిధ కేంద్ర ప్రభుత్వ విభాగాలలో పరిశోధనాత్మక ఇన్‌ఛార్జ్‌గా కూడా పనిచేశాను. పాఠాలు భోదిస్తూ వృత్తిలో భాగంగా చాలా దేశాలు వెళ్లొచ్చాను. యూఎస్, బ్రిటన్,



కెనడా, స్పెయిన్‌తో సహా అనేక దేశాల్లో జరిగిన సమావేశాలకుహాజరయ్యాను. అటామిక్ స్పెక్ట్రోస్కోపీ, మాలిక్యులర్ స్పెక్ట్రోస్కోపీకి సంబంధించిన అంశాలపై చేసిన విశ్లేషణ 2016లో వెటరన్ సైంటిస్ట్ క్లాస్‌లో అనేక అవార్డులతో పాటు బంగారు పతకాన్ని సాధించిపెట్టింది. 12 మంది విద్యార్థులు నా పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. నాభర్త చిలుకూరి సుబ్రహ్మణ్య శాస్త్రి కొన్నేళ్ల క్రితం చని పోయారు. మూడేళ్లు ఆయన మంచంపైనే ఉన్నారు. అంతకు ముందు వరకూ రోజూ నన్ను ఎక్కడికైనా ఆయనే తీసుకువెళ్లేవారు. ఆయన తెలుగు ప్రొఫెసర్ కావడంతో నాకు ఉపనిషత్తుల గురించి బోధించేవారు.ఆయన వల్లనేమో పురాణాలు, వేదాలు, ఉపనిషత్తులపై కూడా ఆసక్తి ఏర్పడింది. భగవద్గీత శ్లోకాలను ఆంగ్లంలోకి అనువాదం చేసి భగవద్గీత ది డివైన్ డైరెక్టివ్ అనే పుస్తకాన్ని రచించే వరకూ వెళ్లింది.వయసుతో వచ్చే సమస్యలు నన్నేమీ చేయలేకపోయాయి. రెండు మోచిప్పలకూ శస్త్ర చికిత్స జరిగి ఇరవై ఏళ్లు అయ్యింది. అయినా ఇప్పటికీ నడుస్తూనే ఉన్నాను. చనిపోయేవరకూ చదువు చెప్పాలనేది నాసంకల్పం. నేను క్లాస్ తీసుకుంటే విద్యార్థులెవరూ మిస్ అవ్వరు. అలాగే క్లాస్‌కి ఆలస్యంగా వెళ్లడం నా డిక్షనరీలో లేదు. సెలవు రోజుల్లోనూ ప్రత్యేక క్లాసులకు వస్తుంటాను. ఎందుకంటే యూనివర్శిటీలోని విద్యార్థులే నా పిల్లలు. పొద్దున్న 4 గంటలకే నిద్ర లేస్తాను. విశాఖపట్నంలో బయలుదేరి విజయనగరం చేరుకుంటాను. ఇక్కడి సెంచూరియన్ యూనివర్శిటీలో రోజుకు కనీసం ఆరు క్లాసులు తీసుకుంటాను. చిత్రం ఏమిటంటే ఆంధ్రా యూనివర్శిటీ మాజీ వీసీ, ఇప్పుడు సెంచూరియన్ యూనివర్శిటీ వీసీ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు నా దగ్గరే చదువుకున్నారు.ప్రపంచంలోనే పెద్ద వయసు ప్రొఫెసర్‌ను నేనేనట. గిన్నిస్ బుక్ వాళ్లకు నా పేరును సూచిస్తానని నాశిష్యుడు రాజు ఈమధ్యనే అన్నారు. మాది ఆరెస్సెస్ నేపథ్యం ఉన్న కుటుంబం. డబ్బుపై ఆశ ఆస్తిపాస్తులపై మమకారం లేదు. మావారు ఇంటిని కూడా వివేకానంద మెడికల్ ట్రస్ట్‌కు విరాళంగా ఇచ్చేద్దాం అంటే సరే అన్నారు. ఇప్పుడు అద్దె ఇంటిలో ఉంటున్నాను. మావారికి ఆరోగ్యం బాగాలేనప్పుడు ఒకఅబ్బాయి నాకు తోడుగా ఉండేవాడు. అతనిని చదివించి, పెళ్లి చేశాను. అతనికి ముగ్గురు పిల్లలు, అతనితోపాటు అతని భార్య, పిల్లలు కలిపి ఇంట్లో మొత్తం ఆరుగురం. అందరం అదే అద్దె ఇంటిలో జీవిస్తున్నాం.

# బస్టర్ బ్రౌన్ మేరీ జేన్స్

మంత్రాలయం జూలై 30 (పల్లె వెలుగు. బస్టర్ బ్రౌన్ మేరీ జేన్స్ సాధారణంగా తక్కువ మడమ, గుండ్రని బొటనవేలు మరియు ఇన్‌స్టెప్ అంతటా కట్టుకున్న పట్టీలతో కూడిన షూ యొక్క శైలి. పూర్తిగా స్త్రీ లింగంగా పరిగణించబడు తుంది, వారు ఆసక్తికరమైన రీతిలో జన్మించారు మరియు మొదట్లో వేరే ప్రేక్షకులను లక్ష్యంగా చేసుకున్నారు.19వ శతాబ్దం చివరలో, అత్యంత విస్తృతంగా చదివినవార్తాపత్రిక ది న్యూయార్క్ ప్రపంచం, ఇక్కడ రిచర్డ్ ఫెల్టన్ ఎల్లో కిడ్ యొక్క కామిక్ స్ట్రిప్ యొక్క హాస్యాస్పదమైన మరియు ప్రసిద్ధ రచయిత రిచర్డ్ ఫెల్టన్, అలాగే బస్టర్ బ్రౌన్ అని పిలువబడే కామిక్ స్ట్రిప్, ఇది ఇటలీకి చారిత్రాత్మక కొరియో పిక్కోలి లో 1900 లో ప్రారంభంలో మిమ్మోలో అనే పేరు పెట్టబడింది. కామిక్ స్ట్రిప్ ఒక సిరీస్‌గా మారింది, దీనిలో చైల్డ్ కథానాయకుడికి మేరీ జేన్ అనే స్నేహితుడు ఉన్నాడు, మరియు ఇద్దరూ ఎల్లప్పుడూ ఒకే రకమైన షూ ధరించారు: ఇన్‌స్టెప్ మీద పట్టీతో గుండ్రని మోడల్. వెంటనే గుర్తించ దగినది మరియు డిమాండ్ ప్రకారం, అవుట్‌కాల్ట్ బ్రౌన్ షూ షూగా మారింది, ఇది కనిపిస్తుంది.

# నగరపు హొయలు

మంత్రాలయం జూలై30 పల్లె వెలుగు.) అదొక చిన్నపాటి టౌను వాసనలను వదిలించు కోవడానికి తన శాయశక్తులా ప్రయత్నం చేస్తూ నగరపు హొయలుని ఒంట బట్టించ్చుకోవడానికి శతవిధాలా కృషి చేస్తోంది. అవసరాలకి పక్కనున్న పట్నం మీద ఆధారపడే పని లేకుండా, ఆఊర్లోనే అన్ని రకాల సదుపాయాలు వున్నాయి. ఈటౌను ముందు ముందు అభివృద్ధి పథంలోకి దూసుకెళ్ళు తుందని అంచనాలుండటం వలన కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీల యజమాన్యాల దృష్టి ఈఊరు మీద పడి, ముందు చూపుగా ఇక్కడ తమ తమ బ్రాంచులు ఏర్పాటు చేయడంతో. ఆఊర్లో పేరున్న విద్యాలయాలకు కొదవ లేదు. ఆటౌన్లోనే ఉన్న ఒక ప్రశాంత మైన కాలనీలో ఒక అందమైన పొందికైన ఒక ఇంట్లో ఆరోజు చాలా సందడిగా వుంది. ఇంట్లోని వారంతా అటూఇటూ తిరుగుతూ చాలా హడావిడిగా కనపడుతోంది. కారణం ఆరోజు ఆ ఇంటి గారాలపట్టికి పెళ్లిచూపులు. ఏంటీ పెళ్లి చూపులకే ఇంత హడావిడా అంటే. అవును అక్షరాలా పెళ్లిచూపులకే పెళ్లంత హడావిడి కనపడు తూ ఉంది ఆ తల్లిదండ్రుల మొహాల్లో. కానీ నిజం చెప్పాలంటే అది హడావిడి కాదు. తమ కూతురి మీదున్న ప్రేమ. అందరి ఆడపిల్లల తల్లిదండ్రులలాగే కుమార్తె భవిష్యత్తుని చక్కగా అమర్చి ఇవ్వగలుగుతామా అన్న ఒక చిన్నపాటి భయం. జయా జయా తాంబూలం ఇవ్వడానికి తెచ్చిన రవిక ముక్కలు ఎక్కడ పెట్టావే అని అరుస్తోన్న పెద్దమ్మని చూసి పువ్వులు, పండ్లతో పాటు అన్నీ అక్కడే దేవుడిగదిలో పెట్టాను పెద్దమ్మా. చూడు ఒకసారి అంది వంటింట్లో పనితో హడావిడి పడుతున్న ఆ ఇంటి ఇల్లాలు జయంతి. ఆసరే సరే నువ్వేం కంగారు పడకు. నేను చూస్తాలే, కాస్త నెమ్మదిగావుండు. కూతురి పెళ్లిచూపులకే పెళ్ళంత హడావుడి చేసేస్తున్నారు మీ భార్యా భర్తలు ఇద్దరూ కలిసి అని చమత్కరిస్తూ పూజ గదిలోకి వెళ్ళింది ఆపెద్దావిడ. పెద్దత్తయ్య చెప్తోంది కూడా నిజమే వదినా నువ్వూ అన్నయ్య చాలా కంగారు పడిపోతున్నారు. ఇది కేవలం పెళ్లిచూపులేగా. ఇప్పుడే అంత టెన్షన్ ఎందుకు ముందు అబ్బాయివాళ్లని రానివ్వు. మనకు బాగా నచ్చి సంబంధం కుదిరితే అప్పుడు పెళ్ళికి చేద్దాం ఇంతకంటే ఎక్కువ హడావిడి అంటూ వదినకు కారప్పుస వేయించడంలో సహాయ పడుతోంది. జయంతి గారి తమ్ముడి భార్య అయిన సునంద. అవును సునంద నువ్వంటున్నది నిజమే. నాక్కూడా తెలుసు. కానీ నా బంగారు తల్లికి పెళ్లి అంటేనే, నాకే తెలియకుండా కాళ్ళు చేతులు ఆడట్లేదే. అప్పుడే నా చిట్టి తల్లి అంత పెద్దపోయిందా అన్న ఆనందం ఒకవైపు ఇంకొద్దిరోజులు వుంటే శాశ్వతంగా మన ఇంటికే చుట్టం అయిపోతుందే అన్న బాధ ఒకవైపు అంది కంట్లో ఉబుకుతున్న కన్నీళ్లను ఒక చేత్తో తుడుచుకుంటూ

# శ్రీవాణి ట్రస్ట్ టికెట్లపై శ్రీవారి దర్శన విధానంలో మార్పులు చేసిన టీటీడీ




**ఇప్పటివరకు శ్రీవాణి టికెట్ పై దర్శనం కోసం మూడ్రోజుల సమయం**

**కొత్త విధానంలో ఏ రోజు టికెట్ తీసుకుంటే ఆ రోజే దర్శనం**

**ఆగస్టు 1 నుంచి 15 వరకు ప్రయోగాత్మకంగా పరిశీలన**

**నవంబరు 1 నుంచి పూర్తి స్థాయిలో అమలు**

శ్రీవాణి దర్శన టికెట్లతో తిరుమలకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నూతన విధానాన్ని ప్రవేశపెడుతోంది. ఈ కొత్త విధానం ప్రకారం, ఆఫ్‌లైన్ శ్రీవాణి టికెట్లతో వచ్చే భక్తులు, తాము వచ్చిన రోజునే శ్రీవారి దర్శనం చేసుకునే వెసులుబాటును పొందనున్నారు. ఈ విధానం ఆగస్టు 1 నుంచి ఆగస్టు 15 వరకు ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి బుధవారం నాడు తిరుమలలోని గోకులం సమావేశ మందిరంలో శ్రీవాణి దర్శనాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ప్రస్తుత విధానం: ఇప్పటి వరకు శ్రీవాణి టికెట్ దర్శనం కోసం భక్తులకు సుమారు మూడు రోజుల సమయం పడుతోంది.నూతన విధానం: ఆఫ్‌లైన్ శ్రీవాణి టికెట్లు వచ్చిన రోజునే జారీ చేస్తారు... అదే రోజు దర్శనం కల్పిస్తారు. టికెట్ జారీ: తిరుమలలో ఉదయం 10 గంటల నుంచి మొదట వచ్చిన వారికి మొదటి ప్రాతిపదికన 800 టికెట్లు, రేణిగుంట విమానాశ్రయంలో ఉదయం 7 గంటల నుంచి కోటా ఉన్నంత వరకు 200 టికెట్లు జారీ చేయబడతాయి. దర్శన సమయం: ఆఫ్‌లైన్ టికెట్లతో వచ్చే భక్తులు సాయంత్రం 4:30 గంటలకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 వద్ద రిపోర్ట్ చేయాలి. ఆన్‌లైన్ టికెట్లు: అక్టోబర్ 31 వరకు ఆన్‌లైన్‌లో శ్రీవాణి టికెట్లు పొందిన భక్తులకు యథావిధిగా ఉదయం 10 గంటలకు దర్శనం అనుమతించబడుతుంది. నవంబర్ 1 నుంచి ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ టికెట్ భక్తులను సాయంత్రం 4:30 గంటలకు దర్శనం కోసం వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 ద్వారా అనుమతిస్తారు. ఈ నూతన విధానం ద్వారా భక్తులు తమ దర్శన సమయాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుని, వచ్చిన రోజునే శ్రీవారి దర్శనం చేసుకునే అవకాశం పొందుతారని టీటీడీ తెలిపింది. భక్తులు ఉదయం 10 గంటలకు శ్రీవాణి టికెట్ జారీ కేంద్రాల వద్దకు చేరుకోవాలని కోరారు.

## నూతన కన్వీనర్ మరియు సింగల్ విండో అధ్యక్షునికి ఘన సన్మానం

అమరాపురం (పల్లె వెలుగు. జూలై 30: మండల పరిధిలోని హాలుకూరు గ్రామంలో పంచాయతీ కన్వీనర్ ఆనంద్ కుమార్ మరియు పంచాయితీ తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల కన్వీనర్ కృష్ణమూర్తి మరియు నూతన సింగల్ విండో అధ్యక్షుడు ఎన్ గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజ్, దాదా పీర్ ఖాన్ లు నూతనంగా బాధ్యతలు చేపట్టిన సింగల్ విండో డైరెక్టర్లకు హాలుకూరు గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకుల తరపున ఘనంగా పూలమాలలు వేసి శాలువతో సత్కరించారు. అనంతరం మండల కన్వీనర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తనపై నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలానే నూతన సింగల్ విండో అధ్యక్షుడు ఎన్ గణేష్ ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు మండలం యొక్క పార్టీ బాధ్యతలను తనకు అప్పగిస్తే ఆ బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తూ, ప్రతి ఒక్కరిని మండలంలోని ప్రజలందరికీ అన్నివేళలా అందుబాటులో ఉండి గత సంవత్సరంలో సాధరణ ఎన్నికల సందర్భంగా పార్టీని ముందుండి నడిపించానని ఈ సందర్భంగా తెలిపారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ వారికి తప్పకుండా పదవులు వరిస్తాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ప్రకాష్, శకునప్ప, పంచాయతీ డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, వాల్మీకి జిల్లా కార్యదర్శి మంజునాథ్, ఉపాధ్యక్షుడు జై రామప్ప, మాజీ డీలర్ శ్రీనివాస్, నాగరాజు, హిమంత్ రాజు, వులిరాజు, వార్డ్ మెంబర్ నాగరాజ్, కో కన్వీనర్ చెన్నప్ప, శాంత వీరప్ప, రామప్ప, సీనియర్ నాయకులు కాచికుంట మంజునాథ్, వెంకటప్ప, మంజునాథ స్వామి, చెన్న బసప్ప, చెరువు కట్ట సంఘం అధ్యక్షుడు శివరామప్ప, నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్ట్రేలియాలో 16 ఏళ్లలోపు పిల్లలకు యూట్యూబ్ బంద్!

ఆస్ట్రేలియా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పిల్లలకు యూట్యూబ్ ను నిషేధించింది. 16 ఏళ్లలోపు పిల్లలు ఇకపై యూట్యూబ్ ఖాతాలను తెరవడానికి వీలు లేదు. డిసెంబర్ నెల నుంచి ఈ కొత్త నిబంధన అమల్లోకి వస్తుంది. ఇప్పటికే టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్ వంటి సోషల్ మీడియా వేదికల విషయంలో ఆస్ట్రేలియా ఇలాంటి నిబంధనలనే అమలు చేస్తోంది. ఈ నిర్ణయం వెనుక ముఖ్య ఉద్దేశ్యం పిల్లలను ఆన్‌లైన్ ప్రమాదాల నుంచి కాపాడటమే. సైబర్‌బుల్లీయింగ్, అవాంఛనీయ కంటెంట్ ప్రభావాలకు గురికావడం, సోషల్ మీడియా ఎక్కువగా వాడటం వల్ల వచ్చే మానసిక ఆరోగ్య సమస్యల నుంచి పిల్లలను రక్షించాలని ప్రభుత్వం భావిస్తోంది. యూట్యూబ్ వీడియోల ప్లాట్‌ఫామ్ అయినప్పటికీ, సాధారణ సోషల్ మీడియాలో ఉండే నష్టాలు ఇక్కడ కూడా ఉన్నాయని అధికారులు గుర్తించారు. ఆన్‌లైన్‌లో హానికరమైన కంటెంట్‌ను చూసిన పిల్లల్లో 37 శాతం మంది యూట్యూబ్‌లోనే దాన్ని చూసినట్లు తేలింది. ప్రధాని ఆంథోనీ అల్బనీస్ మాట్లాడుతూ, డిజిటల్ ప్రపంచంలో పిల్లల భద్రత తమ ప్రభుత్వానికి చాలా ముఖ్యమని చెప్పారు.

# వీర జవాన్ కు కన్నీటి వీడ్కోలు.

ఆళ్లగడ్డ(చాగలమర్రి )దేశ సరిహద్దు ప్రాంతం జమ్ము కాశ్మీర్ లో ఆర్మీ జవాన్ గా విధులు నిర్వహిస్తున్న పి అశోక్ (26) పెరేడ్ గ్రౌండ్స్ లో వ్యాయామం చేస్తూ స్పృహ తప్పి మృతి చెందాడు. జవాన్ అశోక్ సొంత గ్రామమైన చాగలమర్రి మండలం పెద్ద వంగలి గ్రామంలో తల్లిదండ్రులకు అప్పచెప్పేందుకు పార్థివ దేహాన్ని ప్రత్యేక వాహనంలో ఆర్మీ జవాన్లు తీసుకుని వచ్చారు. బుధవారం చాగలమర్రి చేరుకున్న అశోక్ పార్థివ దేహాన్ని స్నేహితులు, బంధువులు, మండలంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు చాగలమర్రి నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. జై జవాన్, అశోక్ అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ సొంత గ్రామానికి చేరుకున్నారు. అశోక్ తల్లిదండ్రులకు పెద్ద కుమారుడు. ప్రొద్దుటూరు ఎస్ కే ఎస్ కే డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసుకొని గత ఐదు సంవత్సరాల క్రితం ఆర్మీకి ఎంపికయ్యారు. తండ్రి సిఆర్పిఎఫ్ కాగా తండ్రిని ఆదర్శంగా తీసుకుని దేశ సైనికుడుగా వెళ్లాలని కోరికతో ఆసక్తిగా ఎంపికయ్యారన్నారు. తల్లి ప్రోత్సాహంతో, తమ్ముడు ఇచ్చిన ధైర్యంతో ఆర్మీకి సెలెక్ట్ అయ్యాడని తండ్రి తెలిపారు. అనంతరం ఆర్మీ జవాన్లు, ఆర్మీ అధికారులు, పోలీసులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికార లాంచనాలతో అశోక్ పార్థివదేహాన్ని ఖననం చేశారు. అశోక్ విద్య నేర్పిన గురువులు, చిన్ననాటి నుండి విద్యాభ్యాసంలో తోడున్న స్నేహితులు, బంధువులు, మండల అధికారులు, మండల పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, పోలీసులు కన్నీటి వీడ్కోలు తెలిపారు.

# పేరుకే పట్టా.. స్థలం ఎక్కడ?

**రూరల్ మండలం పేరూరులంకతోటలో**
**మెరక చేయని ఇళ్లస్థల పట్టాల భూమి**
**ఇళ్లస్థల భూముల సేకరణలో చిత్రవిచిత్రాలు**
**ఐదేళ్లు గడిచిపోయినా మెరక పనులు లేవు**
**పట్టాలు ఇచ్చారు సరే.. పొజిషన్ ఎప్పుడు**
**జగనన్న లేఅవుట్ల లబ్ధిదారులపై పునఃపరిశీలన**

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో వేలాదిమంది నిరుపేదలు ఇళ్లస్థల పట్టాపత్రాలతో ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఐదేళ్లుగా తమకు కేటాయించిన ఇళ్లస్థలాలు ఎక్కడ ఉన్నాయో చూపిస్తారని.. ఇళ్థ స్థలాలు అయితే చూపించలేదు గానీ ఆయా పట్టాలను మాత్రం గతేడాది ఎన్నికలకు ముందు గత వైసీపీ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసి మళ్లీ అందించింది. తమ పేరున రిజిస్టర్డ్ పట్టా ఉందని చెప్పుకోవడమే ఆ పేదలకు మిగిలింది. వేలాదిమంది లబ్ధిదారులైతే ఏగ్రామంలో ఇళ్లస్థలాలు కేటాయించారో తెలియని పరిస్థితి. మరికొందరికైతే ఎక్కడో పదినుంచి 15కిలోమీటర్ల దూరంగా ఉన్న గ్రామాల్లో ఇళ్లస్థల పట్టాలు కేటాయించారు. వందలాది ఎకరాల్లో మెరక పనులు చేయించకుండా గత వైసీపీ ప్రభుత్వం గడిపేసింది. జిల్లావ్యాప్తంగా 296జగనన్న లేఅవుట్ల ఐడీ నెంబర్లతో మెరక పనులు చేయించారు. వాటికి సంబంధించి గత ప్రభుత్వం జిల్లాలో రూ.26కోట్లు బిల్లు బకాయిలు పెట్టింది.

**లేఅవుట్లలో మెరక పనులపై దృష్టి** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్రవ్యాప్తంగా జగనన్న లేఅవుట్లలో మెరక పనులపై క్వాలిటీ కంట్రోల్ బృందాలను నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా ఆ బృందాలు సర్వే పూర్తిచేసిన తర్వాత అసలు ఎంత మేర పనులు జరిగాయో నిర్ధారించుకున్న తర్వాతే ప్రభుత్వం బిల్లులు చెల్లించే అవకాశం ఉందని ఆశాఖ అధికారులు చెప్తున్నారు. దానికితోడు ప్రస్తుతం రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో జగనన్న లేఅవుట్లలో పట్టాలు పొందిన లబ్ధిదారుల పునఃపరిశీలన కార్యక్రమం ఆన్‌లైన్‌లో చేపట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన గ్రామీణ ప్రాంతాల నిరుపేదలకు మూడు సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు ఇస్తామని ప్రకటించింది. వైసీపీప్రభుత్వం సెంటున్నర స్థలానికి రిజిస్ట్రేషన్ చేసి మరీ ఇళ్థ స్థల పట్టాలు ఇవ్వడంతో మరోసారి నష్టపోయామని అర్హులైన నిరుపేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**స్థలాలు చూపలేదు** గత ప్రభుత్వం ఇళ్లస్థల పట్టాలు ఇచ్చి లక్షలాది రూపాయల ఆస్తిని సమకూర్చినట్టు నిరుపేదలను నమ్మించి మెరక పనులు చేయకుండా మోసం చేసింది. ఈసారైనా న్యాయంచేయాలని పేదలు వేడుకుంటున్నారు. పట్టాలకు సంబంధించి ఇళ్లస్థలాలను చూపిస్తే ఏదొకటి కట్టుకుంటామని వాపోతున్నారు. ఒక్క అమలాపురం రూరల్ మండలంలోనే 5,526మందికి ఇళ్లస్థలపట్టాలు ఇస్తే 3490 మందికి ఇంతవరకు ఇంటి స్థలాలను చూపించలేకపోయారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లోను ఈ పరిస్థితి నెలకొంది.



**మెరక పనుల బకాయి రూ.26కోట్లు** ఇళ్లస్థలాలకు సేకరించిన భూములను మెర క చేసేందుకు అవసరమైన మట్టికి కొరత లే దు. కానీ మట్టి తరలింపు నిబంధనలతోనే అస లు సమస్య అని అధికారులు వాపోతున్నారు. మట్టి తరలింపులో గత ప్రభుత్వ హయాంలో ఎన్నోఅక్రమాలు జరిగాయి. మెరక పనులను తొలుత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథ కం ద్వారా నిర్వహించారు. అప్పట్లో జరిగిన ప నులకు కొంతమేర బిల్లులు చెల్లించారు. ప్ర స్తుతం జిల్లాలో మెరక పనులకు రూ.26కోట్లు బకాయిలు విడుదల కావాల్సి ఉంది.

**చిత్రవిచిత్రంగా ఇళ్లస్థల భూములు..** జిల్లాలో శ్మశానవాటికలు,వరదలొస్తే పొంగి ప్రవహించే మేజర్ డ్రెయిన్లు, గోదావరి తీరం లోను ఇలాఎక్కడపడితే అక్కడ గతప్రభుత్వం ఇళ్లస్థల పట్టాలు మంజూరుచేశారు. అమలాపురంరూరల్ మండలంలోనే పేదలకు ఇచ్చిన ఇళ్లస్థల పట్టాభూముల్లో చిత్రవిచిత్ర పరిస్థితు లు నెలకొన్నాయి. మండలంలో జగనన్న కాల నీలకోసం తొలుత 24 లేఅవుట్లు ప్రకటించారు. గత ప్రభుత్వాల హయాంలో ఇచ్చిన ఇళ్లస్థల భూములతో కలిపి ప్రభుత్వం సేకరించిన భూములతో వెరసి 76.48 ఎకరాల్లో ఇళ్లస్థలాల లేఅవుట్లు వేశారు. అమలాపురం పట్టణానికి సంబంధించి నిరుపేదల కోసం మండలంలోనే మరికొన్ని లేఅవుట్లు వేసేందుకు భూములు సేకరించారు. వీటిలో 80ఎకరాల వరకు మెరక పనులకు నోచుకోలేదు. మండలానికి సం బంధించి చివరకు 22 లేఅవుట్లను మిగిల్చారు. అమలాపురం రూరల్ మండలానికి సంబంధించి 39 లేఅవుట్లలో 5526మందికి ఇళ్లస్థల పట్టాలు మంజూరుచేశారు. వారిలో 3490మందికి ఇప్పటివరకు వారికి ఎక్కడ ఇంటి స్థలం కేటాయించారో చూపించలేదు.

**రోడ్డు మార్గం లేక..** ఇమ్మిడివరప్పాడులో ఇళ్లస్థల పట్టాభూము ల్లో వింతపరిస్థితి నెలకొంది. ఇక్కడ పట్టాలు పొందిన లబ్ధిదారులు 95శాతం శంకుస్థాపన లు చేసుకున్నారు. కానీ, ఒక్కఇల్లూ నిర్మించలే దు. ఎందుకంటే అక్కడకు వెళ్లేందుకు దారిలే దు. దారీతెన్నూ లేని అక్కడకు 15కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈదరపల్లికి చెందిన పేద లబ్ధిదారులకు ఇళ్లస్థలపట్టాలుగా ఇచ్చారు. ఈదరపల్లిలో శ్మశానవాటిక చెంతన మత్స్య శాఖ అధీనంలోని 1.70ఎకరాల్లోఉన్న చెరువు లను 64మందికి పట్టాలుగా ఇచ్చారు. వెంటనే మెరక పనులు పూర్తి చేశారు. చకచకా స్టోన్లు ప్లాంటేషన్ చేశారు. ఇక ఇళ్ల నిర్మాణమే తరు వాయి అన్న సమయంలో మత్స్యశాఖ ప్రతిని ధులు కోర్టును ఆశ్రయించడంతో ఆ భూము లు నిరుపయోగంగా మారాయి. బండారులంకలో నిరుపేదల కోసం స్థానిక అప్పర్ కౌశిక మేజర్ డ్రెయిన్ చెంతన పది ఎకరాల భూమిని సేకరించారు. ఆ స్థలంలో 383మందికి ఇళ్ల స్థల పట్టాలు ఇచ్చారు. తమ ఇళ్ల స్థలాలను చూపించాలని గ్రామస్తులు పలు సార్లు ఆందోళనలు చేశారు. జనుపల్లి పంచాయతీ కార్యాలయం సమీ పంలో ఉన్న 1.26 ఎకరాల మందబయలు భూమిని 49మందికి ఇళ్లస్థల పట్టాలుగా ఇచ్చారు. చెరువుగా ఉన్న వాటిని మెరక చేయడం ఇప్పట్లో సాధ్యమయ్యే పనే కాదు. స్థానికులు తమకు ఇళ్లస్థలం చూపించాలని కలెక్టర్ కార్యాలయంలో పలుసార్లు అర్జీలు అందించారు. వారికి తాండవపల్లి, గూడాల లేఅవుట్లలో ఇళ్లస్థలాలు కేటాయిస్తామని మాట ఇచ్చారు తప్ప ఇంతవరకు చర్యలు చేపట్టలేదు.

# ప్రోత్సాహకాలిస్తే తప్పేంటి

**పెట్టుబడులను ఆకర్షించడం కోసమే టీసీఎస్‌కు నామమాత్ర ధరకు భూములు ఇచ్చి ఉంటారు**
**రాష్ట్ర అభివృద్ధి ప్రారంభ దశలో ఉంది**
**ఎంత రేటుతో భూమి కేటాయిస్తున్నారని కాదు..ఆ సంస్థ రాకతో ఎంత లాభం అనేది చూడాలి**
**ఐటీతో హైదరాబాద్, బెంగళూరు స్థితి చూస్తున్నాం కదా?**
**హైకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు..**
**లీజుకు కేటాయిస్తున్నామన్నఎస్‌జీపీ..**
**పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలుకు బెంచ్ ఆదేశం**

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రోత్సాహకాలు ఇస్తే తప్పేముందని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస(టీసీఎస్) లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థను ఆకర్షించేందుకు నామమాత్రపు రేటుతో భూమిని కేటాయించి ఉండవచ్చని పేర్కొంది. టీసీఎస్ రూ.1,370 కోట్ల పెట్టుబడితో 12 వేల ఉద్యోగాలు కల్పిస్తుందని ప్రభుత్వ ఉత్తర్వుల్లో ఉందని గుర్తు చేసింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు పెట్టుబడులను ఆకర్షించేందుకు నామమాత్రపు ధరకు భూమిని కేటాయించడంతో పాటు వివిధ ప్రోత్సాహకాలు ఇస్తున్నాయని గుర్తు చేసింది. రాష్ట్ర అభివృద్ధి ప్రారంభ దశలో ఉందని తెలిపింది. ఇలాంటి సమయంలో భూమిని ఎంత రేటుకు ఇస్తున్నారనేది చూడకూడదని, టీసీఎస్ రాష్ట్రానికి రావడం వల్ల జరిగే ప్రయోజనాన్ని పరిగణనలోకి తీసుకోవాలని అభిప్రాయపడింది. ఐటీ వృద్ధి కారణంగా హైదరాబాద్, బెంగళూరు నగరాలు ఏ స్థితిలో ఉన్నాయో గమనిస్తున్నాం కదా అని వ్యాఖ్యానించింది. విశాఖలో టీసీఎసకు నామమాత్రపు ధరకు భూకేటాయింపులు చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిల్ విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. టీసీఎస్ సంస్థకు లీజు పద్ధతిలోనే భూమిని కేటాయిస్తున్నామని, సేల్ డీడ్ ద్వారా విక్రయిస్తున్నామన్న వాదనలో వాస్తవం లేదన్న ఎస్‌జీపీ వాదనను నమోదు చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ దశలో ఎలాంటి ఉత్తర్వులు అవసరం లేదంటూ విచారణను వాయిదా వేసింది. అయితే భూ కేటాయింపు ప్రక్రియ తామిచ్చే తుదితీర్పుకి లోబడి ఉంటుందని స్పష్టం చేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు ఇచ్చింది. విశాఖపట్నంలో టీసీఎసకు 21.16 ఎకరాలను రూ0.99 పైసలకే కేటాయిస్తూ రాష్ట్రప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్ 21న జీవో జారీచేసింది. దీన్ని సవాల్ చేస్తూ సొసైటీ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ ప్రాపర్టీ అండ్ ఎన్విరాన్‌మెంటల్ రైట్స్ (ఎస్‌పీసీపీఈఆర్) అధ్యక్షుడు నక్కా నమ్మి గ్రేస్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యం బుధవారం విచారణకు రాగా, పిటిషనర్ తరపున న్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ వాదనలు వినిపించారు. విశాఖ నడిబొడ్డున రూ.529 కోట్లు విలువ చేస్తే స్థలాన్ని టీసీఎసకు చౌక రేటుకు సేల్ డీడ్ ద్వారా విక్రయించేందుకు ప్రయత్నిస్తుందని వాదించారు. ప్రభుత్వం తరపున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది(ఎస్‌జీపీ) ఎస్.ప్రణతి వాదనలు వినిపించారు. నిబంధనలకు లోబడి టీసీఎసకు లీజు పద్ధతిలోనే భూమిని కేటాయిస్తున్నామన్నారు. భూకేటాయింపునకు బదులుగా ఆ సంస్థ రూ.1,370కోట్ల పెట్టుబడి పెట్టి, 12వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తుందని తెలిపారు. భూమిని టీసీఎస్‌కు విక్రయిస్తున్నామన్న పిటిషనర్ ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. పూర్తివివరాలతో కౌంటర్ దాఖలు చేస్తామని పేర్కొన్నారు




# ట్రంప్ 25 శాతం సుంకాలపై కేంద్రం స్పందన

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై 25 శాతం సుంకం విధిస్తామని ప్రకటించిన నేపథ్యంలో, భారత కేంద్ర ప్రభుత్వం స్పందించింది. జాతీయ ప్రయోజనాలను రక్షించుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటామని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం భారత ఎగుమతులపై ప్రభావం చూపే అవకాశం ఉందని, అయినప్పటికీ దీనిని ఎదుర్కోవడానికి తగిన వ్యూహాలను రూపొందిస్తామని తెలిపింది. ట్రంప్ ప్రభుత్వం విధించిన సుంకం వల్ల భారత్ నుంచి ఉక్కు, అల్యూమినియం, ఫార్మాస్యూటికల్స్, టెక్స్‌టైల్స్ వంటి రంగాల ఎగుమతులు దెబ్బతినే ప్రమాదం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ సవాలును అధిగమించేందుకు భారత్ ఇతర వాణిజ్య భాగస్వాములతో చర్చలు జరపడం, ప్రత్యామ్నాయ మార్కెట్లను అన్వేషించడం వంటి చర్యలు చేపట్టనున్నట్టు సంకేతాలు వెలువరించింది. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారులు స్పందిస్తూ, “మన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి, దేశీయ పరిశ్రమలను పరిరక్షించడానికి అవసరమైన అన్ని అడుగులూ వేస్తాం. అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలకు అనుగుణంగా ముందుకు సాగుతాం” అని పేర్కొన్నారు. ఈ సుంకం విధానం అమలులోకి వస్తే, భారత్–అమెరికా వాణిజ్య సంబంధాలపై దీర్ఘకాలిక ప్రభావం ఉండొచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. అయితే, భారత్ తన వాణిజ్య వ్యూహాలను సమీక్షించి, ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకునే దిశగా కృషి చేస్తుందని కేంద్రం స్పష్టం చేసింది.



# ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్నారా..?



ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్నారా.. ఎలా చదువుతున్నారు.. అంటూ పీసీసీ మాజీ అధ్యక్షుడు వి హనుమంతరావు నిరుద్యో గులతో కాసేపు ముచ్చటించారు. బుధవారం జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా సినారే జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణతో పాటు కాంగ్రెస్ నాయకులు హనుమంతరావు సన్మానించారు. గ్రంథాలయంలో వివిధ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతీ యువకులతో మాట్లాడారు. గ్రంథాలయంలో కావాల్సిన పుస్తకాలు సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. తర్వాత లైబ్రరీ ముందు ఏర్పాటు చేస్తున్న జ్యోతిబాపూలే విగ్ర హ పనులను పరిశీలించారు. వెంట టీపీసీసీ కో ఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వెల్మల స్వరూపరెడ్డి, టీపీసీసీ మాజీ కార్యదర్శి గడ్డం నర్సయ్య, ఎస్‌సీ సెల్ జిల్లా అధ్యక్షుడు అకునూరి బాలరాజు, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొప్ప దేవ య్య, మాజీ కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

# పశు కల్యాణ్ సమితిని ఏర్పాటు చేయాలి



నిబంధనల ప్రకారం పశు కల్యాణ్ సమితిని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం పశుకల్యాణ్ సమితి ఏర్పాటుపై సంబంధిత అధికా రులతో సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెటర్నరీ ఆసుపత్రుల పర్యవేక్షణ, పశువుల సంక్షేమం నిమిత్తం పశుకల్యాణ్ సమితిని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేయాలని నిర్ణ యించిందన్నారు. పశు కల్యాణ్ సమితికి కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి కన్వీనర్‌గా ఏర్పాటు చేస్తారన్నారు. ఈ కమిటీలో ప్రతి గ్రామపంచాయతీ నుంచి డీపీవోను, అదే విధంగా జిల్లా పరిధిలో ఉన్న నలుగురు ఎమ్మెల్యేలు ప్రతిపా దించిన 13 మండలాలకు చెందిన 13మంది సభ్యులను నియ మించాలని, పశుసంవర్థకశాఖ తరపున అధికారులను కమిటీలో భాగస్వామ్యం చేయాలన్నారు. జిల్లాలోని పశువుల ఆరోగ్యస్థితిగతులను మెరుగుపర్చడం, వెటర్నరీ ఆసుపత్రుల అభివృద్ధి,ఆధునికీకరణకు కృషి, పశు వైద్య కార్యక్రమాల నిర్వహణలో సహకారం, పశువైద్యంపై అవగా హన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ప్రజలను విస్తృతంగా పా లనలో భాగస్వామ్యం చేయడం లక్ష్యంగా పశు కల్యాణ్ సమితి పని చేస్తుందన్నారు. జిల్లా స్థాయిలో పశుకల్యాణ్ సమితిలను సొసైటీ రిజి స్ట్రేషన్ యాక్ట్ ప్రకారం రిజిస్టర్ చేయాలని, ఎగ్జిక్యూటివ్ కమిటీ నియ మించాలని, మార్గదర్శకాలను టర్మ్ ఆఫ్ రిఫరెన్స్ నోటిఫై చేయాలని అన్నారు. పశుకల్యాణ్ సమితి ఏర్పాటుకు సంబంధించి చేపట్టిన చర్య లు రిపోర్ట్‌ను జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి 15 రోజుల్లో ప్రధాన కార్యాలయానికి అందించాలన్నారు. వెటర్నరీ ఆసుపత్రుల నిర్మాణానికి అనువైన స్థలాలను, ఇతర వసతులను గుర్తించి ప్రతిపాదనలు తయా రుచేయాలన్నారు. సమావేశంలో జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి రవీందర్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దీన్ పాల్గొన్నారు.

# టెన్త్ ప్రశ్నపత్రాల్లో మార్పులు



పదో తరగతి ప్రశ్నాపత్రాల్లో పాఠశాల విద్యాశాఖ స్వల్ప మార్పులు చేసింది. పరఖ్ రాష్ట్రీయ సర్వేక్షన్ సర్వేకు అనుగుణంగా సవరించిన ప్రశ్న పత్రాల బ్లూ ప్రింట్లను విడుదల చేసినట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం తెలిపింది. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనుగుణంగా, పనితీరు ఆధారిత అవగాహనను పెంపొందించేలా ఈ మార్పులు చేసినట్లు తెలిపింది. అయితే ప్రశ్నలు, మార్కుల విషయంలో ఎలాంటి మార్పులు చేయలేదు. సృజనాత్మక ప్రశ్నలకు ప్రాధాన్యం ఇచ్చింది. కొత్త బ్లూప్రింట్ ప్రకారం గణితం ప్రశ్నాపత్రంలో నాలెడ్జ్‌కు 20శాతం, అవగాహనకు 25్న, అప్లికేషన్‌కు 20శాతం, అనాలసిసకు 15్న, ఎవాల్యుయేషన్‌కు 10 శాతం, సృజనాత్మకతకు 10్న వెయిటేజీ ఇచ్చారు. ఎనిమిది మార్కుల ప్రశ్నలు 5, నాలుగు మార్కుల ప్రశ్నలు 8, రెండు మార్కుల ప్రశ్నలు 8, ఒక మార్కు ప్రశ్నలు 12 ఉంటాయి. అర్థమెటిక్ ప్రశ్నల్లో ఛాయిస్ తొలగించారు. క్లిష్టమైన ప్రశ్నలు 20 శాతం, సాధారణ స్థాయి ప్రశ్నలు 40్న, సులభమైన ప్రశ్నలు 40శాతం ఉండేలా మార్పులు చేశారు. సోషల్ స్టడీస్‌లో భూగోళం, చరిత్ర, పౌరశాస్త్రం, అర్థశాస్త్రంనకు 25 మార్కుల చొప్పున వెయిటేజీ ఇచ్చారు. తెలుగు సబ్జెక్టులో అవగాహన– ప్రతిస్పందనకు 24శాతం, వ్యక్తీకరణ – సృజనాత్మకతకు 44శాతం, భాషాంశాలకు 32 శాతం వెయిటేజీ ఇచ్చారు. ఎనిమిది మార్కుల ప్రశ్నలు 7, లఘు ప్రశ్నలు 3, అతి లఘు ప్రశ్నలు 9, లక్ష్యాత్మక ప్రశ్నలు 14 ఇచ్చారు. కొత్త బ్లూ ప్రింట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలని పాఠశాలలకు సూచించిన పరీక్షల విభాగం అస్పష్టంగా ప్రకటన విడుదల చేసింది. ఎలాంటి మార్పులు చేశారనేది వివరించకుండా సవరణలు చేసినట్లు తెలపడంతో ఉపాధ్యాయులు కూడా అయోమయానికి గురయ్యారు. చేసిన మార్పులను చెపితే... లక్షలాదిమంది విద్యార్థులకు ఉపయోగపడే సమాచారానికి విస్తృత ప్రచారం కల్పిస్తామంటూ మీడియా ప్రతినిధులు పలుదఫాలు అడిగినా ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కనీసం స్పందించక పోవడం శోచనీయం. కాగా ఇప్పటికే ఈ ఏడాది టెన్త్ పరీక్షల మూల్యాంకనాన్ని పరీక్షల విభాగం అస్తవ్యస్తం చేసి ప్రభుత్వాన్ని విమర్శలపాలు చేసింది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com